

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 319 పేజీలు: 10+4 వెల: 6.50


శ్రీలంక, భారత్ మధ్య 3 కీలక ఒప్పందాలు

వచ్చే యేడాది బంగ్లా సార్వత్రిక ఎన్నికలు

5

# భూమిలేని వారికి రూ. 6వేలు

## 28న ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం

### సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు

### కార్ రేసుకేసుపై చట్ట ప్రకారమే దర్యాప్తు

### బిఆర్ఎస్ వాఖ్యలు అహంకారపూరితం

### కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు16:** ఈకార్ రేసు వ్యవహారంలో చట్టప్రకారమే దర్యాప్తు కొనసాగుతుందని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేటీ ఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే అనుమతి లభించిందని, గవర్నర్ అనుమతి ఇస్తూ జారీ చేసిన దస్త్రాన్ని మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) ఏసీబీకి(అవినీతి నిరోధక శాఖ)కు పంపిస్తారని చెప్పారు. చట్టప్రకారం అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు కొనసాగుతుందని పొంగులేటి తెలిపారు. కేబినెట్ భేటీ అనంతరం సమావేశం వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈకార్ రేసులో అవకతవకలపై విచారణకు గవర్నర్ అనుమ తిపై కేబినెట్‌లో చర్చ జరిగిందని తెలిపారు. ఈ వ్యవ హారంలో జరిగిన దోపిడీపై కేబినెట్‌లో చర్చించామని వెల్లడిం చారు. ఐఏఎస్ అరవింద్‌కుమార్‌పైకూడా చర్యలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. కేటీఆర్ అరెస్టుపై తానేమి చెప్ప లేనని. చట్టం తన పని తాను చేస్తుందని వివరించారు. కెటిఆర్‌ను అరెస్ట్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందనడం వారి అహంకారపూరిత మాటలకు నిదర్శమని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బాంబు తుస్సుమందని ఇటీవల బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారన్న పొంగులేటి అది తుస్సు మనేదైతే దిల్లీ చుట్టూ ప్రదక్షిణ ఎందుకు చేశారని ప్రశ్నించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు ఎమ్మెల్యేల్లా కాకుండా గూండాల్లా ప్రవర్తించారని మండిపడ్డారు. మాట్లాడటానికి అంశం లేనందుకే ప్లకార్డులు, నినాదాలతో సభకు ఆటంకం కలిగించారని ఆక్షేపించారు. ప్రతిపక్షంగా విమర్శలు చేయడంలో తప్పులేదని కక్ష పూరితంగా కాంగ్రెస్ వ్యవహరించడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో ఆర్వోఆర్ బిల్లు ప్రవేశపెడతామని వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో కక్ష సాధింపు ఉండదని పొంగులేటి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అవినీతిని,తప్పులను బయటకు తీసి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం తెలంగాణ రాష్ట్రమంత్రులు భేటి అయ్యారు. సుదీర్ఘంగా నాలుగున్నర గంటల పాటు కొనసాగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి ఆమోద ముద్ర వేసింది. అర గంటలో కేబినెట్ 5 ఆర్డినెన్సులకు ఆమోదం తెలిపింది. వాటిలో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం వంటి అంశాలపై మంత్రులు సుదీర్ఘ చర్చ జరిపారు. ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామ పంచాయతీలను సమీప మున్సిపాలిటీల్లో విలీనానికి ఆమోదం తెలిపారు. పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు, స్పోర్ట్స్ యూనివర్సిటీ

>>2

# కెటిఆర్‌పై 'రేసు' కేసు!



## ఇ-ఫార్ములా రేస్ నిధుల బదలాయింపుపై విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ అనుమతి

### ఒకటి, రెండు రోజుల్లో ఎసిబి తాఖీదులు

### ఐఎఎస్ అర్వింద్ కుమార్‌పై కూడా విచారణ

**హైదరాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ హయాంలో 2023 ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ కార్ రేస్‌లో 55 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరిగిందని ఆరోపించిన రాష్ట్ర ప్రభుత్వం దీనికి బాధ్యుడుగా నాటి పురపాలక మంత్రి కెటిఆర్‌పై చర్యలకు సిద్ధమవుతోంది. దీనికి సంబ ంధించి కెటిఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ నుంచి ప్రభుత్వానికి అనుమతి రావడంతో కెటిఆర్‌పై కేసు నమోదు చేసేందుకు ఎసిబికి చీఫ్ సెక్రటరీ శాం తి కుమారి లేఖ రాయనున్నారు. సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో దీనిపై నిర్ణయం

>>2

తెలంగాణ పోలీసు విభాగానికి మరో ప్రతిష్టాత్మక అవార్డు 2



# చలి పంజా

## జహీరాబాద్‌లో 6.6° కనిష్టం

### రాష్ట్రమంతా మరింతగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో చలి మరింత పెరిగింది. హైదరాబాద్‌లో నాలుగేళ్ల తరువాత తొలిసారిగా సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది. జంట నగరాలలో ఆదివారం నాడు 13.2 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా సోమవారం నాటికి ఇది 9.7 డిగ్రీలకు పడిపోవడంతో నగర వ్యాప్తంగా శీతలగా లులు ఒక్కసారిగా పెరిగాయి. ఇక తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం నాడు 20 జిల్లాలలో 10 డిగ్రీలకు పైగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవగా సోమవారం నాడు ఆరు జిల్లాలలో మాత్రమే పది డిగ్రీలు అంతకన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో వనపర్తిలో అత్యధిక కనిష్ట ఉష్ణోగ్రత 12.3 డిగ్రీలు నమోదవగా అత్యల్పంగా ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో ఆరు డిగ్రీలకు పడిపోయింది. హైదరాబాద్‌లోని బిహెచ్ఈఎల్, రాజేంద్రనగర్, గోల్కొండ, సెం ట్రల్ యూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్శిటీ, మౌలాలి తదితర ప్రాంతాలలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జంట నగరాలలో ఆదివారం వరకు ఉష్ణోగ్రతలు తెలంగాణ వ్యాప్తంగా ఇతర జిల్లాలతో పోలిస్తే కొంత ఎక్కువగానే వుండగా సోమవారం వరకు వచ్చేసరికి ఒక్కసా రిగా 3.5 డిగ్రీలు తగ్గిపోయింది. జంట నగరాలలో చలిపెరగడం వల్ల ఉదయం, రాత్రి వేళల్లో రహదా రులపై జన సంచారం పెద్దగా వుండడం లేదు. చాలాచోట్ల చలిమంటలు కాసుకుంటున్న జనం కనిపించారు. ఇక రాష్ట్రం లోని ఇతర ప్రా ంతాలలో చలితీవ్రతను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లోని భీంపూర్‌లో 6 డిగ్రీలు, సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 6.6, వికారాబాద్‌లోని బంట్వారంలో 6.7, రంగారెడ్డిలోని ఇబ్రహీంపట్నంలో 6.7, ఆసిఫాబాద్‌లోని సిర్పూర్‌లో 6.7, సిద్ధిపేట్‌లోని అక్బర్‌పేట్‌లో 6.8, కామారెడ్డిలోని మద్నూరులో 6.8, నిర్మల్‌లోని కుంటాలలో 7.10, మెదక్‌లోని శివంపేట్‌లో 7.1, మేడ్చల్‌లోని మౌలాలిలో 7.2,జగిత్యాలలోని మల్లాపూర్‌లో 7.3, సిరిసిల్లాలోని గంభీరావు పేట్‌లో 7.5, నిజామాబాద్‌లోని కోటగిరిలో 7.5, మంచిర్యాలలోని జన్నారంలో7.5, హనుమకొండలోని

>>2



# నేడు లోక్‌సభకు 'జమిలి' బిల్లు

### తర్వాత జెపిసికి నివేదన

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్దేశించినవన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును 17వ తేదీ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. ఆ తర్వాత రెండుసభల్లోని జాయింట్ పార్లమెంటరీ కమిటీలకు నివేదిస్తారు. రాజ్యాంగంలోని 129వ సవరణ బిల్లు అంటే వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెడతారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత మేఘ్‌వాల్ ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని తద్వారా సమగ్ర చర్చలుజరిపేందుకు వీలవుతుందని లోక్‌సభస్పీకర్ ఓంబిర్లాను కోరతారు. జాయింట్ ప్యానెల్‌ను ప్రోరేటా పద్ధతిలో నియమిస్తారు. వివిధ పార్టీలకు సభలో ఉన్న

>>2

## మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై

# దద్దరిల్లిన అసెంబ్లీ

### సరైన సమాధానం రానందుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్

### గ్రామ పంచాయతీలకు ఇంకా చెల్లించాల్సిన బకాయిలు రూ.691కోట్లు

### రూ. 740 కోట్లు ఇప్పటికే విడుదల చేశామన్న మంత్రి సీతక్క

### పెండింగ్ బిల్లులపై హరీష్‌రావు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు: మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,డిసెంబరు 16,ప్రభాతవార్త:** తెలంగాణలో మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై అసెంబ్లీలో దద్దరిల్లింది. బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీశ్‌రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మధ్య సోమవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. మంత్రి సరైన సమాధానం ఇవ్వలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయిల రాష్ట్ర సమితిగా తెలంగాణను దివాళ తీయించడం సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని సీతక్క ఆరోపించింది. గ్రామపంచాయతీల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టంగా చెప్పలేదని రాజకీయ విమర్శలకు మాత్రమే చేస్తున్నారని హరీష్‌రావు నిందించారు. బకాయిలరాష్ట్రంగా తెలంగాణను రూపొందించారని సీతక్క మాటలపై హరీష్‌రావు తీవ్రంగా స్పందించారు. పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం చేశారని సీతక్క అంటే పల్లెలు అభివృద్ధిచెందాయని ఆయన సమాధానం ఇచ్చారు. బిఆర్ఎస్‌పాలనపై అసత్య ప్రచారాలతో సర్పంచ్‌ల బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ సభనుంచి వాకౌట్ చేస్తున్నామని ఆయన అన్నారు.మంత్రి శ్రీధర్‌బాబు రాజకీయ పరపతి పెంచుకోవడానికి బిఆర్ఎస్ సభను వాకౌట్‌తో పక్కదారి పట్టిస్తున్నదని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలకు రూ. 691కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉందని, రాబోయే రోజుల్లో గ్రామీణ రహదారులను మెరుగు పరుచుకొనేందుకురూ.12 వేల కోట్లతో 17 వేల కి.మీ రోడ్లు వేయాలని నిర్ణయంతీసుకొందని పంచాయతీరాజ్, మహిళాశిశు సంక్షేమశాఖ

>>2



సోమవారం బిఎసి సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్, సిఎం రేవంత్, మంత్రులు తదితరులు

# శుక్రవారం దాకా అసెంబ్లీ

### బిఎసి సమావేశం నుంచి బిఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు16:** విపక్షాల నిరసన, వాకౌట్ మధ్య అసెంబ్లీలో జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ బీఏసీ సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే అజెండాతో సోమవారం మధ్యాహ్నం స్పీకర్ ఛాంబర్‌లో భేటీ అయింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంఐఎంఎల్పీ నేత అక్బరుద్దీన్ తదితరులు హాజరయ్యారు. అయితే సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్ చేశాయి. బిఏసీ సమావేశంలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బిఆర్ఎస్ వాకౌట్ చేసిందని, ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ఔట్ చేసిందని హరీశ్‌రావు తెలిపారు. సభ పనిదినాలు, అజెండాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామని, బీఏసీ లేకుండానే 2 బిల్లులు, చర్చ పెట్టడం సంప్రదాయ విరుద్ధమని మండి పడ్డారు. కనీసం బీఏసీ మీటింగ్‌లో ఎన్ని రోజులు సభ నడుపుతారో కూడా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. సభ కనీసం 15 రోజులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం 4,5 రోజులు సభను నడిపే మూడ్‌లో ఉందని, ఇలా అయితే ప్రజా సమస్యలపై చర్చ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ మేరకు అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం వరకే కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా బిఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్‌లాగా చేశారని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మమ్మల్ని సలహాలు మాత్రమే ఇవ్వాలని సిఎం అన్నారని

>>2

## మార్చి 5 నుంచి ఇంటర్

# పరీక్షలు

### ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్

### ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చి 5 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. మార్చి 25 వరకు కొనసాగనున్నాయి.



ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సోమవారం జారీ చేశారు. వార్షిక పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగించనున్నారు. ఎథిక్స్ అండ్ హ్యూమానిటీస్ పరీక్షను జనవరి 29న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించ నున్నారు. ఎన్వీరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీ క్షను జనవరి 30న నిర్వహించనున్నారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్‌ప్రాక్టికల్ పరీక్షను జనవరి 31న ద్వితీయ సంవత్సరం

>>2



సోమవారం అసెంబ్లీ ఆవరణలో ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

# అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ధర్నా

### లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చకు పట్టు: సభ నేటికి వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** లగచర్ల రైతులకు బేడీలు వేసిన అంశంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. సభలో చర్చకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ అనుమతించకపోవడంతో అసెంబ్లీ ఆవరణలోని ఇన్నర్ లాబీ ద్వారా వద్ద కూర్చొని ధర్నా చేశారు. అంతకు ముందు లగచర్ల రైతులకు బేడీలపై సభలో చర్చకు అనుమతించాలని ప్లకార్డులు పట్టుకుని నిరసనలు తెలపడంతో సభలో గందరగోళం తలెత్తింది. సోమవారం శాసనసభలో పర్యాటక విధానంపై స్వల్ప కాలిక చర్చ జరిగింది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ అంశంపై చర్చ ప్రారంభించగానే బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. బీఆర్ఎస్ సభ్యులు హరీష్ రావు, కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి మంత్రి జూపల్లి ప్రసంగానికి అడ్డు తగిలారు. జై కిసాన్ జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. అయినప్పటికీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లగచర్ల అంశంపై చర్చకు అనుమతించలేదు. ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు మరింత బిగ్గరగా నినాదాలు చేశారు. దీంతో స్పీకర్ హరీష్ రావును ఉద్దేశించి మీరు ప్లకార్డులు కిందికి దించి సభ సజావుగా సాగడానికి సహకరిస్తే మీకు మాట్లాడే అవకాశం కల్పిస్తానని చెప్పారు. మీరు సీనియర్ శాసనసభ్యులు, సభా సంప్రదాయాలు మీకు తెలుసు, సభా నియమాలను ఉల్లంఘించడం సరికాదన్నారు. అయినప్పటికీ, బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ మాట వినకుండా అదే పనిగా నినాదాలు చేస్తుండ టంతో మార్షల్స్‌ను సభలోకి పిలిపించి బీఆర్ఎస్ సభ్యుల వద్ద నుంచి ప్లకార్డులు

>>2

# అర్హులకే రైతు భరోసా

### 7 నుండి 10 ఎకరాల లోపు వారికే

### ఆదాయపు పన్ను చెల్లించే వారికి నో

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని అర్హులైన రైతులకు మాత్రమే అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాస్తవ సాగు భూములు, బీడు, బంజరు, ప్రభుత్వ భూములను లెక్కలు తేల్చే పని దాదాపు ఒక కొలిక్కి రావడంతో మార్గదర్శకాలు సిద్ధమయ్యాయి. గత ప్రభుత్వం రైతు భంధు పేరుతో రియల్ఎస్టేట్ వెంచర్లు, కొండలు, బంజరు భూములు, రోడ్లు, జాతీయ రహదారులు, చెరువులకు కూడా ప్రయోజనం కల్పించిందని నిర్ధారణకు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు వాటన్నింటిని పక్కనపెట్టింది. కౌలు రైతులకు లేదా, సంబంధిత భూమి యజమాని ఎవరికో ఒక్కరికే రైతు బంధును వర్తింప చేయనుంది. ఎవరికి ఇవ్వాలనేది వారిద్దరూ ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. అంతే కాకుండా ఆదాయపు పన్ను చెల్లించే వారికి రైతు బంధును నిలిపి వేయనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు అందించింది. ఈ విధానంపై అభ్యంతరం వ్యక్తం చేసిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలనే వివిధ రకాల సందేహాలపై కేబినెట్ సబ్ కమిటీ

>>2



న్యూఢిల్లీలో సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయక

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై దద్దరిల్లిన అసెంబ్లీ

>> మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో అసెంబ్లీలో ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్‌రావు, కొత్తప్రభాకర్‌రెడ్డి, పల్లారాజేశ్వరావు,డా.సంజయ్,చింతా ప్రభాకర్,కోవలక్ష్మీ కాటిపల్లి వెంకట రమణారెడ్డి,చిక్కుడు వంశీకృష్ణ,బాలునాయక్ మల్‌రెడ్డి రంగారెడ్డి అడిగిన నక్షత్రపు గుర్తు ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై సీతక్క ఇచ్చిన సమాధానంతో సంతృప్తిచెందని బిఆర్‌ఎస్ నాయకులు సభ నుంచి వాకౌట్ చేసి నిరసన తెలిపారు. అసెంబ్లీలో సీతక్క సమాధానం చెబుతూ మేం అధికారం చేపట్టిన తరువాత సర్పంచ్‌ల పదవి కాలం ఫిబ్రవరిలో ముగిసిందని "మేం ఎంతో మాకంత రిజర్వేషన్ కావాలి" అనే సంకల్పంతో కులగణ చేపట్టామని ఆ దత్తాంశంతో రిజర్వేషన్ కోటా పెంచాక స్థానిక సంస్థల ఎన్నికలు చేపడుతామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదని ఐనా మా ప్రభుత్వం పల్లెలో అభివృద్ధి పనులు ఆపివేయలేదని తెలిపారు. 2014 నుంచి సర్పంచ్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆ బిల్లుల గత ప్రభుత్వం ఎందుకో చెల్లించలేదో ఆనాటి ఆర్థిక మంత్రి హరీష్‌రావే సమాధానం చెప్పాల్సి ఉంది. అప్పుడే ఒక్క సంతకం పెడితే అయిపోయేది అని ఆమె గతంను తవ్వినారు. పదేళ్ళ బిఆర్‌పాలనలో గ్రామపంచాయతీ వ్యవస్థపూర్తిగా నిర్వీర్యం అయిందని ఆమె ఆవేదన చెందారు. హరీష్‌రావుకు పెండింగ్ బిల్లుల గురించి తెలియదా ఇప్పుడు తమకేం తెలియదన్నట్లుగా బిఆర్‌ఎస్ నాయకులు మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని వ్యంగ్యాస్త్రం సంధించారు. గ్రామపంచాయతీలకు మాప్రభుత్వం ఇప్పటి వరకు రూ.740కోట్ల బకాయిలు విడుదలచేసిందని ఆమె తెలిపారు. ఉపాధిహామి పథంక సంబంధించి రూ.450కోట్లు కూడా విడుదలచేశామని ఆమె వివరించారు.కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలచేయలేదని ఆమె సభకు తెలిపారు. గత ప్రభుత్వం మనవూరు-మనబడి పథకం కింద కూడా రూ.11వందల కోట్లు పెండింగ్‌లో పెట్టిపోయిందని ప్రస్తుతం 800కోట్లరూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని ఆమె తెలిపారు. అమ్మఆదర్శపాఠశాల పథకం ఇప్పుడు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకోవడం పట్ల మాకు సానుభూతి ఉందని గత ప్రభుత్వం"బకాయిల రాష్ట్రసమితిగా" మార్చడం వల్లే ప్రస్తుత ఆర్థిక సంకటానికి కారణమని ఆమె చమత్కరించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితులు మాకు తెలుసు అని సీతక్క అభిప్రాయపడ్డారు. గ్రామాలకు రోడ్లు వేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని ఆమె తెలిపారు. సీఆర్‌ఆర్ కింద రూ.2 వేల కోట్లతో 2400 కి.మీ మేర రోడ్లకు టెండర్లు కూడా పిలిచామని మంత్రి చెప్పారు. రాబోయే రోజుల్లో 11 వేల కి.మీ బిటిరోడ్ల నిర్మాణం పూర్తి చేస్తాం అని దనసూరి అనసూయ సభకు వివరించారు.ప్రతి గ్రామం నుంచి బీటీ రోడ్లు వేస్తాం అని మంత్రి సీతక్క అన్నారు. గత నెల సీసీ రోడ్ల కోసం రూ.324 కోట్లు మంజూరు చేశాం చెప్పారు. ఎంఆర్‌ఆర్ కింద రూ.1150 కోట్లు త్వరలో విడుదలచేస్తాం అంతే కాదు వర్షానికి దెబ్బతిన్న రోడ్లకు రూ.50 కోట్లు విడుదల చేశామని పనులుకొనసాగుతున్నాయని తెలిపారు.టైగర్‌జోన్ ప్రాంతాలైన కవ్వాల్,ములుగు, చెంచు గూడాలకు రోడ్డు వసతి కల్పించడానికి కృషిచేస్తామని గత పదేళ్ళుగా బిఆర్‌ఎస్ పాలనలో గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు గుంతలమయం అయ్యాయని వాటి బాగోగులకు రూ.2200కోట్ల వ్యయం చేస్తున్నామని తెలిపారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లె ప్రగతిలో భాగంగా పంచాయతీలకు ప్రతి నెల రూ. 270కోట్లు విడుదలచేశామని మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పడం పచ్చి అబద్ధమని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. బిఆర్‌ఎస్ నేతలు వాకౌట్ నిర్ణయం ప్రకటించడంతో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మీరు ప్రతినెల చెల్లిస్తూ వస్తే ఇక పెండింగ్ ఎందుకు వుంటాయని ఆయన ప్రశ్నించారు. మేం అధికారంలోకి రాగానే 2014లో వారి పదవి కాలం ముగిసిందనది ఎవరి హయాంలో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయో అందరకి తెలుసని ధ్వజమెత్తారు. బిఆర్‌ఎస్ హయాంలో సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడినారని ఆయన గుర్తుచేశారు.బిఆర్‌ఎస్ చేసిన అప్పులకు తమ ప్రభుత్వ బాధ్యత తీసుకొని ఒక్కొక్కటి మెల్లిమెల్లిగా తిరిగి చెల్లిస్తున్నామని త్వరలోనే ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు పరిష్కరిస్తామని ఆయన సభకు తెలిపారు.

# 'జమిలి' బిల్లు

>> బలాబలాల ఆధారంగా ఈ కమిటీ ఏర్పాట వుతుంది. బిజెపికి ఛైర్మన్‌గిరీ రావచ్చు. దీనితోపాటే ఎక్కువ మందిసభ్యులు కూడా ఉంటారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇప్పటికే రామ్‌నాథ్‌కోవింద్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. దిగువసభలో ఈ బిల్లుప్రవేశపెట్టే సమయంలో ఆయన కూడా ఉంటారని ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. గతవారంలోనే కేంద్రకేబినెట్ ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్దేశించిన బిల్లును ఆమోదించింది. మేఘ్‌వాల్ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో మాట్లాడుతూ మరింతసమగ్ర చర్చలకోసం ఈ బిల్లును జాయింట్ కమిటీకి నివేదించాలని స్పీకర్‌ను కోరతారు. ఇందుకు సంబంధించిన జెపిసి సభ్యుల పేర్లను ఇవ్వాలని కూడా స్పీకర్ కోరతారని పార్టీ నేతలు చెపుతున్నారు. రాజకీయ పార్టీలు తమ సభ్యుల వివరాలు ఇవ్వనిపక్షంలో నిబంధనల మేరకు వారు సభ్యత్వం కూడా కోల్పోతారు. బిల్లుప్రవేశపెట్టిన రోజు ముగిసేలోపు స్పీకర్ కమిటీని ప్రకటిస్తారు. ప్రాథమికంగా జెపిసి కాలపరిమితి 90 చరోజులు ఉంటుంది. అవసరమైతే మరింతపొడిగించే అవకాశం కూడా లేకపోలేదు. కేంద్రకేబినెట్ అయితే గతవారంలో రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ క్రమంలో 32 పార్టీలు మద్దతిస్తే 15 పార్టీలు మాత్రం తిరస్కరించాయి. కాగా ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీతో ముగుస్తున్నాయి.

# లోక్‌సభ బిజెపి ఎంపీలకు విప్ జారీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటు సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశిస్తూ బిజెపి లోక్‌సభలో తమ ఎంపిలందరికీ విప్ జారీచేసింది. మంగళవారం ప్రతి ఒక్కరూ లోక్‌సభకు హాజరుకావాలని సూచించింది. లోక్‌సభలో కీలకఅంశాలపై చర్చ జరగనున్నందున గైర్హాజరు కావద్దంటూ మూడులైన్ల విప్‌ను జారీచేస్తూ లోక్‌సభలో బిజెపి చీఫ్ డాక్టర్‌సంజయ్ జైస్వాల్ ఒక లేఖను విడుదల చేసారు. మరోవైపు లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన ఒకేదేశం ఒకే ఎన్నిక బిల్లును పార్లమెంటు ముందుకు మంగళవారం తీసుకొస్తోంది. ఇందుకోసం ప్రతిపాదించిన 129వరాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రన్యాయశాఖమంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్ లోక్‌సభలోప్రవేశపెడ తారు. మద్యాహ్నం ఈ బిల్లుప్రవేశపెట్టి విస్తృత సంప్రదింపులకోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించేలా స్పీకర్‌ను కోరే అవకాశం ఉంది. ఈక్రమంలోనే బిజెపి ఎంపిలు అందరూ విధిగా మంగళవారం సభకు రావాలని విప్ జారీచేసారు.

# కెటిఆర్‌పై 'రేస్' కేసు!

>> తీసుకున్నారు. సిఎస్ నుంచి మంగళవారం నాడు ఎసిబికి లేఖ అందే వీలుంది. సిఎస్ నుంచి ఎసిబికి లేఖ అందిన వెంటనే కెటిఆర్‌పై ప్రభుత్వ నిధు ల దుర్వినియగానికి సంబంధించి కేసు నమోదయ్యే వీలుంది. దీని తరువాత కెటిఆర్‌ను విచారించేందుకు ఎసిబి ఎలాంటి వ్యూహం ఎంచుకుంటుందనే దానిపై ఆసక్తి నెలకొంది. సిఆర్‌పిసి 41 కింద ఎసిబి అధికారులు కెటిఆర్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని కోరతారా...? లేదా నేరుగా అరెస్టు చేస్తారా...? అనే దానిపై ఇం కా స్పష్టత లేదు. నిబంధనల ప్రకారం అయితే కెటిఆర్‌కు ఎసిబి అధికారులు మొదట నోటీసులు ఇవ్వాల్సి వుందని న్యాయ నిపుణులు అంటున్నారు. ఈ నోటీసులకు కెటిఆర్ స్పందించే తీరును పరిశీలన చేశాకే ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఎసిబి తుది నిర్ణయం తీసుకునే వీలుంది. ఈ కేసులో కెటిఆర్‌తో పాటు ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను కూడా ఎసిబి విచారించనుంది. ఇక ఫార్ములా ఈ కార్ రేస్ గురించి పరిశీలిస్తే 2022 అక్టోబర్‌లో హైదరాబాద్‌ఓ ఫార్ములా వన్ కార్ రేస్‌లో భాగంగా మొదటగా ఫార్ములా ఈ కార్ రేస్‌ను నిర్వహించేందుకు నాటి బిఆర్‌ఎస్ సర్కారు నిర్ణయించింది. ఇందుకుగానూ ఫియో ఎన్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో సర్కారు ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా 2023 ఫిబ్రవరి 10, 11వ తేదీలలో హైదరాబాద్‌లో ఈ రేస్ నిర్వహించారు. అయితే ఈ రేస్‌కు ఆదరణ లభించినా ఆదాయం ఆశించినంతగా రాలేదని రేస్ నిర్వహించిన సంస్థ పేర్కొంది. దీని తరువాత 2న24 ఫిబ్రవరి నెలలో జరగాల్సిన రెండవ ద ఫా రేస్ రద్దయ్యింది. అయితే అంతకు ముందు ఈ రేస్ కోసం నోడల్ ఏజెన్సీగా వున్న హెచ్‌ఎండిఎ ఫియో ఎన్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 55 కోట్ల రూపాయల ను చెల్లించింది. వాస్తవానికి వంద కోట్ల రూపాయలకు ఒప్పందం కుదిరినా 55 కోట్ల రూపాయలే చెల్లింపులు జరిగాయి. అయితే హెచ్‌ఎండిఎ చెల్లించిన నగదుకు అ ప్పట్లో కేబినెట్ ఆమోదం లేదని, ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ సర్కారు తేల్చి దీనిపై విచారణ జరుపుతామని చెబుతూ వస్తుంది. ఇందులో భాగంగా మొదట గవర్నర్ నుంచి అనుమతి తీసుకుని కెటిఆర్‌ను, అప్పట్లో హెచ్‌ఎండిఎ బాధ్యతలు చూసిన ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను విచారించేందుకు సర్కారు నిర్ణయించింది. గవ ర్నర్ జిష్ణుదేవ్ శర్మ అనుమతి లభించడంతో కెటిఆర్, అర్వింద్ కుమార్‌లను విచారించేందుకు ఎసిబి రెడీ అవుతోంది. ఈ విచారణలో ఏం వెలుగుచూస్తుందో చూడాలి. మరోవైపు ఈ రేస్‌లో అక్రమాలు జరిగినందున నిర్వహణ సంస్థ ఫియో ఎన్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌ను కూడా విచారించేందుకు ఎసిబి రెడీ అవుతుంది.

# భూమిలేని వారికి రూ. 6వేలు

>> బిల్లుకు ఆమోదం తెలిపారు. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 28న భూమిలేనివారికి రూ.6వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు జారీ చేసేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అధికారులు బయటకు వెళ్లిపోయాక రాజకీయమైన అంశాలపై ఎక్కువ సేపు చర్చించారు. ఈ సమయంలోనే కెటిఆర్ ఈ-ఫార్ములా రేస్ నిధులు రూ.55 కోట్ల బదలాయింపుపై విచారణకు గవర్నర్ అమోదం తెలిపిన అంశంపై కేబినెట్‌లో చర్చకు వచ్చింది. న్యాయనిపుణుల సలహాలు తీసుకుని గవర్నర్ ఆమోదం తెలిపారని,సిఎస్ ద్వారా ఏసీబీకి లేఖ పంపుతామని ప్రభుత్వం పేర్కొంది.

# చలి పంజా

>> ఏకతుర్తిలో 8, ములుగులోని గోవిందరావుపేటలో 8.4, వరంగల్‌లోని దుగ్గొండిలో 8.5, పెద్దప ల్లిలోని మంథనిలో 8.6, భూపాలపల్లిలోని మల్హర్‌రావులో 8.6, మహబూబ్‌నగర్‌లోని రాజాపూర్‌లో 8.6, భువనగిరిలోని రాజాపేట్‌లో 9, నారాయణ్‌పేట్‌లోని కో స్గిలో 9, కరీంనగర్‌లోని కొత్తపల్లెలో 9.2, నాగర్‌కర్నూలులోని కల్వకుర్తిలో 9.6, హైదరాబాద్‌లోని మారెడ్‌పల్లిలో 9.7, జనగాం జిల్లాలోని తరిగొప్పులలో 9.7, మహబూబాబాద్‌లోని గంగారంలో 9.7, నల్లగొండలోని చండూరులో 10.1, భద్రాద్రిలోని కొత్తగూడెంలో 10.4, ఖమ్మంలోని లింగాలలో 10.7, సూర్యాపేట్‌లోని నూతకల్‌లో 11.3, జోగులాంబ గద్వాల్‌లోని గద్వాల్‌లో 11.5, వనపర్తిలోని రేవల్లిలో 12.3 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా మరో రెండు వారాల్లో ఉష్ణో గ్రతలు మరింత పడిపోయే అవకాశా లున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.



పార్లమెంట్ ఆవరణలో సోమవారం ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ ఎంపీలు ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, దీపేందర్ హుడా తదితరులు

# అసెంబ్లీ వద్ద బిఆర్‌ఎస్ ధర్నా

>> తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమయంలో డిప్యూటీ స్పీకర్ భట్టి విక్రమార్క జోక్యం చేసుకుంటూ తెలంగాణ టూరిజం పాలసీ మీద మంత్రి జూపల్లి సమాధానం చెబుతుంటే బీఆర్‌ఎస్ సభ్యులు అడ్డుకోవడం సరికాదన్నారు. సభలో నినాదాలు ఇవ్వడం సరైన సంప్రదాయం కాదనీ, ఇది బహిరంగ సభ కాదని వ్యాఖ్యానించారు. దీంతో బీఆర్‌ఎస్ సభ్యుడు హరీష్ రావు స్పీకర్‌ను ఉద్దేశించి మాకు మైక్ ఇవ్వండి మేం చర్చకు పెట్టదలచుకున్న విషయంపై మాట్లాడేందుకు అనుమతిస్తే ఆందోళన నిలిపివేస్తామని సమాధానమిచ్చారు. ఇందుకు స్పీకర్ అంగీకరించకపోవడంతో బీఆర్‌ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకొచ్చి మరింత బిగ్గరగా నినాదాలు చేయడంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ శాసనసభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

# శుక్రవారం దాకా అసెంబ్లీ

>> తెలిపారు. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పామన్నారు. పెళ్లిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగామన్నారు. అసెంబ్లీ ఇన్నర్ లాబీల్లోకి మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు,మాజీ ఎంపీలు రావద్దని ప్రభుత్వ ఆంక్షలపై కూడా హరీశ్ రావు మండి పడ్డారు. తొలిరోజు టీ షర్టులతో వస్తే ఎందుకు ఆపారని మీటింగ్‌లో నిలదీశామని తెలిపారు. టీషర్టుతో పార్లమెంటుకు రాహుల్ వెళ్లాడు కదా అని గుర్తు చేశామన్నారు. లగచర్ల రైతులకు బేడీలపై చర్చించాలంటే స్పందించట్లేదన్నారు. సభలో పర్యాటకం కంటే లగచర్ల రైతులపై చర్చే ముఖ్యమని చెప్పామన్నారు. ప్రతి రోజూ జీరో అవర్ ఉండాలని కోరినట్లు హరీశ్‌రావు తెలిపారు. అయితే ఈ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగిందని స్పష్టం చేశారు. బీఏసీలో బీఆర్‌ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గాలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, ఈ విషయం పదేళ్లు పాలించిన వారికి ఇది తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎలా అని ప్రశ్నించారు. తాను ఎల్‌వోపీగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఇలాగే చేసిందన్న విషయం తనకు తెలియదా అన్నారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు.

## తెలంగాణ పోలీసు విభాగానికి మరో ప్రతిష్ఠాత్మక అవార్డు

**హైదరాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు విభాగానికి మరో ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. డిజిటల్ ఇంజినీరింగ్ అవార్డుల్లో ఛాలెంజర్ కేటగిరి లో టాప్ సస్టెయిన్‌బిలిటి ఇనిషియేటివ్ పురస్కారం లభించింది. ఈ ఏడాది జరిగిన గణేష్ ఉత్సవాల వేడుకలు, నిమజ్జనోత్సవం సందర్భంగా జిఐఎస్‌ను వాడడంతో పాటు ఎఐ టెక్నాలజిని వినియోగించినందుకు గానూ రాష్ట్ర పోలీసు శాఖకు ఈ అవార్డు లభించింది. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డల్లాస్ నగరంలో జరిగిన ఓ కార్య క్రమంలో ఎల్ అండ్ టి, ఐఎస్‌జి, సిఎన్‌బిసిచ టివి 18ల ఆధ్వర్యంలో డిజిటల్ ఇంజినీరింగ్‌లో ప్రావీణ్యతను గుర్తించారు. గణేష్ వేడుకలు సాఫీగా ముగిసేందుకు పో లీసు శాఖ అనేక కసరత్తులు చేబట్టడడం తెలిసిందే. ఇందులో వేడుకలు ప్రశాంతంగా ముగిసేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించింది. జిఐఎస్‌ను అనుసరించడంతో పా టు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వాడి ఎక్కడా చిన్న ఘటన కూడా తలెత్తకుండా చూడడం ఇందులో ముఖ్యమైనది. పోలీసుతో పాటు పౌర విభాగాల సిబ్బంది సమన్వ యంగా పనిచేయడం మరో ముఖ్యాంశం. కాగా డిజిటల్ ఇంజినీరింగ్‌లో టాప్ సస్టెయిన్‌బిలిటి ఇరిషియేటివ్ పురస్కారం కోసం ప్రపంచ వ్యాప్తంగా 230కి పైగా నామి నేషన్లు వచ్చాయి. ఇందులో తెలంగాణ పోలీసు విభాగం మొదటి స్థానంలో నిలిచి అవార్డును సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసు టెక్నికల్ విభాగం అద నపు డిజి శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలంగాణ పోలీసు శాఖ టెక్నాలజిని వాడుతూ మెరుగైన ఫలితాలను సాధించినందుకు అవార్డు సాధించిందని తెలిపారు. గణేష్ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు అనుసరించిన వ్యూహాలు ఇందులో భాగమని ఆయన తెలిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 636457
SINGAM SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 828101
KUIL SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 196826
ROSA SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 252890
DEAR SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 516899
THANGAM SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 492720

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 982548
NALLANERAM SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 335969
KUMARAN SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 743746
VISHNU SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 136615
SWARNALAXMI SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 173102
LION SERIES Dr No:25 — 1st Prize Rs.100000/- 859114

## వారం - వర్జ్యం

తేది : 17-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.10.57
పునర్వసు రా.12.43
వర్జ్యం : మ.12.58-2.32
దు.ఉ.8.51-9.35, 2) రా.10.10-10.54
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.4.39-6.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** స్పెక్యులేషన్ జోలికి పోకుండా ఉండటం అన్ని విధాలా మంచిది. పనులు నిదానంగా పూర్తవుతాయి.

**వృషభం :** వృత్తి ఉద్యోగాలలో, వ్యాపారంలో మీకు సమానస్థాయి పోటీగా కొన్ని సంఘటనలు ఎదురుకావచ్చు.

**మిథునం:** అన్ని విషయాలను బాగా ఆలోచించి మొదలుపెట్టడం నిర్వర్తించడం మంచిది.

**కర్కాటకం :** డబ్బు లేదా విలువైన వస్తువుల రవాణాలో మెళకువతో సంచరించండి. వాహనయోగం.

**సింహం:** మాతృ సంబంధీయ వర్గీయుల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. ప్రయాణాలు.

**కన్య :** పైరవీలు చేసే వారికి దూరంగా ఉండండి. కృషిలోపం లేకుండా జాగ్రత్తలు వహించండి.

**తుల :** ఎన్నాళ్ళుగానో ముడిపడిని స్థిరాస్థి వ్యవహారంలో మీకనుకూలంగా నిర్ణయం తీసుకోబడుతుంది.

**వృశ్చికం:** వివాహాది శుభకార్యాలకు చేసే ప్రయత్నాలు ఆశాజనకంగా వుంటాయి. సోదరుల కలయిక.

**ధనుస్సు:** మీరు కేంద్రీకరించి తలపెట్టిన ప్రతి పని కార్యరూపం దాలుస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయన్నమాట.

**మకరం:** స్వయం వృత్తిలో ఉన్నవారికి ఉన్న ఫళంగా పెనుమార్పులు జరగకపోయినా అభివృద్ధి క్రమంగా వృద్ధి వుంటుంది.

**కుంభం:** నివసించే గృహము లేదా వ్యాపార స్థలము మొదలైన వాటికి తలపెట్టిన మార్పులకు అనుకూలం.

**మీనం :** కుటుంబంలో తలపెట్టిన శుభకార్య ప్రయత్నాలు సానుకూలపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రైతు భరోసా

>> వేసింది. కాగా ఈ కమిటీ అన్ని వర్గాల నుంచి సలహాలు సూచనలను తీసుకొని రైతు భరోసా 7 నుంచి 10 ఎకరాల లోపు లిమిట్ పెట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి రైతు భరోసాపై ఖచ్చితమైన లిమిట్ పెట్టాలని సూచించింది. అలాగే ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారికి, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు సైతం రైతు భరోసా ఇవ్వకూడదని కేబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. కాగా ఈ రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు సీజన్‌కు ఒక సారి ఎకరాకు 7,500 రూపాయలు ఇవ్వనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.

# ఇంటర్ పరీక్షలు

>> విద్యార్థులకి ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహిం చనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

**ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు**

| పరీక్ష తేదీ | సబ్జెక్టు |
|---|---|
| 05 మార్చి 2025 | సెకండ్ ల్యాంగ్వేజ్ పేపర్1 |
| 07 మార్చి 2025 | ఇంగ్లిష్ పేపర్1 |
| 11 మార్చి 2025 | గణితం పేపర్1ఏ, బోటనీ పేపర్1, పొలిటికల్ సైన్స్ పేపర్1 |
| 13 మార్చి 2025 | గణితం పేపర్ 1బి, జువాలజీ పేపర్1, హిస్టరీ పేపర్1 |
| 17 మార్చి 2025 | ఫిజిక్స్ పేపర్1, ఎకనామిక్స్ పేపర్1 |
| 19 మార్చి 2025 | కెమిస్ట్రీ పేపర్1, కామర్స్ పేపర్1 |
| 21 మార్చి 2025 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్1, బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్1 (బైపీసీ విద్యార్థులకు) |
| 24 మార్చి 2025 | మోడ్రన్ ల్యాంగ్వేజ్ పేపర్1, జాగ్రఫీ పేపర్1 |

**ఇంటర్ ద్వితీయ సంవత్సరం**

| పరీక్ష తేదీ | సబ్జెక్టు |
|---|---|
| 06 మార్చి 2025 | సెంకడ్ ల్యాంగ్వేజ్ పేపర్2 |
| 10 మార్చి 2025 | ఇంగ్లిష్ పేపర్2 |
| 12 మార్చి 2025 | గణితం పేపర్2ఏ, బోటనీ పేపర్2, పొలిటికల్ సైన్స్ పేపర్2 |
| 15 మార్చి 2025 | గణితం పేపర్ 2బి, జువాలజీ పేపర్2, హిస్టరీ పేపర్2 |
| 18 మార్చి 2025 | ఫిజిక్స్ పేపర్2, ఎకనామిక్స్ పేపర్2 |
| 20 మార్చి 2025 | కెమిస్ట్రీ పేపర్2, కామర్స్ పేపర్2 |
| 22 మార్చి 2025 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్2, బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్2 (బైపీసీ విద్యార్థులకు) |
| 25 మార్చి 2025 | మోడ్రన్ ల్యాంగ్వేజ్ పేపర్2, జాగ్రఫీ పేపర్2 |




# జాకిర్‌హుస్సేన్ కన్నుమూత.. సంగీత ప్రపంచానికి తీరనిలోటు

## ప్రగాఢ సంతాపం ప్రకటించిన మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్‌హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సాంప్ర దాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఒక జ్ఞాని అని జాకీర్‌ను అందరూ గుర్తు చేసుకుంటారన్నారు. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి ఎంతో బాధకు గురిచేసిందన్నారు. తబలా వాయి ద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్టు చెప్పారు. భారతీయ క్లాసికల్ సాంప్రదాయాలను గ్లోబల్ మ్యూజిక్‌తో సమ్మిళితం చేసే సాంస్కృతిక ఐక్యతాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్‌హుస్సేన్ ప్రదర్శనలు రసభరితమైన బాణీలు రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ ప్రేమికులను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెపుతున్నట్టు మోదీ తన ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

# తెలంగాణ అసెంబ్లీలో ఆంక్షలు

## మాజీలకు ఇన్నర్‌లాబీలోకి నో ఎంట్రీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** తెలంగాణ అసెంబ్లీలో పలు ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఇన్నర్ లాబీలోకి మాజీ ప్రజాప్రతినిధులకు అనుమతిని నిరాకరించారు. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలకు ఇన్నర్ లాబీలోకి అనుమతి లేదంటూ సోమవారంనాడు నో ఎంట్రీ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే మీడియాపై కూడా పలు ఆంక్షలు విధించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఎటువంటి ఫోటోలు, వీడియోలు తీయొద్దు అని ఆదేశాలు జారీ చేశారు. కాగా, అసెంబ్లీలో ఆంక్షలు పెట్టడంపై మాజీ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ చరిత్రలో తొలిసారి మాజీ ప్రజాప్రతినిధులకు ఇన్నర్ లాబీల్లోకి నో ఎంట్రీ బోర్డులు పెట్టారని మండిపడుతున్నారు.





# పోలీసు నోటీసులతో మోహన్‌బాబు గన్ సరెండర్

## చంద్రగిరి సిఐకి అందజేసిన ఎంబియు సిబ్బంది

**చంద్రగిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పోలీసు అధికారుల నోటీసుల మేరకు మోహన్‌బాబు యూనివర్శిటీ (ఎంబియు) అధినేత మంచు మోహన్‌బాబు తన లైసెన్స్‌డ్ డబుల్ బ్యారల్ గన్‌ను తమ సిబ్బంది ద్వారా చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డికి అందజేశారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ అంశంపై సిఐ వెల్లడించిన వివరాలిలావున్నాయి. హైదరాబాద్‌లో కొద్దిరోజులుగా మోహన్‌బాబు కుటుంబంలో ఏర్పడిన వివాదాల నేపథ్యంలో రాచకొండ కమిషనర్ ఈ మేరకు రెండు గన్స్‌ను సరెండర్ చేయాలని నోటీసులు ఇచ్చారు. అయితే రాచకొండ కమీష నరేట్ పరిధిలో మోహన్‌బాబుకు ఎటువంటి లైసెన్స్ జారీ చేసినట్లు లేకపోవడంతో తమ వద్ద గల రెండు గన్‌లను ఏ పోలీస్‌స్టేషన్‌లోనైనా సరెండర్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. దీంతో స్పందించిన మోహన్‌బాబు చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట సమీపంలోని శ్రీవిద్యానికేతన్‌లోని నివాసంలోవున్న తన లైసెన్స్‌డ్ డబుల్ బ్యారెల్ గన్‌ను శుక్రవారం చంద్రగిరి సిఐకి చేర్చమని తమ సిబ్బంది ద్వారా పంపించారు. ఆ మేరకు సిఐ గన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా సోమవారం మోహన్‌బాబు హైదరాబాద్ నుండి శ్రీవిద్యానికేతన్‌లోని తమ నివాసానికి చేరుకున్నారు.

### మీడియా ప్రతినిధులపై దాడి కేసులో ఆరుగురు గుర్తింపు

చంద్రగిరి మండల పరిధిలోని ఏ.రంగంపేట వద్ద గల శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల వద్ద ఈ నెల 9న మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు కు చెందిన బౌన్సర్లు దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో బాధిత రిపోర్టర్ ఉమాశంకర్ బౌన్సర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు ప్రారంభించిన సిఐ సుబ్బ రామిరెడ్డి దాడికి పాల్పడిన వారిలో ఆరుగురిని గుర్తించినట్లు తెలిసింది. అయితే ఇప్పటివరకూ ఎవరికీ ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని సిఐ తెలిపారు.




# ఎస్‌బిఐ ప్రాపర్టీ షో

## మాదాపూర్‌లో 20వ తేదీ నుండి మూడు రోజులు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ ఆధ్వర్యంలో గృహ రుణాల ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ నెల 20, 21, 22 తేదీలో ఈ మెగా ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 50 మందికి పైగా బిల్డర్లు పాల్గొంటారని పేర్కొంది. హైదరాబాద్ వాసులకు వారి కలను నిర్మించుకోవడానికి ఒక స్టాప్ పరిష్కారాన్ని అందించే లక్ష్యంతో ఈ షోను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించింది. ఈ మేరకు ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ వీటి వివరాలను సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఇందులో తమ ఇంటిని బుక్ చేసుకునే వారికి ప్రాసెసింగ్ ఫీజు మరియు వడ్డీ రేట్లలో రాయితీలను కూడా అందిస్తుందని వివరించారు. ఎస్‌బిఐకు దేశవ్యాప్తంగా 22,500కి పైగా శాఖలతో ఉన్నట్లు చెప్పారు. నవంబరు చివరి నాటికి హోమ్ లోన్ వ్యాపారంలో 7.95 ట్రిలియన్ మార్క్ దాటిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత నెలాఖరు వరకూ 14,575 గృహ రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. తెలంగాణలో గృహ రుణాలు 5,732కు గాను 10,700 కోట్లు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో రూ.10,000 కోట్ల చెల్లింపులను దాటిందన్నారు. తెలంగాణలో ప్రత్యేకంగా 27 గృహ రుణ కేంద్రాలను కలిగి ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ సర్కిల్ ప్రస్తుతం రూ.1,200 కోట్ల బిల్డర్ ఫైనాన్స్ పోర్ట్‌ఫోలియోను కలిగి ఉందన్నారు. యోనో యాప్‌లో బ్యాంక్ శాఖను సందర్శించకుండానే హోమ్ లోన్‌లను దరఖాస్తు చేసుకోవచుని వెల్లడించారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపంగా టూరిజం పాలసీ

## గత పాలకులు ఉద్యోగ, ఉపాధి అంశాలను విస్మరించారు

## పర్యాటక విధానంపై మంత్రి జూపల్లి కృష్ణారావు అసెంబ్లీలో ప్రకటన

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపంగా కొత్త టూరిజం పాలసీకి రూపకల్పన చేసినట్లు రాష్ట్ర టూరిజం, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలనీ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే కనీస అవగాహన లేకుండా వ్యవహరించారని ఆరోపించారు. సోమవారం శాసనసభలో మంత్రి జూపల్లి తెలంగాణ పర్యాటక విధానంపై స్వల్ప కాలిక చర్చను ప్రారంభించి మాట్లాడారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పర్యాటక పాలసీని తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని మానుంటే వీళ్లేదో గొప్పగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వాళ్లకు ఈ అంశంపై మాట్లాడే అర్హత లేదని, తెలంగాణ కోసం వందలది మంది యువకులు ప్రాణత్యాగాలు చేశారు , మీరేమి చేశారు ? దయచేసి మీ కోసం కాదు, మా కోసం కాదు యావత్ తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం మీరందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మీరు చేయలేని పని మేము చేస్తుంటే మీకు కోపం ఎందుకు ? మమ్మల్ని తిట్టండి కానీ, అనుభవం ఉన్న వాళ్ల సభను అడ్డుకోవడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చి ఇదే హరీష్ రావు ఏం మాట్లాడారు ? బంగారు పళ్లెంలో అధికారం అప్పగించామని అన్నారు, కానీ, తీరా చూస్తే అప్పుల కుప్ప, చిప్ప చేతికిచ్చారని వ్యాఖ్యానించారు. పర్యాటక పాలసీ తీసుకొచ్చి రాష్ట్ర ఆదాయం పెంచాలనే



ఆలోచనతో పార్ట్ డిస్కషన్ పెడితే అడ్డగించడం సరికాదని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# చికున్‌గున్యా బెడద.. తెలంగాణ వెళ్లొద్దు

## తమ పౌరులను హెచ్చరించిన అమెరికా

## యేడాదిగా సర్పంచ్‌లను గోసపెడుతున్న సర్కార్: సభలో హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** అమెరికా ప్రభుత్వం తన పౌరులను తెలంగాణకు వెళ్తే చికున్‌గున్యా వస్తుందని హెచ్చరికలు జారీచేయడం తెలంగాణ పాలకులకు సిగ్గుచేటని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్దు తంగా తీర్చిదిద్దబడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు శాసనసభలో ప్రశ్నోత్తర్తరాల సమయంలో మాట్లాడుతూ అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితికి దిగజారిందని ఆవేదన చెందారు. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సర కాలం నుంచి చెల్లించడం లేదని ఆయన అన్నారు. 691 కోట్లు నిధులు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది అంటూ గతమెంతోఘనకీర్తిగా భజన చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధామం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల చేయకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇజిఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారని ఆరోపించారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సి బకాయిలు చెల్లించడంలేదని కానీ బడా కాంట్రాక్టర్లకు మాత్రం చెల్లింపులు సజావుగా సాగుతున్నాయని ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారని గణాంకాల చిట్టాపద్దులు విప్పారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మెన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తాలేరు. వారి జీతాలు, పెండింగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# బిసిల అభివృద్ధికి కట్టుబడిన సర్కారు

## గత పాలకులు వారిని మోసం చేశారు

## బిసి ఆత్మగౌరవ భవనాలను త్వరలో పూర్తి చేస్తాం

## శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** శాసనమండలి సమావేశాలు సోమవారం ప్రారంభమైన తరువాత ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ బీసీ కులాలకు ఆత్మ గౌరవ భవనాలు ఉండాలని గత ప్రభుత్వం భూములు కేటాయించిందని.. వాటిలో కొన్నింటికి కోకాపేట్, ఉప్పల్ భగాయత్‌లో భూములు కేటాయిస్తూ నిధులు కూడా కేటాయించిందని గుర్తు చేసిన రవీందర్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని బిల్డింగ్ పనులను పూర్తి చేయట్లేదన్నారు. చందాలు వేసుకొని బిల్డింగ్ కట్టుకుంటామంటే ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని.. బీసీ కులాల భవనాలకు ప్రభుత్వం నిధులు ఇస్తుందా? లేదా? అని ప్రశ్నించారు. ఇందుకు బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిచ్చారు. బీసీ కులాలకు కేటాయించిన ఆత్మ గౌరవ భవనాల విషయంలో గతం ప్రభుత్వం కేవలం ఆర్భాటం చేసింది తప్ప వారికి న్యాయం చేయ లేదన్నారు. ఆత్మ గౌరవభవనాలకు గత ప్రభు త్వం రూ. 95 కోట్లు కేటాయించగా.. వాటిలో రూ. 10 కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో 42 ఆత్మ గౌరవ భవనాలకు భూములు కేటాయించి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం మరిచిందన్నారు. బలహీన వర్గాలకు గత ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 8 వేల కోట్లు కేటాయించి అందులో రూ. 2



వేల కోట్లు మంజూరు చేసి వాటిలో కేవలం రూ. 800 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి పొన్నం సభకు తెలిపారు. జిల్లా కేంద్రాలల్లోని భవనాల నిర్మాణంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. గతంలో ఇచ్చినవే ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కుల భవనాల విషయంలో ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తామన్నారు. బీసీ కులాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తాము బీసీ డిక్లరేషన్‌లో చెప్పినట్టు రిజర్వేషన్ కల్పిస్తామని.. అందులో భాగంగానే కులగణన చేస్తున్నామని సభకు తెలిపారు.

# మంత్రి పదవి కోసం అంజన్‌కుమార్ పేచీ

## వివాదం రచ్చగా మారడంతో జారుకున్న దీపాదాస్ మున్షి

## గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రసాభాస

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ బలోపేతంకోసం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం మంత్రి పదవి కోసం ఇరువర్గాల బలప్రదరగా మారింది. గ్రేటర్ ముఖ్య కార్య కర్తల సమావేశంలో వివాదం రాజుకొని రచ్చగా మారడంతో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి అక్కడితో జారుకోవాల్సి వచ్చింది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎఐసిసి కార్యదర్శి దీపాదాస్ మున్షీ, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ పొన్నం ప్రభాకర్ సమక్షంలోనే మాజీ ఎంపి అంజన్‌కుమార్ మంత్రి పదవి ఆకాంక్షను బహిర్గతం చేయడంతో ఆయన ప్రత్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చారు. కుమారుడు అనిల్‌కు రాజ్యసభ ఇచ్చారు ఇంకేంకావాలి ఇతరులకు అవకాశాలు ఇవ్వాల్సిన అవసరంలేదా అని అంజన్‌కుమార్‌ను ప్రశ్నించారు. దీనితో రగడ ప్రారంభం అయింది. సంక్రాంతి తరువాత మంత్రివర్గ విస్తరణ వార్తలు వస్తుండటంతో ఎవరి ప్రయ త్నం వారు చేసుకుంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి అయింది.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో బిగ్ ట్విస్ట్

## ప్రీమియర్ షోకు అల్లు అర్జున్, రష్మిక రావద్దని రాతపూర్వకంగా థియేటర్‌కు సమాచారం ఇచ్చిన పోలీసులు!

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పుష్ప-2 ప్రీమియర్ రోజు జరిగిన సంఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేయడం, అదే సమయంలో తెలంగాణ హైకోర్టు అల్లు అర్జున్ కు బెయిల్ ఇవ్వడం జరిగిపోయాయి. అయితే తాజాగా ఈ కేసులో మరో బిగ్ ట్విస్ట్ నెలకొంది.'పుష్ప 2' ప్రీమియర్ షోకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మికతోపాటు చిత్ర యూనిట్ వస్తున్నట్లు పోలీసుల అనుమతి కోరారు సంధ్య థియేటర్ యాజమాన్యం. ఇంత వరకు బాగానే ఉంది. అయితే అల్లు అర్జున్, రష్మిక ప్రీమియర్ షోకు రావడం వలన ఫ్యాన్స్‌తోపాటు క్రౌడ్ విపరీతంగా వస్తారని, పుష్ప 2 యూని ట్‌ను రావొద్దని సూచించండని థియేటర్ యాజ మాన్యానికి రాత పూర్వకంగా సమాచారం ఇచ్చా రట చిక్కడపల్లి పోలీసులు. అందుకు సంబం ధించిన లెటర్‌ను తాజాగా నెట్టింట వైరల్ అవుతోంది. కానీ పోలీసుల మాటలను బేఖాతరు చేస్తూ సంధ్య థియేటర్‌కు వచ్చి, అను మతి లేకుండా హీరో అల్లు అర్జున్ భారీర్యాలీ చేపట్టాడు. దీంతో అభిమా నులు బన్నీని చూసేందుకు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ప్రీమియర్ షో నుండి వెళ్తూ కూడా అల్లు అర్జున్ కారుఎక్కి ర్యాలీగా అభిమానులకు అభివాదం చేస్తూ వెళ్లాడని రిమాండ్ వాదనల సమ యంలో ఇదే అంశాన్ని కోర్టుకు తెలిపారు పీపీ. హైకోర్టు మధ్యంతర బెయిల్ ద్వారా బయటికి వచ్చారు అల్లు అర్జున్. పోలీసులు రిలీజ్ చేసిన లెటర్‌తో అల్లు అర్జున్ బెయిల్ క్యాన్సిల్ అయే అవకాశం ఉందని సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే ఈ లెటర్ ఎంతవరకు వాస్తవమనేది బన్నీ ఫ్యాన్స్ వాదన.

# ఎస్‌ఎల్‌ఎన్‌కే చిట్‌ఫండ్స్ ఘరానా మోసం

## రూ. రెండు కోట్ల వరకు బాధితులకు కుచ్చుటోపీ

## యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పరిగి డిఎస్పీకి బాధితుల ఫిర్యాదు




డిఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

**పరిగి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎస్‌ఎల్‌ఎన్‌కే చిట్ఫండ్ సంస్థ బాధితులకు రెండు కోట్ల వరకు టోపీ వేసి బోర్డు తిప్పేశారు.. సంస్థ ను నమ్మి చిట్టీలు వేసి జమ చేసుకున్న నగదును సంస్థ ఇవ్వకుండా బోర్డు తిప్పేసారని బాధితులు సోమవారం డిఎస్పీ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణ కేంద్రంలో ఎస్ఎల్ఎన్ కే చిట్ ఫండ్ లక్షల రూపాయలు కట్టించుకొని, చిట్టి డబ్బులు, చిట్టిని పొందిన కస్టమర్ డబ్బులు మళ్లీ ఇవ్వకుండా చేతులు ఎత్తేసి, పక్కా పథకం ప్రకారం మోసం చేశారని బాధితులు వాపోయారు. సుమారు 2 కోట్ల రూపాయలు డబ్బులు సంస్థ యాజ మాన్యం స్కాం చేసి, బాధితులుకు సరైన సమాధానం చెప్పకుండా పరారవు తున్నారని, కిరాయికి ఉంటున్న ఆఫీస్ బిల్డింగ్ యజమానితో చిట్టి వేయించి, జమ డబ్బులను, అద్దె కూడా ఇవ్వట్లేదని, అడిగితే బెదరిస్తున్నారని బిల్డింగ్ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. జమ కట్టిన వ్యక్తుల ఆధార్ సపోర్ట్ తీసుకుని, కస్టమర్కు తెలియకుండా, రెవెన్యూ లా బ్లాక్‌లో పెట్టించి డబ్బులు వసూలు చేయించిన వైనం, పక్కా పథకంతో బ్లాక్‌మెయిల్‌కు తెగపడిన యాజమాన్యం, బాధితులకు ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవ్వడంతో బాధితులు చేసేదేమీ లేక చిట్‌ఫండ్ యజమాని కౌకుంట్ల అంతారం దేవేందర్‌గౌడ్‌పై చర్యలు తీసుకోవాలని డిఎస్పి శ్రీనివాస్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు.

# మోహన్‌బాబు కేసులో చట్టపరంగా వ్యవహరిస్తాం

## 24 తరువాత నోటీసులకు స్పందించకుంటే అరెస్టు చేస్తాం: రాచకొండ కొత్వాల్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** జర్నలిస్టుపై దాడిచేసిన కేసులో నిందితుడిగా వున్న సినీనటుడు మోహన్‌బాబుపై నమోదైన కేసులో చట్టపరంగానే వ్యవహరిస్తామని రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్ బాబు తెలిపారు. ప్రక్రియ అంతా చట్టపరంగా జరుగుతోందన్నారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మోహన్‌బాబు కుటుంబంలో ఇప్పటివరకు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, మరికొన్ని ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకముందే మరొకసారి వచ్చి పూర్తి వివరాలు చెబుతానని మోహన్‌బాబు చెప్పారని వెల్లడించారు. విచారణ పారదర్శకంగా జరుగుతోందన్నారు. మోహన్‌బాబును విచారించే విషయంలో మెడికల్ సర్టిఫికేట్ తీసుకోవాల్సి వుందని, దీనిపై ఆయనకు నోటీసులు ఇచ్చామని కమిషనర్ తెలిపారు. పోలీసు నోటీసులకు స్పందనగా తనకు ఈ నెల 24వ తేదీ వరకు సమయం కావాలని మోహన్‌బాబు అడిగారని, కోర్టు కూడా అంత వరకు గడువు ఇచ్చిందని, న్యాయస్థానం ఆదేశాలను తాము గౌరవిస్తామని కమిషనర్ వెల్లడించారు. గాయపడ్డ జర్నలిస్టును ఆయన సానుభూతితో పరామర్శించి వుండవచ్చని, నమోదైన కేసులో తాము చట్ట ప్రకారమే ముందుకు వెళతామని ఆయన తెలిపారు. కోర్టు గడువులోగా మరోసారి మోహన్ బాబుకు నోటీసు ఇస్తామని, దీనిపై కోర్టును అడుగుతామని, కోర్టు ఇచ్చే సూచనలను బట్టి ముందుకు వెళతామని ఆయన తెలిపారు. ఇక మోహన్ బాబు వద్ద వున్న తుపాకులకు రాచకొండ పరిధిలో లైసెన్స్‌లు లేవని కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వుంటుందని హెచ్చరించామని కమిషనర్ తెలిపారు. ఈ నెల 24వ తేదీ తరువాత తాము ఇచ్చే నోటీసులకు మోహన్ బాబు స్పందించక పోతే కచ్చితంగా అరెస్టు చేస్తామని కమిషనర్ తెలిపారు.

# పాలస్తీనా బ్యాగ్‌తో పార్లమెంట్‌లో ఎంపి ప్రియాంకగాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటుకు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా సోమవారంప్రత్యేక ఆకర్షణతో కనిపించారు. పాలసీనా అని రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంటుకు వచ్చారు. పాలస్తీనా సంఘీభావానికి చిహ్నంగా భావించే పుచ్చకాయ, శాంతిచిహ్నాలు వంటివి




ఈ బ్యాగ్‌పై ఉన్నాయి. ప్రియాంక గాంధీ పార్లమెంటు ఆవరణలోగల ఈ బ్యాగ్‌తో దిగిన ఫోటోను కాంగ్రెస్ ప్రతినిధి షామా మహ్మద్ సోషల్‌మీడియాలో షేర్ చేసారు. ప్రియాంక గాంధీ తీసుకెళ్లిన ప్రత్యేక బ్యాగ్ పాలస్తీనాకు ఆమె మద్దతు సంఘీభావాన్ని చూపుతోం దని కరుణ, న్యాయం, మానవత్వం పట్ల నిబద్ధతకు సంజ్ఞ అని అన్నారు. జెనీవా ఒప్పందాన్ని ఎవరూ ఉల్లం ఘించలేదని ఆమె స్పష్టం చేసారని ఆ పోస్టులో తెలి పారు. గత యేడాది అక్టోబ రులో యుద్ధం ప్రారంభం అయినప్పటి నుంచి పాలస్తీనాలోని గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలకు వ్యతిరేకంగా ప్రియాంక గాంధీ గళమెత్తారు. ఇజ్రాయెల్‌ప్రభుత్వం గాజాలో జాతి హత్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీరును కూడా ఆమె నిందించారు. గతవారం ఢిల్లీలోని పాలస్తీనా రాయబార కార్యాలయం ఛార్జ్‌డి అఫైర్స్ అబేద్ ఎల్రాజెగ్ అబు జాజర్‌ను కూడా ఆమె కలిసారు. అయితే ప్రియాంక పాలస్తీనా బ్యాగ్‌తో కనిపించడంపై బిజెపి స్పందించింది. ఆ పార్టీ నాయకుడు సంబిత్‌పాత్ర మాట్లాడుతూ గాంధీ కుటుంబం ఎప్పుడూ బుజ్జగింపుల సంచిన మోస్తుందని, ఎన్నికల్లో వారి ఓటమికి బుజ్జగింపుల సంచే కారణం అని పాత్రా ఎద్దేవాచేసారు. మరో బిజెపి ఎంపి గులాంఆలీ ఖతానా కూడా స్పందించారు. వార్తల్లో నిలిచేందుకు కొందరు ఇలాంటి పనులుచేస్తారని ఎన్నికల్లోప్రజలు తిరస్కరించినపుడు వారు అలాంటి ఆకర్షణీయ చర్యలను ఆశ్రయిస్తారని వ్యాఖ్యానించారు.

## అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా

# తప్పుడు సమాచారం

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ ప్రివిలేజ్ మోషన్

## హరీశ్‌రావు స్పీకర్‌ను కలిసి లేఖ అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను హరీశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సోమవారం ఆయన ఛాంబర్‌లో కలిసి కోరారు. రాష్ట్ర అప్పులపై శాసన సభను, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్‌బీఐ తన నివేదికలో స్పష్టం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్ల అప్పులు ఉన్నాయంటూ తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు.అందుకే సభాహక్కుల నోటీసు ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని ఇటీవల “హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్” పేరిట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక నిరూపించిందని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. 2014 -15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని తెలిపారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారని తెలిపారు. కావున తెలంగాణ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని తమ పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ, జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా
CTN. NIT No.EE(R&B)/SRD/PA to EE/DB/T1/17/2024-25/964, తేది: 13.12.2024.
క్ర.సం.1, పని పేరు: (A) సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, డివిజన్ (R&B)కు చెందిన (07) సం.ల పనుల వార్షిక నిర్వహణ. అంచనా మొత్తం రూ.లక్షలలో: 30.99, పై పనికి బిడ్ దాఖలు ముగింపు తేది: 21.12.2024. సంబంధిత (R&B) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యొక్క పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా, సెల్ నం.9440818095/7032303377. తదుపరి వివరాలు @ ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ @www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), జిల్లా R&B అధికారి, సంగారెడ్డి జిల్లా
DIPR.No.7936-PP/CL/Advt/1/2024-25, తేది: 16.12.2024

వార్త

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది, వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.

-ఫ్రాంక్లిన్

# తెలుగును నిర్లక్ష్యం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. తెలుగు ప్రజల ప్రతినిధులమని, గొప్పలు చెప్పుకుంటున్న నేతలు మరొకపక్క తెలుగు భాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఎక్కడో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తెలుగుభాషను గుర్తించి ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లునాలుగేళ్ల క్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలా చేయడంవెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలున్నా తెలుగు భాషకు అలాగుర్తింపు ఇవ్వడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామమే.దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఎంతోమంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగుభాష ప్రాముఖ్యత, మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండోస్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకుంది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడోస్థానంలో ఉండేది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠీ భాష దగ్గించుకున్నది. 2001లో 6.99 శాతం ఉన్న మరాఠీ భాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగింది. ఫలితంగా తెలుగు నాలుగో స్థానానికి చేరుకుంది. ఇక ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతుండడం ఆవేదన కలిగిస్తున్నది. తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలుగు రాష్ట్రాల్లో తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అది వాస్తవమే. అభివృద్ధివైపు పురుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవాల్సిందే. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రస్థానం ఇవ్వడం నిజంగా క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ప్రభుత్వాలు కూడా ఇంగ్లీషు భాషను ప్రోత్సహిస్తున్నాయి. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషీగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. అలాని తెలుగును ప్రోత్సహించేందుకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. మనస్ఫూర్తిగా చేస్తున్నారా అనేదే ప్రశ్న. ఎన్నో చట్టాలు చేశారు. తెలుగు భాష అమలుకు ఎన్నో నిబంధనలను విధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారంకట్టబెట్టలేదు. అప్పటికీ రాష్ట్రస్థాయి కార్యాలయాల్లోనే కాదు జిల్లాస్థాయిలోనూ, మండల స్థాయిలోనూ ఉత్తరప్రత్యుత్తరాలు ఆంగ్లంలోనే జరుగుతున్నాయి. పట్టించుకునేవారే లేరు. వాస్తవంగా తెలుగు భాషకు ఎంతో సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీ.పూ.నాటికే తెలుగుభాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. క్రీ.పూ 200 సంవత్సరాల నుంచి తెలుగు ఉనికిని చాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి. ఏ కోణంలో చూసినా తెలుగు భాషకు రెండువేలకుపైగా చరిత్ర ఉన్నట్లు వెల్లడవుతున్నది. భారతదేశం నుంచి అరబ్‌లు, అఫ్ఘాన్‌లు, ఫ్రెంచ్, డచ్, బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంపద విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. తెలుగుభాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని పాలకులు చెప్పున్న మాటలకు వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాలకు పొంతన లేకుండాపోతున్నది.ప్రపంచ తెలుగు మహాసభలు కూడా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాయి. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతం ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు. ఇటు అభివృద్ధి పైన, అటు శాంతి భద్రతలపైన ఈ ప్రభావం పడుతున్నది. పోలీసు స్టేషన్‌లో నమోదు అవుతున్న కేసుల్లో, న్యాయస్థానాల్లో వాదనలు, ప్రతివాదనలు చివరకు తీర్పులు కూడా ఆంగ్లంలోనే ఉండడంతో అది బాధితులకు అర్థం కాక ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో తెలుగు రాష్ట్రాల్లో ఇంగ్లీషు వాడడం వల్ల ఎన్నో వైఫల్యాలు జరుగుతున్నా యి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమ లుకు చిత్తశుద్ధితో కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసిన వారవుతారు. సదస్సులు, ప్రపంచ మహాసభ లంటూ పెద్దఎత్తున కార్యక్రమాలు చేయడం కాదు తెలుగు అమలుకు పాలకులు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్‌గ్లాస్గో

మనకు ఉన్న సంపదతో సంతృప్తి పడటం ఉత్తమం. మనకి ఉన్న జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం.



సర్వేపల్లి రాధాకృష్ణన్

# భూసేకరణ ఎందుకు వివాదంగా మారుతోంది?

**పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తితో, శాంతి, సుస్థిరతలతో కూడిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పరిశ్రమల, ప్రాజెక్టుల స్థాపనకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి రాజకీయాల కతీతంగా అధికార, విపక్షమనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీలు చేయూతనివ్వడంతో పాటు ఓ ఎకరా రెండెకరాల భూమిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న దళిత,గిరిజన రైతులకు సమగ్రమైన నష్టపరిహార ప్యాకేజీని అందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి కోసం భూమితో వారికుండే పేగు బంధాన్ని త్యాగం చేసేలా ప్రోత్సహిస్తూ రాష్ట్ర పురోభివృద్ధికి ఊపిరులూదుతాయో లేదో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి వుంది.**



డాక్టర్ నీలం సంపత్

ప్రజల సంక్షేమం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేసే భూసేకరణ ఎందుకు వివాదంగా మారుతోంది ?ప్రజాస్వామ్య ప్రభుత్వాలు విశాలమైన ప్రజల హితం కోసం అనేక అభివృద్ధి పథకాల అమలులో భాగంగా విద్యా, వైద్య పారిశ్రామిక, వైజ్ఞానిక, పరిశోధనా సంస్థల స్థాపన కోసం, వివిధ రకాల నీటి పారుదల ప్రాజెక్టుల రహదారుల నిర్మాణం, విస్తరణ కోసం పెద్ద మొత్తంలో భూసేకరణకు పూనుకోవడం బహిరంగ రహస్యమే. ఇలాంటి అనేక రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా అనువైన భూములు ప్రభుత్వం దగ్గర అందుబాటులో వుంటే నామమాత్రపు ధరలకే సదరు సంస్థల యాజమాన్యాలకు సమకూర్చుతూ వస్తుండడం ప్రభుత్వ విధానాల్లో భాగమే. ఒక వేళ ప్రభుత్వం దగ్గర అలాంటి భూములు అందుబాటులో లేనప్పుడు అనివార్యంగా భూసేకరణ పర్యావరణ పరిరక్షణ సంబంధిత చట్టాల నియమాలకు లోబడి ప్రజల దగ్గరనుండి వారికి సముచితమైన ధరను చెల్లించి కొనుగోలు చేయడం ఓ ఆనవాయితీగాకొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే.ఈ ప్రక్రియ కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరిగింది కాదు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఈ విధానమే కొనసాగుతున్న వైనం లోకవిదితమే. భూసేకరణ జరిగే ప్రాంతాలలో పరిశ్రమల మూలాన వందల, వేలసంఖ్యలో ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరిగి తద్వార ఆ ప్రాంత పురోభివృద్ధి జరిగే అవకాశాలు పెరుగుతాయనేది నిర్వివాదాంశమే. ఐతే సదరు అభివృద్ధి అనే నాణేనికి మరోవైపుగా ఒకవేళ సదరు పారిశ్రామిక సంస్థల ద్వారా సృష్టించబడే కాలుష్యంమూలంగా ప్రజల ఆరోగ్యానికి ప్రమాదమేర్పడే పరిస్థితులున్నప్పుడు పర్యావరణ పరిరక్షణ చట్ట నిబంధనలకు అనుగుణంగా ఆ ప్రాంతంలో సదరు పరిశ్రమ స్థాపన పట్ల ఆ ప్రాంత ప్రజల అభిప్రాయసేకరణ జరపాల్సిందే. కాలుష్య కారక ఫ్యాక్టరీల స్థాపనను వ్యతిరేకిస్తున్న ప్రజలు ప్రభుత్వం చేత నిర్వహించబడే సదరు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలకు హాజరై ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియ జేసే వెసులుబాటును చట్టమే కల్పిస్తోంది. మధ్య తరహా, భారీ నీటి పారుదల ప్రాజెక్టులనిర్మాణ సందర్భాలలోనూ ముంపు గ్రామాల ప్రజల భూముల సమస్య, వారికి సముచిత పరిహారంతోపునరావాస ప్యాకేజీలను ప్రకటించడం ప్రభుత్వాలు అనివార్యంగా చేయాల్సిందే. ఒకవేళ సదరు ప్యాకేజీలు సంతృప్తికరంగా లేనప్పుడు బాధితులు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేయడం ద్వారా ఆశించిన ప్రయోజనాలను పొందనప్పుడు న్యాయ స్థానాలను ఆశ్రయించడం పరిపాటిగా కొనసాగుతోంది. ప్రజాభిప్రాయ సేకరణ గతంలో అనేక సార్లు జరిగింది! గత ప్రభుత్వ పరిభాషలో చెప్పాలంటే 2014లో స్వతంత్ర తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించబడి స్వయం పాలనలో బంగారు తెలంగాణగా రూపాంతరం చెందే క్రమంలో తొమ్మిదన్నర సంవత్సరాల ఆ ప్రభుత్వ పాలనలో కాళేశ్వరం లాంటి ఎత్తిపోతల ప్రాజెక్ట్ తోపాటు, కొండ పోచమ్మ, మల్లన్నసాగర్ లాంటి రిజర్వాయర్ల నిర్మాణంలో వందల, వేల సంఖ్యలో చిన్న, చిన్న రైతుల భూమిని విశాలమైన ప్రజలహితం కోసం ప్రభుత్వం సేకరించినప్పుడు కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. అంతటితో ఆగకుండా హైదరాబాద్ నగరాన్ని ఔషధనగరిగా మార్చడం కోసం వేలాది ఎకరాల భూములను ఫార్మా పరిశ్రమకు ధారాదత్తం చేయడంతో పాటు సదరు పరిశ్రమను ప్రపంచ స్థాయి పరిశ్రమగా అబివృద్ధి చేస్తున్నారంటూ ఓ ఫార్మాపరిశ్రమ అధినేతను రాజ్యసభ సభ్యుడిగా, తిరుమల తిరుపతి దేవస్థాన సభ్యుడిగా నియమించి గౌరవించడం గమనార్హం. ఇవి కాకుండా ఉమ్మడి కరీంనగర్,



నల్గొండ, మహబూబ్ నగర్,రంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇథనాల్ ఫ్యాక్టరీల స్థాపనను వ్యతిరేకిస్తున్న ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ వ్యతిరేకతను విస్పష్టంగా తెలియ జేసిన ఘటనలు అనేకం. నిన్న గాక మొన్న నల్లమల అడవుల్లో దేశ రక్షణ శాఖ రాడార్ కేంద్రాన్ని స్థాపించబోయే క్రమంలో వేల సంఖ్యలో వృక్ష సంపద విధ్వంసానికి గురై పర్యావరణానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తోందనే భావనతో పర్యావరణ పరిరక్షణ ఉద్యమ కారులు, హక్కుల కార్యకర్తలు సైతం ప్రజాభిప్రాయ సేకరణలో పాలుపంచుకుని తమ నిరసనను తెలియ జేశారు. నిజానికి వామపక్ష తీవ్రవాద ప్రాబల్యం అధికంగా ఉన్న ప్రాంతాల లోనూ పౌర హక్కుల ఉద్యమకారులు ప్రజల పక్షాన నిలబడి నిరసనను తెలియ జేయడమే కాకుండ నష్టపోతున్న రైతులకు మరింత ఆకర్షణీయమైన పరిహారం చెల్లించాల్సిందేనని, అదే విధంగా పునరావాస ప్యాకేజీలో భాగంగా వారికి మరోచోట భూములను కొని ఇవ్వాల్సిందేనంటూ డిమాండ్ చేసిన సంఘటనలు అనేకం. ఐతే నిరసనల సందర్భంగా నల్ల బ్యాడ్జీలను ధరించడం, ఆమరణ లేదా రిలే నిరాహారదీక్ష లను చేపట్టడం ప్రజాస్వామ్యంలో ఓ స్థిరమైన సాంప్రదాయమే. నిర్మల్‌జిల్లా దిలావర్ పూర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీ స్థాపనను వ్యతిరేకిస్తూ జిల్లాస్థాయి మహిళా అధికారిని ఆరు గంటల పాటు దిగ్బంధించి తమ నిరసనను తెలియ జేయడం జరిగింది. పొరుగున వున్న తెలుగు రాష్ట్రంలో ఆ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రైతులు సుదీర్ఘకాలం పాటు కొనసాగించిన నిరసనోద్యమమే దీనికి సజీవ ఉదాహరణగా అభివర్ణించక తప్పదు. సహజంగా భూమికీ,దాని యజమానులకూ మధ్య పేగు బంధాన్ని మించిన ఓ అనిర్వచనీయమైన అనుబంధం వుంటుందనే సత్యం అందరికీ తెలిసినదే.ఏ కారణాల చేతనైనా ప్రభుత్వం తమ భూములను తమ నుండి తీసుకోవడానికి ప్రయత్నిస్తే సహజంగా రైతులు దాన్ని వ్యతిరేకిస్తారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ జరపడం తన చట్టబద్ధమైన బాధ్యతగా భావిస్తుంది.ఈ క్రమంలోనే లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం జరపడానికి ప్రయత్నించిన జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ముఖ్య భూసేకరణ అధికారుల బృందాన్ని భూ యజమానులు అడ్డుకోవడంతోపాటు వారి అధికారిక వాహనాలపై దాడిచేసిన వైనాన్ని ప్రజలు గమనించిన వైనం బహిరంగ రహస్యమే. భూసేకరణ కోసం భూమిని కోల్పోతున్నామనే ఆవేదనతో, ఆక్రోశంతో దళిత,గిరిజన రైతులు తెలిపిన నిరసన మాత్రమేనని,నిజానికి ఆ సమయంలో ఆ ప్రాంతానికి వచ్చిన అధికారులను తిరిగి పంపించేస్తామని రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు చేసిన బహిరంగ ప్రకటన భూసేకరణ సమస్యను మరింత జటిలం చేస్తోంది. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికోసం అహోరాత్రులు శ్రమిస్తున్న జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ప్రభుత్వ అధికారులపై రాష్ట్రంలో, దేశంలో, ఎక్కడా, ఎప్పుడూ జరగని విధంగా ఎంతో పాశవికంగా భౌతిక దాడులకు పాల్పడిన వ్యక్తుల చర్యలను రాష్ట్ర ప్రభుత్వ అధికారుల కార్యవర్గం తీవ్రంగా ఖండించడం గమనార్హం. నిజానికి విపక్ష పార్టీలు సైతం తాము అధికారంలో వున్నప్పుడు చేసిన వేలాది ఎకరాల భూసేకరణ ప్రక్రియను ఒసారి గుర్తు తెచ్చుకోవడంతోపాటు తిరిగి తాము మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూసేకరణలో ఇలాంటి సమస్యలను ఎదుర్కోక తప్పదనే సత్యాన్ని గుర్తుంచుకోకతప్పదు. ఈ నేపథ్యంలో అధికార,విపక్ష పార్టీల లక్ష్యం దళిత, గిరిజన రైతుల సంక్షేమమే ఐనప్పుడు చట్టసభల్లో సమగ్ర చర్చల ద్వారా ఇలాంటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలే తప్ప భూసేకరణను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోరాదు. భూసేకరణలో భాగంగా భూములను కోల్పోబోతున్న రైతులను రెచ్చ గొట్టడం ద్వారా ప్రభుత్వ అధికారులపై భౌతిక దాడులకు, హింసకు ప్రోత్సహిస్తూ శాంతి భద్రతల సమస్యను సృష్టించడం అభిలషణీయం కాదనే బుద్ధిజీవుల అభిప్రాయం తో ఏకీభవించక తప్పదు.పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తి తో,శాంతి,సుస్థిరతలతో కూడిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పరిశ్రమల,ప్రాజెక్టుల స్థాపనకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను విజయవంతం చేయడానికి రాజకీయాల కతీతంగా అధికార, విపక్షమనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీలు చేయూతనివ్వడంతో పాటు ఓ ఎకరా రెండెకరాల భూమిపై ఆధార పడి జీవనాన్ని కొనసాగిస్తున్న దళిత, గిరిజన రైతుల కు సమగ్రమైన నష్ట పరిహార ప్యాకేజీని అందించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి కోసం భూమితో వారికుండే పేగు బంధాన్ని త్యాగం చేసేలా ప్రోత్సహిస్తూ రాష్ట్ర పురోభివృద్ధికి ఊపిరులూదుతాయో లేదో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి వుంది. ●

# రాజకీయ వారసత్వానికి చరమగీతం ఎప్పుడు?

బుగ్గన మధుసూదనరెడ్డి

రాజకీయ వారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా మన ప్రజలంతా ఉద్యమించాలి! ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే కొంతమంది నాయకులకు, పాలకులకు పుణ్యకాలం కాస్త గడిచిపోతుంది. ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది?తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పి కొట్టాలి.అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే అలా వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి,నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు. అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టుపట్టిపోయింది. ఉదాహరణకు కేంద్ర ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం, జవహర్ లాల్ నెహ్రూ మొదలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ వరకు కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతవాణి ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం.వాటి నుంచి నేటి వరకు ప్రజలు బయటపడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఓ దౌర్భాగ్యస్థితిగా, ఓ దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా మన ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడక పోతే మాత్రం మనమంతా వెసలుబాటుతనానికి గురై ముమ్ముందు భారీమూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకమైన మనమందరం ఈనిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా చైతన్యమవ్వాలి. లేకపోతే పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందలా తయారుఅవుతుంది అనడంలో ఏసందేహంలేదు. ఏదిఏమైన సుదీర్ఘ కాలంగా మన భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని, రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థకంగా మారిపోవడం తథ్యం. ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకేత్రాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా తగలకుండా ప్రతిఘటించాలి. అందుకు చెయ్యి చెయ్యికలిపి ఈవారసత్వ రాజకీయాలను తరిమి కొట్టి కనీసం నామరూపాలు కూడా లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అందరి భుజస్కంధాలపై ఎంతైనా వుంది. అప్పుడే ముందు తరాల ప్రజలకు మంచి భవిష్యత్‌ను ఇచ్చినవారమవుతాం. ●

# ప్రజావాక్కు



## మోసం చేస్తున్నది ఎవరు?

గతంలో మూడు చట్టాలనుతెచ్చిన బిజెపిరైతులను నానా బాధలు పెట్టింది.రైతుల పట్ల మొండివైఖరిని ప్రదర్శించింది. ముప్పుతిప్పలు పెట్టింది. ఇక తప్పనిసరి పరిస్థితులలో మూడు చట్టాలను రద్దు చేసింది. ఆ సమయంలో రైతులకి ఎన్నో హామీలను ఇచ్చింది. అయితే ఆ హామీలు ఇంతవరకు నెరవేర్చలేదు. ఇప్పుడు రైతులు మరోసారి ఆందోళన బాటపట్టారు. తమ డిమాండ్ల సాధన కోసం అయినా ప్రభుత్వం వారిపై కనికరం చూపడం లేదు. టియర్ గ్యాస్, లాఠీచార్జీ చేయిస్తూ గతంలోలానే ప్రవర్తిస్తోంది. రైతాంగాన్ని విమర్శించాలని చూస్తోంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## కార్యాచరణకు నోచుకోని ప్రతిపాదనలు

దేశ రాజధానిఢిల్లీలో వాయు కాలుష్యం పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది.దానితో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వివరాల ప్రకారం, ఢిల్లీలోని 38 మానిటరింగ్ స్టేషన్లలో తొమ్మిదిలో ఏక్యూఐస్థాయిలు తీవ్రమైన స్థాయిలో ఉన్నాయి. పొలాల్ని శుభ్రం చెయ్యడానికి వారి ముందున్న సులభమైన, చౌకైన మార్గం గడ్డిని తగలబెట్టడమే. గడ్డిని తగలబెట్టకుండా ఆపేందుకు రైతులకు ఆర్థికపరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలని, యంత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాలు రకరకాల ప్రతిపాదనలు తెరపైకి తెచ్చాయి. అయితే ఇవేమీ కార్యాచరణకు నోచుకోలేదు.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

## రైలు ప్రమాదాలను నివారించాలి

**భారత** దేశంలో మానవ వాణిజ్యానికి సంబంధించిన రవాణా రైలుద్వారానే జరుగుతుంది. ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో ఎక్కువగా ప్రాణ ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిరంతరంపర్యవేక్షిస్తూ అక్కడక్కడా మరమ్మతులు చేస్తూ ముందుకు పోవాలని కోరుతూ గతంలో జరిగిన ప్రమాదాల్లాంటివి పునరావృతం కాకుండా చూడాలి. రైలు ప్రమాదాల నివారణకు ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితాలు మాత్రం దక్కడం లేదు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి.

-ఎమ్. సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## ఆలోచించి విమర్శలు చేయాలి

**మహారాష్ట్రలో** కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఎంవివి ఓటమికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యులంటూ కొందరుఅంటున్నారు.ఈఓటమితో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిక్కులు పెనుమార్పులు సంభవించటం అనివార్యమనే వారే అంటున్నారు. ఇలా అనటం వీరికి కొత్తేమీకాదు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో ఓటమి చెందినా తెలంగాణ ముఖ్యమంత్రిని ఆయన ఆరుగ్యారంటీలను విమర్శించడం మామూలే. నిజానికి ఎక్కడో మహారాష్ట్రలో కాంగ్రెస్‌పార్టీ ఓడిపోతే అందుకు ముఖ్యమంత్రిబాధ్యులెలా అవుతారు? ఆలోచించి విమర్శలు చేయాలి.

-మిథునం, హైదరాబాద్

## అసూయ ద్వేషాలు

**కార్యాలయాలు,** ఖార్కానాలు, వ్యాపార సంస్థల వంటి పని ప్రదేశాలలో బాగాకష్టపడుతూ పేరు తెచ్చుకుంటున్న ఉద్యోగిపై సహోద్యోగులు కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ ఆ ఉద్యోగికి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నిస్తుంటారు. రావలసిన ప్రమోషన్‌తోపాటు చేస్తున్న ఉద్యోగాన్నీ పోగొట్టుకునే పరిస్థితులు కల్పిస్తుంటారు. అలానే విద్యాలయాల్లోను ఇలాంటి ప్రబుద్ధుల కారణంగా తెలివైన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతుంటారు. ఇక వర్తమాన రాజకీయాలు ఇలానే ఉన్నాయి. ఈ రంగంలో పనిచేస్తున్నవారు ముఖ్యంగా అధికారంలో ఉన్నవారు ఎదుర్కొనే కష్టాలు అన్నీఇన్నీ కావు. అడుగడుగునా అన్నీ పరీక్షలు ఎదురవుతుంటాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంతా కల్తీమయం


**నేడు** ఏది చూసినా కల్తీమయమే. శీతల పానీయాలు, పచ్చళ్లు, పాలు, నీళ్లు,నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, ఆహార పదార్థాలు, అన్నిటిలోను కల్తీయే. ముఖ్యంగా మనం తినే వివిధ పదార్థాలలో కల్తీ బాగా జరుగుతుంది. అధిక లాభాలకు ఆశపడి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు, నాసిరకం వస్తువులు కలిపి కొందరు వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. కొన్నిచోట్ల తక్కువ ధరకే టిఫిన్లు, ఆహారం లభిస్తుండడంతో వాటిని తిని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కొన్ని పేరున్న హోటళ్లు, రెస్టారెంట్‌లు సైతం ఆహారం కల్తీ చేస్తుండడం శోచనీయం. కాబట్టి ప్రజలు కల్తీ బారినపడకుండా జాగురూకతతో ఉండాలి. కల్తీ జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

# విద్యార్థులకు ఆరోగ్య హక్కు చట్టం అవసరం

కైలసాని శివప్రసాద్

మానవ మనుగడకు, అభివృద్ధికి విద్య అత్యంత ప్రధానమైనది. సమాజాభివృద్ధికి అంతటి ప్రాధాన్యమైన విద్య నేడు అంగట్లో సరకుగా మారిందని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు చేరుకుని కార్పొరేట్ విద్యావ్యవస్థ పట్టణస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు విస్తరించడమే దానికి ప్రధాన కారణం. ఈ పరిణామం నవ సమాజ నిర్మాణానికి పెద్ద అవరోధంగా మారింది. 2019 నుంచి 2024 వరకు గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు మౌలికవసతులు కల్పించడంతో పాటూ విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకువస్తున్నట్లు కనిపించింది. కానీ సి.బి.యస్.ఇ, ఐ.బి విద్యా విధానాలంటూ బైజూస్ లాంటి కార్పొరేట్ సంస్థను ప్రభుత్వ విద్యావ్యవస్థలో భాగస్వామ్యులు చేయడంతో రాష్ట్రంలో నిర్దిష్ట విద్యా విధానం లేక విద్యావ్యవస్థలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వంలో నెలకొన్న గందరగోళ పరిస్థితులను తొలగించి విద్యావ్యవస్థను గాడిన పెట్టేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సంస్కరణలకు శ్రీకారానికి చుట్టింది.అందులో భాగంగారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45వేల ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్‌లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం నిర్వహించింది. ఈ సమావేశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా కమిటీలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములయ్యారు. భారత దేశంలో ఇటువంటి కార్యక్రమం ఇతర రాష్ట్రాలలో ఇప్పటి వరకు జరిగిన దాఖలాలు లేవు. సుహృద్భావ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉన్న సమస్యలు, అనేక సూచనలు ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సమయంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ బృహత్తర కార్యక్రమ నిర్వహణ ద్వారా రాష్ట్రంలోనిప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు, అవసరాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పరిష్కరించి తద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసే పరిస్థితి ఏర్పడింది. కనుక ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా ఇదే స్ఫూర్తితో ప్రతి రెండు లేదా మూడు నెలలకు ఒక పర్యాయం రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థి హాజరు, మార్కులు, నడవడిక తెలిపే ప్రోగ్రెస్‌కార్డులు ఇస్తూ పేరెంట్ టీచర్ మీటింగ్ జరిపేటట్లు అధికారికంగా ప్రభుత్వం చర్యలు చేపడితేనే విద్యావ్యస్థలోని లోపాలు అధిగమించి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేసే అవకాశం ఉంటుందని కచ్చితంగా చెప్పవచ్చు. ఇదేవిధంగా పాఠశాలలకు అవసరమైన చిన్నపాటి మౌలిక వసతుల కొరకు కూడా ప్రభుత్వం నుండి ఎదురు




చూడకుండా పూర్వపు విద్యార్థులు, యన్.ఆర్.ఐలు, స్థానికంగా బలమైన ఆర్థిక నేపథ్యమున్న దాతలనుండి స్వీకరించే విధంగా ప్రభుత్వమే బలమైన విధివిధానాలు రూపొందించాలి.ఈ ప్రక్రియలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల విద్యాకమిటీ, పేరంట్స్ కమిటీ, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తే త్వరతగతిన మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. మానసిక వికాసంతో పాటూ శారీరక దృఢత్వాన్ని పాఠశాల స్థాయినుంచి కల్పించేందుకు విద్యతో పాటూ క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన ఆవశ్యకత ప్రస్తుతం ప్రభుత్వంపై అత్యధికంగా ఉంది. అందుకొరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులు కచ్చితంగా క్రీడలలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకుని క్రమం తప్పకుండా ప్రతి ఏడాది నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేటట్లు ప్రభుత్వం అధికారికంగా చర్యలు చేపట్టాలి. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల శాతం పెంచేందుకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి.మధ్యతరగతి ప్రజలలో అధికభాగం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలంటే చిన్నతనంగా భావిస్తున్నారు. పేద,మధ్యతరగతి ప్రజలు ఇరుగు పొరుగును చూసిశక్తికి మించిలక్షలాది రూపాయలు అప్పులు చేసుకుంటూ తమపిల్లలను కార్పొరేట్ పాఠశాలలో చదివించుకునేందుకు స్వగ్రామాలను సైతం విడిచి పెట్టి సుదూర ప్రాంతాలకుపోయి అష్టకష్టాలు అనుభవిస్తున్నారు.తమపిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకుపేద, మధ్యతరగతి ప్రజలు అనుభవిస్తున్న దుర్భరపరిస్థితి నుండి బయటపడవేసి వారిలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ఉన్నఆత్మనూన్యత తొలగించవలసిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వానిదే. అందులో భాగంగా మొదట ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలు, స్థానికసంస్థలకు ఎన్నికైన వారి పిల్లలు కచ్చితంగా ప్రభుత్వపాఠశాలల్లో చదివించేటట్లు చర్యలు తీసుకోవాలి. కాలక్రమేణా దిగువశ్రేణి ఉద్యోగుల పిల్లలు, యన్.జి.ఓల పిల్లలు, గెజిటెడ్ అధికారుల పిల్లలు కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేటట్లు ప్రభుత్వం అధికారికంగా చర్యలు చేపట్టాలి. అప్పుడే పేద,మధ్యతరగతి ప్రజలలో ప్రభుత్వ విద్యావ్యవస్థ పైవిశ్వసనీయత పెరుగుతుంది.తద్వారా అన్నివర్గాల ప్రజలు మునుపటివలేప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి చూపే అవకాశంఉంది. అదేసమయంలో ప్రైవేటు పాఠశాలల ఏర్పాటు నియమ నిబంధనల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవరించాలి. ప్రైవేటుపాఠశాలలకు ఇబ్బడిముబ్బడిగా అనుమతులు ఇవ్వకుండా సంబంధిత ప్రాంతాలలో పాఠశాల స్థాయి విద్యనుఅభ్యసించే విధ్యార్థుల సంఖ్యపరిసర ప్రాంతాలలో అప్పటికే ఉన్న పాఠశాలల సంఖ్యను బట్టి నూతన ప్రైవేటు పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరుచేయాలి.విద్య అనేది బాలల ప్రాథమిక హక్కు. విద్యాహక్కు చట్టం వలే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కొరకు ఆరోగ్య హక్కు చట్టం తెచ్చి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అన్నింటిలో క్రమం తప్పకుండా ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. ఆ పరీక్షలలో విద్యార్థులకు ఏవైనా అనారోగ్య సమస్యలు కనిపిస్తే అందుకు తగ్గట్టుగా సంబంధిత విద్యార్థికి ప్రభుత్వమే ఖర్చుకువెనుకడుగు వేయకుండా ఉచితంగా వైద్యంచేయించడం, ఉచితంగా మందులు ఇవ్వడం వంటివిచేయాలి. నేటి బాలలే రేపటిపౌరులు. ●

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శ్రీలంక, భారత్ మధ్య 3 కీలక ఒప్పందాలు

## దిస్సనాయకేతో ప్రధాని మోడీ చర్చలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత్ శ్రీలంకలమధ్య రక్షణరంగ సహకార ఒప్పందంతోపాటు ఇంధన ఒప్పందాలు, విద్యుత్గ్రిడ్ కనెక్టివిటీ, భిన్న ఉత్పత్తుల పెట్రోలియం పైప్లైన్ల ఏర్పాటుకు రెండుదేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి. ప్రధాని నరేంద్రమోడీ, శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకేలమధ్య జరిగిన చర్చల్లోనే ఈ నిర్ణయాలు జరిగినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. పెట్టుబడులతోకూడిన ఆర్థికవృద్ధి రెండువైపులా కొనసాగాలని ప్రధానిమోడీ ఆకాంక్షించారు. భారత్ శ్రీలంక ఆర్థిక భాగస్వామ్యం నిరంతరం కొనసాగాలని, భౌతికంగాను, డిజిటల్ సేవల్లోను, విద్యుత్ కనెక్టివిటీవంటివి సహకారంలో మూలస్తంభాలుగా నిలిచాయి. విద్యుత్గ్రిడ్ కనెక్టివిటీ, భిన్న పెట్రోలు ఉత్పత్తుల పైపులైన్ల ఏర్పాటుకు పనులు ప్రారంభం అవుతాయని మోడీ పేర్కొన్నారు. భారత్ శ్రీలంకకు ద్రవరూప సహజవాయువును కూడా సరఫరాచేస్తుందని ఈ గ్యాస్ విద్యుత్ఉత్పత్తి ప్లాంట్లకు వినియోగిస్తారన్నారు. రామేశ్వరంనుంచి తలైమనార్కు రేవు సేవలు కూడా ప్రారంభిస్తామని దీనివల్ల రెండుదేశాలమధ్య కనెక్టివిటీ మరింతపెరుగుతుందన్నారు. మా రక్షణ,భద్రత అవసరాలు అంతర్ మిళితం అయి ఉన్నాయని, అందువల్లనే రక్షణ రంగంలోకూడా ఒక ఒప్పందానికి రానున్నట్లు మోడీ చర్చల్లో వివరించారు. హైడ్రోగ్రఫీపై ఎలాంటి ఒప్పందం ఇప్పటివరకూ చర్చకురాలేదని, మత్స్యకారుల అరెస్టుల అంశాలు కూడా చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు మోడీ వీటినే ప్రధానంగా ప్రస్తావించారని విదేశాంగశాఖ ప్రకటించింది. ఇక మత్స్యకారులపరంగా మానవతా దృక్పథంతో ముందుకువెళ్లాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. ఇక తమిళ సమస్యకు సంబంధించి మోడీ చర్చల్లో ప్రస్తావించారు. శ్రీలంక ప్రభుత్వం తమిళ జనాభా ఆకాంక్షలను నెరవేర్చగలదనే విశ్వసిస్తున్నామని దిస్సనాయకేకు స్పష్టంచేసారు. శ్రీలంకకు ఆపత్సమయంలో భారత్ లైన్స్ఆఫ్క్రెడిట్, గ్రాంట్ మంజూరు కింద సుమారు ఐదు వందలకోట్ల డాలర్లవరకూ సాయం చేసినట్లు గుర్తుచేసారు. శ్రీలంకలోని అన్ని 25 జిల్లాల్లోను మా సహకారం ఉంటుందని, భాగస్వామ్య దేశాల ప్రాధాన్యతలను అనుసరించి మా ప్రాజెక్టులు ఉంటాయని ప్రధాని అన్నారు.

# మహా కేబినెట్పై షిండేసేనలో మొదలైన అలకలు

## పార్టీ పదవులకు రాజీనామా చేసిన ఎమ్మెల్యే భోండేకర్

**ముంబయి, డిసెంబరు 16:** కేబినెట్లో బెర్తులు రాని షిండే శివసేన ఎమ్మెల్యేల్లో అలకలు పెరిగాయి. తొలిసారిగా సేన ఎమ్మెల్యే నరేంద్ర భోండేకర్ తనకు ఉన్న పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేసారు. మహారాష్ట్ర కేబినెట్లో తన పేరు లేకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసారు. భండారాలో మీడియాతో మాట్లాడిన భోండేకర్ తమ పార్టీ అధినేత డిప్యూటీ సిఎం ఏక్నాథ్షిండే తనకు కేబినెట్ బెర్త్ ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేసారు. శివసేన తూర్పు విదర్భ జిల్లాలకు కోఆర్డినేటర్గాను పార్టీ డిప్యూటీ లీడర్గాను ఉన్నారు. భండారా జిల్లా అభివృద్ధికోసం ఆజిల్లాకు ఇన్ఛార్జిమంత్రిగా కూడా పనిచేయాలన్న ఆకాంక్ష తనలో అలాగే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. భండారా నియోజకవర్గంలో పోటీచేసిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థిపై 38వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. మొత్తం మహాయుతిలోని 39 మంది ఎమ్మెల్యేలు ఆదివారం నాటి తొలి కేబినెట్ విస్తరణలో ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. బిజెపి నుంచి 19 మంది మంత్రులుగా ఉంటే షిండే సేన నుంచి 11 మంది, ఎన్సిపీ అజిత్పవార్ వర్గంనుంచి తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేసారు. శివసేనలో తాను కేబినెట్ బెర్త్ ఇస్తామన్న హామీతోనే షిండేవైపునకు వచ్చానని భోండేకర్ చెప్పారు. ఆనాడు సీఎంగా ఉన్న షిండే కూడా హామీ ఇచ్చారని, ఆనాడు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా ఉంటూ ఆయనకు మద్దతిచ్చానన్నారు. గత ప్రభుత్వ విస్తరణలో తన పేరు కూడా కేబినెట్కు ప్రస్తావన వచ్చిందని, తాజాగా తాను జాబితాను సమీక్షిస్తే తన పేరును తొలగించినట్టు తేలిందని, అందుకే తాను మొత్తం అన్ని పార్టీ పదవులనుంచి



వైదొలగుతున్నట్లు చెప్పారు. భండారా జిల్లాకు గార్డియన్ మంత్రిగా ఉంటూ జిల్లాను అభివృద్ధి చేయాలన్నదే తన తపన అని ఇపుడు తాను ఒక సామాన్య పార్టీ కార్యకర్తగా సేవలందిస్తానన్నారు. కొన్నేళ్లుగా భండారా జిల్లాకు బయటి ప్రాంత మంత్రులు గార్డియన్లుగా వస్తున్నారని, దీనివల్ల జిల్లా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. తన రాజీనామాను పార్టీ నాయకులకు పంపించానని, వారి స్పందన కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు.

# విశ్వాస పరీక్ష ఎదుర్కొంటున్న జర్మనీ ఛాన్సలర్ షోల్జ్



**బెర్లిన్, డిసెంబరు 16:** జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జర్ జర్మనీ పార్లమెంటు బుందేల్స్తాగ్లో విశ్వాసపరీక్షను ఎదుర్కొంటున్నారు. యూరోపియన్ యూనియన్లోని అత్యంత కీలక సభ్య దేశం అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా ఉన్న జర్మనీ ఇపుడు అంతర్గత సంక్షోభం ఎదుర్కొంటున్నది. షోల్జ్ ప్రభుత్వంలో మూడు పార్టీలు కలయికతో ప్రభుత్వం ఏర్పాటు చేసారు. సంకీర్ణలోని ఒకపార్టీనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థికమంత్రిని తొలగించడంతోనే వివాదం ప్రారంభం అయింది. జర్మనీలో స్తంభించిన ఆర్థికవ్యవస్థను ఎలా గాడిలోపెట్టాలన్న కార్యాచరణలో విపరీత జాప్యంచేయడంపైనే షోల్జ్ ఆతడిని తలొగించారు. దీనితో ఆ మంత్రి బిజినెస్ సానుకూల పార్టీ సంకీర్ణకూటమినుంచి వైదొలగడంతో ఇపుడు షోల్జ్ విశ్వాసపరీక్షను ఎదుర్కొంటున్నారు. దీనితో ఇపుడు ఇద్దరు మధ్యేవాద అతివాద భాగస్వాములు మాత్రమే షోల్జ్కు మద్దతిస్తున్నారు. విశ్వాసపరీక్షలో ఓడిపోతే వెంటనే 60రోజుల్లోపు ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 23వ తేదీ నిర్వహించాలి. వాస్తవానికి ఏడునెలల కాలపరిమితి ఉన్నప్పటికీ షోల్జ్ పరిస్థితితో ముందే ఎన్నికలకు వస్తోంది. అధికార సోషల్ డెమొక్రాట్లు పార్లమెంటులో 207 స్థానాల్లో ఉన్నారు. మిగిలిన సంకీర్ణ భాగస్వాములు ఎన్విరాన్మెంటలిస్ట్గ్రీన్స్ 117 మందివరకూ ఉన్నారు. వీరు విశ్వాస పరీక్షకు గైర్హాజరు కావాలనినిర్ణయించుకోవడంతో షోల్జ్కు ఓటమి ఖాయం అయిపోయింది. 733 సీట్ల పార్లమెంటులో షోల్జ్ 367 స్థానాల మెజార్టీ సాధించాలి.ఓటమి పాలయితే అధనయక్షుడు ఫ్రాంక్ వాల్టర్ సీన్మీయర్ ఎనినకలను ప్రకటించాలి. జర్మనీకి స్థిరమైన సమర్థవంతమైన ఏకపార్టీ ప్రభుత్వం అవసరమని ఏనిర్ణయం తీసుకోవాలన్నా 21రోజులు తీసుకునే ప్రభుత్వం కాదని అధ్యక్షుడు చెపుతున్నారు. పార్లమెంటు రద్దుచేస్తే ఎన్నికలు 60 రోజుల్లోపు నిర్వహించాలని ఆయన సూచనప్రాయంగా చెప్పారు. ఉపాధికల్పన, పారిశ్రామికరంగం ఆధునీకరణ, పింఛన్ స్థాయిలు స్థిరంగా కొనసాగేటట్లు చూడాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వానిదే. ఉక్రెయిన్లో శాంతిని నెలకొల్పడం కూడా ఒక కీలక బాధ్యత అని ప్రచారం ప్రారంభించారు. వాస్తవానికి జర్మనీ ఉక్రెయిన్కు అతిపెద్ద మిలిటరీ సరఫరా దేశంగా ఉంది. అయితే సుదూరశ్రేణి తారస్ క్షిపణులను సరఫరాకు మాత్రం జర్మనీ అంగీకరించలేదు. దీనివల్ల రష్యాతో యుద్ధం మరింత భీకరంగా తయారవుతుందని అన్నారు. జర్మనీలో విశ్వాసపరీక్షలు అత్యంత అరుదుగా జరుగుతాయి. 8.3కోట్ల జనాభా ఉన్న ప్రజలు ఎప్పుడూ స్థిరమైన ప్రభుత్వాన్ని కోరుకుంటారు. ప్రపంచ యుద్ధం తర్వాత ఆరోసారి ఛాన్సలర్ విశ్వాస పరీక్షకు వస్తున్నారు. 2005 లో అప్పటి ఛాన్సలర్ గెర్హార్డ్ ష్రోడర్ పార్లమెంటును రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు వచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో వామపక్ష ముద్ర ఉన్న ఎంజెల్లా మర్కెల్ ఛాన్సలర్గా వచ్చారు.

# లక్నోలో కుంగిన రహదారి.. 20 అడుగుల భారీ గొయ్యి

## ట్రాఫిక్కు భారీగా అంతరాయం



**లక్నో, డిసెంబరు 16:** రహదారి మధ్యలో కుంగింది. దీంతో 20 అడుగుల లోతైన భారీ గొయ్యి ఏర్పడింది. ఇది చూసి స్థానికులు భయాందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ రోడ్డును మూసివేశారు. దీంతో భారీగా ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. సోమవారం ఉదయం వికాస్నగర్ మెయిన్రోడ్లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముందున్న రోడ్డు కుంగిపోయింది. దీంతో 20 అడుగుల లోతులో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఇది చూసి స్థానికులు భయాందోళన చెందారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డు కుంగడంతో ఏర్పడిన పెద్ద గోతిని పరిశీలించారు. ముందుజాగ్రత్త కోసం అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆ రోడ్డును మూసివేశారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. మరోవైపు ఈ ప్రాంతంలో తరచుగా రోడ్లు కుంగి భారీగా గోతులు ఏర్పడుతున్నాయని స్థానికులు విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు.

# విధినిర్వహణలోని పోలీసులు మొబైల్ఫోన్ల వాడకం బంద్

## హర్యానా డిజిపి ఉత్తర్వులు జారీ



**చండీఘర్, డిసెంబరు 16:** విధినిర్వహణలో ఉన్న సమయంలోనే మొబైల్ ఫోన్లలో తలమునకలవుతున్నారని హర్యానా ప్రభుత్వం పోలీసులకు కొత్త ఆదేశాలు జారీచేసింది. విధులకు వెళ్లే ముందు హర్యానా పోలీస్ కానిస్టేబుళ్లు మొత్తం తమతమ మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కార్యాలయంలో అప్పగించాలని ఆదేశాలు జారీచేసింది. అన్ని పోలీస్ స్టేషన్లలోను, అన్ని పోలీస్ పోస్టుల్లోను, పోలీస్ లైన్లలో కూడా ఈ ఆదేశాలు అమలవుతాయని హర్యానా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు వెలువరించారు. వారి ఇన్ఛార్జి మొబైల్ఫోన్తో మాత్రమే వారు తమ కుటుంబసభ్యులతో మాట్లాడతారని అధికారిక సమాచారం కోసం అయితే పోలీస్ వైర్లెస్ వ్యవస్థ ఉండనే ఉందని పోలీస్ శాఖ వెల్లడించింది. హర్యానా డిజిపి శత్రుజీత్ కూర్ ఈనెల 10వ తేదీ అన్ని జిల్లాల ఎస్పీలకు ఈ సర్క్యులర్లు పంపించారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ డ్యూటీలో ఉన్నపుడు ఎలాంటి మొబైల్ఫోన్లు వాడకూడదని, లా అండ్ఆర్డర్ డ్యూటీ, విఐపి డ్యూటీ, విఐపి డ్యూటీ, వాహనాల తనిఖీ, పిసిఆర్ లైదా రైడర్ డ్యూటీ, దాడులు, రహస్య సమావేశాలు, శిక్షణా తరగతుల్లోకూడా మొబైల్ ఫోన్లు వాడకూడదని డిజిపి వెల్లడించారు. అలాగేపోలీసు సిబ్బంది వారి విధినిర్వహణ వివరాలు, విధుల్లో ఉన్న ప్రాంతం, ఇతరత్రా రహస్య సమాచారం సోషల్మీడియాలో షేర్చేయకూడదని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బంది మొబైల్ ఫోన్లతోనే గడుపుతున్నందున ప్రజాభద్రత కొరవడుతున్నదని, పోలీస్ శాఖప్రతిష్టను కూడా దెబ్బతీస్తున్నట్లు డిజిపి తెలిపారు. టీమ్ ఇన్ఛార్జి మినహా మరెవ్వరూ కూడా మొబైల్ లేదా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరం తీసుకెళ్లకూడదని అన్నారు. ఈ ఆదేశాలు అందరూయూనిట్ ఇన్ఛార్జిలు, సూపర్వైజరీ అధికారులు విధిగా అమలుచేయాలని తరచూ తనిఖీలుకూడా చేయాలని కోరారు. డ్యూటీలో ఉన్నపుడు మొబైల్ఫోన్లతో గడుపుతున్న వారిని ఓ కంట కనిపెట్టాలని, సోషల్ మీడియా వాడేవారిని మరింతగా మందలించాలని కోరారు. దీనివల్ల పనిసామర్థ్యం పెరగడంతోపాటు పోలీసులు కేవలం తమ శాఖ విధులకే పరిమితం అవుతారని డిజిపి పేర్కొన్నారు.

# ఫ్రెంచ్ ద్వీపకల్పం మాయోట్లో తుఫాన్ బీభత్సం 1000 మంది మృత్యువాత?



**కేప్టౌన్, డిసెంబరు 16:** హిందూ మహాసముద్రంలో ఫ్రెంచ్ ద్వీపకల్పం మాయోట్లో ఛీడో తుపాను బీభత్సం సృష్టించింది. దీని ధాటికి దాదాపు 11 మంది మృతి చెందారు. మరో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉందని, 246 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ హిందూ మహాసముద్రంలో ఏర్పడిన ఈ తుపాన్ కారణంగా మాయోట్ భారీగా నష్టాన్ని చవిచూసిందని తెలిపారు. పక్కన్ను కొమోరోస్, మడగాస్కర్ ద్వీపాలపైనా ఛీడో ప్రభావం చూపింది. మృతుల సంఖ్య వెయ్యి వరకు చేరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గత 90 యేళ్లలో మాయోట్ ఇలాంటి తుపానును చూడలేదన్నారు.

# వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకే రాజ్యాంగంలో సవరణలు చేసిన కాంగ్రెస్

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్పై ఘాటు విమర్శలు చేశారు. కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని దుయ్యబట్టారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకుని నిలబడింది. వాక్స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోంది అని సీతారామన్ మండిపడ్డారు. ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలపివేయాలని ప్రయత్నించారని బిజెపి చీఫ్, కేంద్ర మంత్రి జెపి నడ్డా విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.





## గోబెల్స్కన్నా అవాస్తవాలను ప్రచారం చేస్తున్న బిజెపి

### రాజ్యాంగంపై చర్చ నేపథ్యంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు

రాజ్యసభలో రాజ్యాంగంపై వాడివేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్, బిజెపిపై కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జునఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలాసీతారామన్ జెఎన్యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావచ్చు గానీ, ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు. బిజెపి విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను బిజెపి కించపరుస్తోంది. దేశం కోసం బిజెపి ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి బిజెపి అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి బిజెపికి ఆసక్తి లేదు. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించనివారు రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది.

రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి అన్నారు. మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీ కరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్క్వార్టర్స్లో ఎగురవేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్రమోడీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15 లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్ను భారత్ ఓడించి తూర్పు పాకిస్తాన్కు విముక్తి కల్పించిన రోజును విజయ్దివస్గా చేసుకొం టున్నాం. బంగ్లాదేశ్లో మైనారిటీలను ఆదుకోవడంలో ఇందిరాగాంధీని బిజెపి నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి అని సూచించారు.

# వచ్చే యేడాది బంగ్లాదేశ్లో సార్వత్రిక ఎన్నికలు

## కీలక ప్రకటన చేసిన ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్



**ఢాకా, డిసెంబరు 16:** రాజకీయ అనిశ్చితిలో ఉన్న బంగ్లాదేశ్ ఎన్నికలపై తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది చివర్లో కానీ, 2026 ప్రారంభంలో కానీ సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు స్టేట్ టెలివిజన్తో మాట్లాడారు. బంగ్లాలో ఈ యేడాది జనవరిలో ఎన్నికలు జరిగాయి. అప్పుడు మళ్లీ విజయం సాధించిన షేక్ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఆ ఎలక్షన్కు దూరంగా ఉండటంతో ఆమె నేతృత్వంలోని అవామీ లీగ్కు సునాయాసంగా గెలుపు దక్కింది. ఆ ఎన్నికలు జరిగిన తీరు అంతర్జాతీయ ఆందోళనకు దారి తీసింది. ఇక ఆ తర్వాత రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీలీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితా తయారీల ఆధారంగా తేదీని నిర్ణయిస్తామని తెలిపారు.

# విమానాల్లో రష్యాకు తరలిన సిరియా సంపద



**డమాస్కస్, డిసెంబరు 16:** కొన్నేళ్లుగా అంతర్యుద్ధంలో మునిగిపోయిన సిరియా నుంచి బషర్ అల్అసద్ గుట్టుచప్పుడు కాకుండా భారీగా నగదును రష్యాకు తరలించారట. ఈ విషయాన్ని ఆంగ్ల వార్తా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ కథనంలో పేర్కొంది. 2018-19 మధ్య దాదాపు రెండు టన్నులు తూగే 100 డాలర్ల బిల్లులు, 500 యూరో నోట్లను విమానాల్లో కుక్కి మాస్కోకు తరలించారు. అప్పట్లో సిరియాపై పశ్చిమదేశాల ఆంక్షలు ఉండటంతో.. వాటిని తప్పించుకొనేందుకే ఇలా చేశారు. ఈ మొత్తం దాదాపు 250 మిలియన్ డాలర్లు (రూ.2.1 వేల కోట్లు)గా అనుమానిస్తున్నారు.

**ఒత్తిడి నుంచి బయటపడేందుకు:** సిరియా సెంట్రల్ బ్యాంకుకు చెందిన విమానాలు తరచూ మాస్కోలోని వ్న్యూంకోవ్ ఎయిర్పోర్టుకు చేరుకొనేవి. అక్కడ రష్యా బ్యాంకుల్లో నగదు జమ చేసేవి. మార్చి 2018 నుంచి సెప్టెంబరు 2019 మధ్యలో ఈ బదలాయింపు జరిగింది. 2019 మేలో ఒక విమానంలో దాదాపు 10 మిలియన్ డాలర్ల విలువైన నగదును పంపినట్లు గుర్తించారు. ఆ సమయంలో సిరియా ఆర్థికవ్యవస్థకు రష్యా ఊపిరి అందించినట్టయింది. 2018 నాటికి ఆంక్షల కారణంగా గ్లోబల్ ఫైనాన్షియల్ వ్యవస్థల నుంచి సిరియాను బయటకు నెట్టేశారు. దీంతో విదేశాలతో వ్యాపారం చేయాలంటే నగదు రూపంలో లావాదేవీలు జరపాల్సిన పరిస్థితి తలెత్తింది. అంతర్జాతీయ ఆంక్షలకు బైపాస్ చేయడానికి ఇది బలమైన ఆయుధంగా వాడుకొన్నారు. ఆర్థిక, సైనికపరమైన సాయాలు క్రెమ్లిన్ నుంచి అందేవి. ముఖ్యంగా వాగ్నర్ కిరాయి సైన్యం అసద్ పక్షాన నిలబడటంతో ఆయన సిరియాపై పట్టు కొనసాగించగలిగారు. రష్యా బ్యాంకుల్లో ఒక్కసారిగా భారీ మొత్తాల్లో విదేశీ మారకద్రవ్యం డిపాజిట్లపై ఆమెరికా మాజీ విదేశాంగ శాఖ సహాయ మంత్రి డేవిడ్ షేంకర్ స్పందించారు. అసద్ తన అక్రమ సంపదను కాపాడుకోవడం సిరియా పరిమిత వనరులపై నియంత్రణ సాధించేందుకు ఇలా చేసినట్లు పేర్కొన్నారు. అసద్ సంపదకు సంబంధించి నిర్వహణకు జెపి మోర్గాన్ సంస్థలో పనిచేసిన ఓ మాజీ ఉద్యోగి సాయం చేసినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక పేర్కొంది.

# బంగ్లాదాడులపై భారత్ గళం విప్పాలి

## కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** బంగ్లాదేశ్లో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై లోక్సభలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు. బంగ్లాదేశ్లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలి అని అన్నారు. విజయ్దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్తాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దరని కొనియాడారు. ప్రియాంక బ్యాగ్ అందరిదృష్టిని ఆకర్షించింది. దానిపై పాలస్తీనా అని ఇంగ్లీష్లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

# నెహ్రూ లేఖలను అందచేయాలి

## రాహుల్కు ప్రధానుల సంగ్రహాలయ లేఖలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత తొలిప్రధాని జవహర్లాల్నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానుల సంగ్రహాలయ కాంగ్రెస్ఎంపి రాహుల్గాంధీకి లేఖరాసింది. వాటిని 2008లో పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తీసుకున్నారని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని కోరింది. చారిత్రక ప్రాధాన్యం కలిగిన నెహ్రూ లేఖలను జవహర్ లాల్ నెహ్రూ స్మారకం 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో 51 బాక్సుల్లో ప్యాక్చేసిన వాటిని సోనియా గాంధీకి పంపించారు. అప్పటినుంచి అవి ఆమెవద్దనే ఉన్నాయి. వాటిని తిరిగి అప్పగించాలని సెప్టెంబరులోనే పిఎంఎంఎల్ కోరింది. మరోసారి రాహుల్కు డిసెంబరు 10న అదే తరహా అభ్యర్థన చేసింది. కనీసం ఫోటో కాపీలు లేక డిజిటల్కాపీలు అయినా అందించాలని కోరినట్లు తాజాగా సమాచారం వెలుగులోకి వచ్చింది. నెహ్రూ, ఎడ్వినా మౌంట్బాటెన్, ఆల్బర్ట్ ఐన్స్టీన్, జయప్రకాశ్నారాయణ్, పద్మజా నాయుడు, విజయలక్ష్మీపండిట్, అరుణా అసఫ్ ఆలీ, బాబు జగజ్జీవన్రామ్, గోవింద్ వల్లభ్పంత్ వంటి ప్రముఖులమధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు వాటిలో ఉన్నాయి. జాతినిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ప్రధానుల జ్ఞాపకాలతోప్రధాని సంగ్రహాలయాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

# వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకు రండి

## మంత్రి కొండా సురేఖకు భద్రాచలం ఇఒ ఆహ్వానం

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ఈనెల 31 నుంచి వచ్చే జనవరి 20 వరకు నిర్వహించే అధ్యయనోత్సవాలకు హాజరు కావాల్సిందిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. ఈమేరకు సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి సురేఖను భద్రాచలం ఆలయ ఇఒ రమాదేవి, అర్చకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి సురేఖకు వేదాశీర్వచనం ఇచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వైకుంఠ ఏకాదశి అధ్యయ నోత్స వాల పోస్టర్‌ను దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కమిషనర్ జ్యోతితో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు. కాగా ఈనెల 31 నుంచి స్వామి వారికి దశావతార అలంకార సేవలు, జనవరి 9న తెప్పోత్సవం, జనవరి 10న ఉత్తర ద్వార దర్శనం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈవో మంత్రికి వివరించారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో భద్రాచలానికి తరలివచ్చే పరిస్థితులు ఉన్నందున భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు రావొద్దని మంత్రి ఈవోకు సూచించారు. అలాగే, భద్రాచల దేవాలయ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని మంత్రి సురేఖ తెలుసుకున్నారు.

# వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన స్పీకర్

## ప్రశ్నోత్తరాల సమయంలో పదింటికే అవకాశం

**హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం రెండోరోజు వికారాబాద్ జిల్లా కొండగల్ నియోజకవర్గంలో ఫార్మాసిటి పేరిట ప్రభుత్వం నిర్బంధ భూసేకరణను ప్రతిఘటించిన అమాయక లగచర్ల రైతులను జైలులో బంధించడంపై బిఆర్ఎస్‌పార్టీ ఇచ్చిన వాయిదా తీర్మానంను స్పీకర్ గడ్డం ప్రసాద్ తిరస్కరించారు. ఈ తీర్మానంను ఎమ్మెల్యే టి హరీష్‌రావు పెట్టగా వేముల ప్రశాంతరెడ్డి, కాలేరు వెంకటేశ్వర్లు కొత్తప్రభాకర్‌రెడ్డి, విజేయుడు, మర్రి రాజశేఖర్‌రెడ్డి సంతకం చేశారు.సిపిఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు ప్రవేశపెట్టిన హైడ్రా,మూసీ ప్రక్షాళన వాయిదాతీర్మానం, కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పులిదాడిలో గాయపడి చనిపోయిన వ్యక్తి నష్టపరిహారం చెల్లింపుపై కోవలక్ష్మీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు. సభ ప్రారంభం కాగానే ప్రతి రోజు గంటపాటు పది ప్రశ్నతలు ప్రశ్నోత్తరాల సమయంలో తీసుకొంటామని స్పీకర్ తెలిపారు. ప్రతి ప్రశ్నకు ఆరు నిమిషాలు సమయం ఉంటుందని ఆయన తెలిపారు. సూటిగా స్పష్టంగా మంత్రులు, సభ్యులు ప్రశ్నించుకోవాలని అనవసర విషయాలు మాట్లాడి సభకాలంను వృధాచేయవద్దని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.

# మోడీ ఆచరణ అంతా ఆర్ఎస్ఎస్ ఆలోచన

## మాజీ ఎంపి హనుమంతరావు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మోడీ ఆచరణ అంతా ఆర్ఎస్ ఎస్ ఆలోచననే అని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. సోమ వారం గాంధీభవనలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్‌రెడ్డి కులగణన మొదలుపెట్టడమే కాదు అసెంబ్లీలో బిల్ పాస్ చేశాడని గుర్తు చేశారు. కేబినెట్‌లో నిర్ణయం జరిగిపోయింది. తెలం గాణలో కులగణన 90 పూర్తయిందని ప్రకటించారు. ప్రధాని మోడీ.. నీ రాష్ట్రం గుజరాత్‌లో, మీ పాలన ఉన్న పక్క రాష్ట్రాలు మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో ఎప్పుడూ కులగనణ చేస్తావ్ అని ఆయన ప్రశ్నించారు. పేదప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బిసి లకు ఎపుడు న్యాయం చేస్తావ్ అని నిలదీశారు. వీర్‌సావర్కర్ బాటలో మోడీ నడుస్తున్నాడని విహెచ్ ఎద్దేవా చేశారు.

# ఎన్‌డిఎ పరీక్ష రాసే అభ్యర్థులకు సికిందరాబాద్ ఆఫీసర్స్ అకాడమి ఉచిత గైడెన్స్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** యుపిఎస్‌సి ద్వారా భర్తీ అయ్యే నేషనల్ డిఫెన్స్ అకాడమి (ఎన్‌డిఎ క్లాస్ 1 కమిషన్డ్) ఆఫీసర్ల ఎంపిక కోసం వచ్చే ఏడాది ఏప్రిల్ 13వ తేదీన దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన కేంద్రాలలో రాత పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణకు చెందిన అభ్యర్థులు కూడా వేల సంఖ్యలో ఇందుకు దరఖాస్తు చేసుకుంటారు. వీరి కోసం సికింద్రాబాద్‌లోని రక్షణ బలగం ఆధ్వర్యంలో గల ఆఫీసర్స్ అకాడమి ఉచిత గైడెన్స్, కౌన్సిలింగ్ ఇచ్చేందుకు నిర్ణయించింది.

ఎన్‌డిఎ క్లాస్ 1 కమిషన్డ్ ఆఫీసర్ల ఎంపిక కోసం ఈ నెల 11వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా ఈ నెల 31వ తేదీలోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులకు కెరీర్ వివరాలతో పాటు కౌన్సిలింగ్‌ను ఉచితంగా ఇచ్చేందుకు సికింద్రాబాద్ ఆఫీసర్స్ అకాడమి నిర్ణయించింది. ఈ మేరకు అకాడమి డైరక్టర్ కెప్టెన్ ఆర్ సిర్కార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు చెందిన యువతీ, యువకులు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అకాడమి ఆధ్వర్యంలో అన్ని పనిదినాల్లో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అకాడమిని సందర్శించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

# 'బేడ (బుడగ) జంగాల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలి'

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 16, ప్రభాతవార్త:** బేడ (బుడగ) జంగాల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని, కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తామని బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి హెచ్చరించింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం, అధ్యక్షుడు కోడిగంటి నర్సింహ తదితరులు మాట్లా డుతూ ప్రభుత్వం వెంటనే ఎస్సీ రిజర్వేషన్‌కు వర్గీకరణ చేయాలని, ఇందులో అల్ప సంఖ్యాక కులాల విద్యా, ఉద్యోగరంగాల్లో నష్టపోకుండా న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 30న సమితి ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు.

# గొల్ల కురుమల మధ్య ఐక్యతను దెబ్బతీస్తున్న యెగ్గె మల్లేశం

## యాదవ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బద్రినాథ్‌యాదవ్



**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కురుమ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం తన స్వార్థ రాజకీయాల కోసం గొల్ల కురుమల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని యాదవ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత చిర్ర బోయిన బద్రినాథ్‌యాదవ్ ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కోకాపేటలో సిఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా కురుమ ఆత్మగౌరవ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో యెగ్గె మల్లేశం మాట్లాడుతూ గొర్ల, మేకలతో యాదవు లకు సంబంధం లేదని మాట్లాడటం జరిగిందని అన్నారు. అసలు గొర్లు, బర్లు, మేకలతో యాదవులకే సంబంధం ఉందని, కురుమలు గొంగళ్లను నేయడం, వ్యవసాయం చేస్తూ కూరగాయలు పండిస్తూ అమ్ముకోవడం, అందులో కొంతమంది మాత్రమే గొర్లు, మేకలను పెంచుతూ జీవనోపాధి పొందుతుంటారని తెలిపారు. యాదవుల పట్ల యెగ్గె మల్లేశం చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అన్నదమ్ముల వలే ఐక్యతతో ఉంటున్న గొల్ల కురుమలను విడగొట్టేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలను ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# బంగ్లాదేశ్ విముక్తి కోసం అపర దుర్గాదేవిగా పోరాడిన ఇందిర



## ఉక్కుమహిళగా ప్రపంచం కొనియాడింది

## గాంధీ కుటుంబ దేశసేవపై బిజెపి కుట్ర

## పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్ విముక్తి కోసం అపర దుర్గాదేవిగా ఇందిరాగాంధీ పోరాడి పశ్చిమ పాకిస్థాన్ దాస్య శృంఖలాల నుంచి తూర్పు పాకిస్థాన్ నేటి బంగ్లాదేశ్‌ను విముక్తి చేశారని పిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ అన్నారు. విజయ్‌దివస్ సందర్భంగా గాంధీ భవన్‌లో సోమవారం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ జెండాను ఎగురవేశారు. మాజీసైనికుల విభాగం అధ్యక్షుడు రాజేందర్, కాంగ్రెస్ మేధావుల ఫోరం చైర్మన్ శ్యామ్‌మోహన్ ఆద్వర్యంలో బంగ్లాదేశ్ లిబ రేషన్‌పై సినిమా ప్రదర్శన చేశారు. బంగ్లాదేశ్ విముక్తి విజయ్ దివస్ వేడుకలు ప్రారంభిస్తూ పిసిసి చీఫ్ మహేష్ మాట్లాడుతూ పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేయడంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చూపిన ధైర్యసాహసాలు ఎన్నటికి మరువలేనివని అన్నారు. ఇందిరమ్మ రాజకీయ చతురత ఈ దేశం చిరస్థాయిగా గుర్తించు కుంటుంది అని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఇందిరమ్మ గొప్ప స్ఫూర్తిని నేటి తరం అర్థం చేసుకోవాలని గౌడ్ పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఉక్కు మహిళగా కీర్తించబడ్డ మహానేత ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. ప్రపంచంలో భారత దేశానికి ఒక గొప్ప పేరు తేవడంలో ఇందిరమ్మ సాహసాలు ఈ దేశం గుర్తుపెట్టుకుంటింది అని అన్నారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్‌గాంధీ ఈ దేశానికి సేవలు చేయడమే కాదు, దేశ సమగ్రత కోసం వారి జీవితాలను త్యాగం చేశారని అన్నారు. గాంధీ కుటుంబాలు చేసిన సేవలను నేటి తరానికి తెలియకుండా బీజేపీ ప్రభు త్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. నేటితరం గాంధీ కుటుంబాలు చేసిన దేశసేవ, త్యాగాలు తెలుసుకోవాలని ఆయన కోరారు. మాజీ ఎంపి వి. హనుమంతరావు, సేవాదళ్ చైర్మన్ జితేందర్, మాజీ సైనికుల కమిటీ చైర్మన్ రాజేందర్, కార్పొరేషన్ చైర్మన్‌లు, కాంగ్రెస్ నాయకులు విజయ్ దివస్‌లో పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తెద్దాం

## పిసిసి ఛీఫ్ మహేష్‌గౌడ్

## ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి పిలుపు

**హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త:** తెలంగాణలో అధికారం ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర రాజధాని లో కూడా పట్టు సాధించాలని జిహెచ్ఎంసి ఎన్నికల్లో విజయదుందుభి మ్రోగించి పూర్వవైభవం తెచుకొం దామని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఎఐసిసి ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. సోమవారం జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఏఐసిసి ఇంచార్జీ దీపాదాస్ మున్షి మాట్లాడుతూ డివిజన్లవారీగా పార్టీ సమావేశాలు నిర్వహించాలని అక్కడ క్షేత్రస్థాయిలో కార్యకర్తలను బలోపేతం చేసుకోవాలని సూచించారు. ప్రతి మీటింగ్‌లో యువత, మహిళలు భాగస్వాములయ్యేలా చూసుకోవాలని హితవు చెప్పారు. నాయకుల వల్ల ఫలితాలు రావని కార్యకర్తల వల్లే మంచి ఫలితాలు వస్తాయని ఆమె అన్నారు. నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె కోరారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ మాట్లాడుతూ ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమీక్ష సమావేశానికి భారీ సంఖ్యలో తరలిరావడం శుభ పరిణామం అన్నారు. కార్యకర్తల కృషి వల్లే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది అని ఆయన చెప్పారు.

తెలంగాణ గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుండెల్లో పెట్టుకున్నారు అదే రీతిలో మనం హైదరాబాదీ మనసు గెలుచుకోవాలని ఆయన హితవుచెప్పారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలవడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముందున్న టార్గెట్ అని ఆయన వివరించారు. హైదరాబాద్‌ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంలో కార్యకర్తల పాత్ర కీలకం ఉంటుందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో భూ బాకసురులు రెచ్చిపోయారు అని మహేష్‌కుమార్ ఆవేదన చెందారు.. వందల చెరువులు కబ్జాకు గురయ్యా యి అని చెప్పారు. కేసిఆర్ హయంలో జరిగిన సకలజనుల సర్వే రిపోర్టు ఏమైంది? అని నిలదీశారు. భూ బాకసురులు భరతం పట్టేందుకే హైడ్రా వచ్చిందని ప్రజల్లోచైతన్యం తేవాలని ఆయన తెలిపారు.

**సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళితే గ్రేటర్‌ను కైవసం చేసుకోగలం : హైదరాబాద్ ఇన్‌చార్జీ మంత్రి పొన్నం**

కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళి పార్టీ బలోపేతంకోసం అంతా దృష్టి సారించాలని హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకుడికి గుర్తింపు ఉంటుందని రాబోయే ఎన్నికలలో బలమైన గుర్తింపు ఉన్న నాయకుడికి మాత్రమే టికెట్ ఇస్తామని ఆయన ప్రకటించారు.

డివిజన్‌లలో ప్రజల మధ్య ఉండి వారితో మమేకమైన నాయకులకు టికెట్ వస్తుందని ఆయన చెప్పారు. హైదరాబాద్ లోని కులసంఘాల కార్య కర్తలతో సన్నిహితంగా ఉండాలని ఆయన కోరారు. గ్రేటర్ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. గ్రేటర్ కైవసంచేసుకోవాలని లక్ష్యం నిర్దేశించారు.

# అసెంబ్లీ మీడియా పాయింట్



## భూములు ఇవ్వకపోతే జైల్లో పెడతారా?

## లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాల్సిందే

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీలో అరాచక, దుర్మార్గమైన ప్రభుత్వం తీరును ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భూములు ఇవ్వని పాపానికి దళిత, బలహీనవర్గాల రైతులను జైల్లో పెట్టారని మండిపడ్డారు. భూములు ఇవ్వమన్న రైతులపై కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై శాసన సభలో చర్చించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో అసెంబ్లీని మంగళ వారానికి వాయిదా వేశారు. దీంతో శాసనసభ లోపలికి వెళ్లే దారిలో కూర్చుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టి ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్ల అంశంపై చర్చించరట కానీ.. పర్యాటకంపై చర్చిస్తామంటున్నారని మండి పడ్డారు. లగచర్ల రైతులు ముగ్గురు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని.. ఓ రైతుకు గుండెపోటు వస్తే బేడీలతో ట్రీట్‌మెంట్ చేయించారని పేర్కొ న్నారు. ఎన్ని కుయుక్తులు చేసినా రైతుల పక్షాన పోరాడతామని స్పష్టం చేశారు.

**ప్రజాసమస్యలపై కాంగ్రెస్ పారిపోతుంది : మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి**



ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్‌రెడ్డి అన్నారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు.

**విద్యాశాఖపై ప్రభుత్వం చర్చించాలి : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



రాష్ట్రంలో 1913 జీరో ఎన్‌రోల‌మెంట్ స్కూళ్లున్నాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై ప్రభుత్వం చర్చించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. ఇటీవల విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబిత ఆవేదన వ్యక్తం చేశారు.

**కల్లుగీత వృత్తిని నిర్వీర్యం చేసే కుట్ర : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద**

కల్లు గీత వృత్తిని నిర్వీర్యం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటున్నాయని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. గీత కార్మికులపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేపీ వివేకానంద మాట్లాడుతూ.. డ్రగ్స్ నియంత్రణ, నివారణపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్రామగ్రామాన గల్లీగల్లీలో బెల్ట్ షాపుల బెడద ఎక్కువైందని తెలిపారు. బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కానీ బెల్ట్ షాపుల పేరిట గీత కార్మికుల ఇండ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

**లగచర్ల రైతులు చేసిన తప్పేంటి : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి**

బీఏసీలో చర్చించకుండానే అసెంబ్లీ అజెండాను ఖరారు చేయడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌లు విమర్శించారు. అసెంబ్లీలో చర్చించాల్సింది టూరిజంపై కాదని లగచర్లలో రైతులను అక్రమంగా అరెస్టు చేయడంపై చర్చించాలన్నారు. ఈమేరకు సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వ మాట్లాడుతూ లగచర్ల రైతులు చేసిన తప్పేంటని.. నెల రోజులుగా జైల్లో వేసేంత తప్పు అన్నదాతలు ఏం చేశారని నిలదీశారు.

**బిఆర్ఎస్ తీరు బాగాలేదు :ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

శాసన సభలో బీఆర్ఎస్ తీరు బాగోలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి ధ్వజమెత్తారు.అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో చేసిన తప్పులు, అప్పులను సమర్థించుకుంటూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రికరించేందుకు సభను తప్పుదోవ పట్టించే విధంగా బిఆర్ఎస్ నేతలు వ్యవహారిస్తున్నారని విమర్శించారు.

**రైతులకు అన్యాయం జరగదు : కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు**

రైతులకు అన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ఎప్పుడు వ్యవహరించదని కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదాల వల్లే ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుందన్నారు. రైతులకు 500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు.

**రైతుల రుణమాఫీ చర్చ జరగాలి : బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్**

రైతుల రుణమాఫీపై చర్చించాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. రైతులకు పూర్తి స్థాలో రుణ మాఫీ జరుగలేదని, పడించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్, జీవో నెంబర్ 317 ఉద్యోగుల సమస్యపై చర్చ నిర్వహించాలన్నారు. 27 అంశాలపై ప్రాధాన్యత క్రమంలో చర్చ నిర్వహించాలని విజ్ఞప్తి చేశామని, అసలు సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారో స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బీఆర్ఎస్ కాంగెస్ ఒక్కటేనని, కేవలం డ్రామాలాడుతున్నారని విమర్శించారు.

# ప్రభుత్వ అధికారులపై భౌతికదాడులను అరికట్టాలి

## జఫర్‌గూడలో ఇంజినీర్లు, రెవెన్యూ సిబ్బందిపై దాడిని ఖండిస్తున్నాం

## నిందితులపై చర్యలు తీసుకోకుంటే కార్యాచరణ

## తెలంగాణ ఉద్యోగసంఘాల జెఎసి

**హైదరాబాద్, డిసెంబరు 16:** ప్రభుత్వ అధికారులపై భౌతికదాడులను అరికట్టాలని తెలంగాణ ఉద్యోగసంఘాల జేఏసి చైర్మన్ మారం జగదీశ్ , సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమ వారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతవారం అబ్దుల్లా పూర్మెట్ జాఫర్గూడలోఓ ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ఇరిగేషన్ ఏఈఈ, వర్క్ ఇన్స్పెక్టర్, లష్కర్, రెవెన్యూ సిబ్బందిపై సుమారు 30 మంది



బౌన్సర్లతో దాడి చేయించి వారి సెల్ఫోన్ లాక్కొని చిత్రీకరించిన వీడియోను డిలీట్ చేసి వారిని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. చెరువుల ఆక్రమణలు, ఎఫ్ఎటీఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి నిర్మాణాలు జరుగకుండా ఇంజనీర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారని, అలాంటి క్రమంలో వారి విధులకు ఆటంకం కల్పిస్తూ భౌతిక దాడులు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఉద్యగ సంఘాల కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావే శంలో టీజీవో ప్రధాన కార్యదర్శి సత్యనారా యణ, టీఎన్జీవో ప్రధానకార్యదర్శి ముజీబ్, ఏటీఏఈఈ అధ్యక్ష కార్యదర్శులు బండి శ్రీనివాస్, నాగరాజు, సంతోష్‌రెడ్డి, టైగర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూనె శ్రీధర్, ఉపాధ్యక్షులు వి.ప్రకాశ్, కార్యదర్శి టీవీ ప్రసాద్, హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏఎస్ఎన్ రెడ్డి, కార్యదర్శి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలకు హాజరైన నిండుగర్భిణి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండు రోజులపాటు గ్రూప్-2 పరీక్షలు జరిగాయి. ఆదివారం, సోమవారం రెండు రోజులు జరిగాయి. అందులో భాగంగా సోమవారం జరిగిన పరీక్షల్లో నాగర్ కర్నూల్ జిల్లాలో అరుదైన ఘటన చోటుచేసుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో పురిటి నొప్పులతో రేవతి అనే ఒక అభ్యర్థిని పరీక్షలకు హాజరయ్యారు. జిల్లాలోని బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రూప్-2 పరీక్షలకి హాజరయ్యారు. పరీక్ష రాస్తున్న సమయంలో ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పరీక్షల నిర్వహణా సిబ్బంది.. ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే అందుకు ఆమె అంగీకరించకుండా తాను పరీక్షను రాస్తానని చెప్పారు. ఇదే విషయాన్ని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాలమేరకు పరీక్షా కేంద్రం లోనే 108 అత్యవసర వాహనాన్ని అందు బాటు లో ఉంచారు.ఆమెకు ఎప్పుడు పురిటి నొప్పు లు తీవ్రంగా వచ్చినా.. ఆసుపత్రికి తీసుకెళ్ల దానికి సిద్ధంగా ఉంచారు.రేవతితోపాటు ఆమె భర్త, ఆమె తల్లి కూడా అక్కడే అందుబాటులో ఉన్నారు.

# ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

## 45 శాతమే హాజరు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-2 పరీక్షలు సోమవారంతో ముగిశాయి. రెండు రోజులపాటు నాలుగు పేపర్లతో గ్రూప్-2 పరీక్షలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించింది. 5,51,855 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో కేవలం 45 శాతం మంది మాత్రమే పరీక్షలకి హాజరయ్యారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 76 శాతానికిపైగా అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నప్పటికీ.. 45 శాతానికి మించి పరీక్షలకు హాజరు కాలేదు. సోమవారం జరిగిన గ్రూప్-3, గ్రూప్-4 పేపర్లలో వచ్చిన ప్రశ్నల్లో గత పాలకులు, ప్రస్తుత పాలకుల గురించి పలు ప్రశ్నలు వచ్చాయి. ఇక పేపర్-4లో అయితే ఏ ఒక్క పార్టీని వదలకుండా అన్ని పార్టీల నుంచి ప్రశ్నలను అడిగారు. బీఆర్ఎస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమతి అన్ని పార్టీల నుంచి ప్రశ్నలు వచ్చాయి. పేపర్-3లో విశ్లేషణాత్మక ప్రశ్నలతో కూడి, సమయం ఎక్కువగా తీసుకునే ప్రశ్నలు అధికంగా ఉన్నాయని అభ్యర్థులు అంటున్నారు. జనాభా, ప్రణాళికలు, ఆర్థిక సర్వే, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే, బడ్జెట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలకు సంబంధించి ప్రశ్నలు ఎక్కువగా కనిపించాయన్నారు. 2022-23 ఆర్థిక సర్వే ప్రశ్నలు ఎక్కువగా ఉండటంతో పాత, కొత్త సర్వేలు చదివిన అభ్యర్థులకు ఉపయుక్తంగా ప్రశ్నాపత్రం ఉందని చెబుతునానరు. డేటా తో కూడిన ప్రశ్నలు అధికంగా ఉన్నాయని.. మహా లక్ష్మీ, రైతుబంధు, తెలంగాణ తల్లి పై ప్రశ్నలు వచ్చాయి. పేపర్-4 ఉద్యమ చరిత్ర పేపర్ లోని ప్రశ్నలు కొంచెం సులభంగా రావడంతో అభ్యర్థులు బాగా రాసినట్లు తెలుస్తోంది. ఉద్యమ కాలంలో వివిధ కమిటీల గురించిన ప్రశ్నలు, ఉద్యమ సమయంలో వివిధ పార్టీల వైఖరులు, ప్రత్యేక కార్యక్రమాలు, జీవో 36, జీవో 610, ఎనిమిది సూత్రాల పథకం, ఆరు సూత్రాల పథకం, ముల్కీ నిబంధనలకీ సంబంధించిన ప్రశ్నలు, మిలియన్ మార్చ్, సడక్ బంద్, సాగరహారం, విద్యార్థి, రాజకీయ జేఏసీల పై ప్రశ్నలు వచ్చాయన్నారు. ఓవరాల్‌గా పేపర్-3 కంటే పేపర్-4 సులభంగా ఉందని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు.


# గౌడ్‌లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి

## తెలంగాణ గౌడ, కల్లు గీత సంఘాల జెఎసి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కల్లుగీత వృత్తిపై ఎక్సైజ్ అధికారుల దాడులను ఆపాలని ఎన్నికలకు ముందు గౌడ్, గీతకార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సమితి రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో 'కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన-కల్లు గీత వృత్తి' అనే అంశం పై రాష్ట్రంలోని అన్ని గౌడ, కల్లుగీత సంఘాలతో సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్‌టేబులన సమావేశం నిర్వహించారు. దీనికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజుగౌడ్, కల్లుగీత కార్మికసంఘం అధ్యక్షులు ఎం.వి రమణ గౌడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు యెలికట్టె విజయ్‌కుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఏడాది కాలంలో కల్లుగీత వృత్తి పై ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తూ అప్రకటిత నిషేధం విధిస్తూ కేసులు పెడుతూ జైలో పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందని మండిపడ్డారు. పోలీస్, నార్కోటిక్, ఎక్సైజ్ అధికారులు ముకుమ్మడి దాడులతో కల్లు దుకాణాలను మూసి వేస్తున్నారన్నారు. గతంలో గౌడ కులస్తులకు ఎక్సైజ్ శాఖ ఇచ్చే అనవాయితీ వస్తుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అగ్ర కులానికి చెందిన జూపల్లి కృష్ణారావు మంత్రిని చేస్తే గౌడ సమాజం సంక్షేమం కోసం పనిచేయకుండా నిషేధం విధిస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్నగౌడ్, కుందారం గణేష్‌చారి, చింతల మల్లేశం, కూరెళ్ల వేములయ్యగౌడ్, గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్, సూగూరి దుర్గయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న జాజుల, బాలరాజ్‌గౌడ్, ఐలి వెంకన్న, ఎలికట్టె విజయ్‌కుమార్ తదితరులు



# శ్రీలంక జలాల్లోకి భారత్‌కు ముప్పుతెచ్చే శక్తులను అనుమతించం

## ప్రధాని మోడీ సమక్షంలోనే శ్రీలంక అధ్యక్షుడు

### అనురకుమార దిస్సనాయకే స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత రక్షణ,భద్రతకు ఆటంకం కలుగుతున్నదంటే ఎట్టిపరిస్థితుల్లోను సింహళ దేశ జలాల్లోకి ఇతరులెవ్వరిని ప్రవేశించనీయబోమని శ్రీలంక అధ్యక్షుడు అనురకుమారదిస్సనాయకే ప్రకటించారు. హంబన్‌తొట్టె ఓడరేవును 99 సంవత్సరాలకు లీజుకు తీసుకుని ఆధునీకరణ నెపంతో నిఘా నౌకను అక్కడ మొహరింపచేసిన చైనా, ఆతర్వాత భారత్ ఆందోళన వ్యక్తంచేసిన దరిమిలా కొత్త దేశాధ్యక్షుడు తనభారత దేశ పర్యటనలో శ్రీలంకజలాల్లో పొరుగుదేశంభద్రతకు సందిగ్ధత కలిగించే ఎలాంటి చర్యలను కూడా అనుమతించబోమని స్పష్టంచేయడం భారత్‌కు ఊపిరినిచ్చినట్లయింది. శ్రీలంకలోని హంబన్‌తొట్టె ఓడరేవును లీజుకు తీసుకున్న చైనా తన 25 వేల టన్నుల బరువున్న శాటిలైట్ నిఘా నౌకను అక్కడ తిష్టవేయించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో భారత్‌కూడా ఆందోళన వ్యక్తంచేసింది. తమ ప్రాదేశిక ప్రాంతాన్ని భారత రక్షణకు ప్రశ్నార్థకంగా మారనీయబోమని శ్రీలంక అధ్యక్షుడు స్పష్టంచేసారు. చైనా హిందూమహాసముద్రంలో తన కార్యకలాపాలను ముమ్మరంచేస్తున్నవేళ శ్రీలంక అధినేత చేసిన ప్రకటన రెండుదేశాలమధ్య దౌత్యబంధం మరింత పటిష్టంచేసినట్లయింది. చైనా తన 100 కోట్ల డాలర్లరుణాన్ని దశలవారీగా తీర్చుకునేందుకువీలుగా హంబన్‌తొట్టయి ఓడరేవును 99 ఏళ్లకు లీజుకు తీసుకున్న సంగతి తెలతిసిందే. తదనంతరం వెనువెంటనే డ్రాగన్ తన కార్యకలాపాలు ప్రారంభించింది. భారత ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలోనే శ్రీలంక అధ్యక్షుడు దిస్సనాయకే ఈ ప్రకటన చేయడం రెండుదేశాలమధ్య ఉన్న లోతైన సంబంధాలకు నిదర్శనంగా ఉంటాయని చెప్పుకోవచ్చు.

# లగచర్ల రైతులకు బేడీలు అంశంపై చర్చకు మండలిలో పట్టుబట్టిన బిఆర్ఎస్

### తేనేటిగల పెంపకంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన శాసనమండలి సమావేశాల్లో బీఆర్ఎస్ లగచర్ల రైతులకు బేడీలు వేసిన అంశం మీద చర్చకు పట్టుబట్టింది. లగచర్ల రైతులకు బేడీలు వేసిన అంశంపై వాయిదా తీర్మానం ఇచ్చిన బీఆర్ఎస్ చర్చకు పట్టుబట్టింది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తిరస్కరించారు. ప్రజా పాలనలో రైతులకు బేడీలు వేస్తారా అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీల ఆందోళనల మధ్య మండలి ఛైర్మన్ సభను మంగళవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. సభలో చర్చకు అనుమతించకపోవడంతో.. లగచర్ల రైతులకు మద్దతుగా మండలి బయట బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. మండలి ఛైర్మన్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లగ చర్ల రైతుల భూ సేకరణ సంచలనం రేపిందని.. రైతుల మీద అక్రమ కేసులు పెట్టీ ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించిందని మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మండిపడ్డారు. తాము ఇచ్చాన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించదాన్ని ఖండిస్తున్నామన్నారు. సోమవారం జరిగిన శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కవితేనే టీగల పెంపకం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తేనేటీగల రైతులుగా గిరిజనులు ఎక్కువ మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు.

# పారిశ్రామిక వ్యర్థాల కాలుష్యంపై కొరడా

### 35 ప్రాంతాల్లో కొత్త పారిశ్రామిక పార్కులు

### పరిశ్రమలు స్థాపించని భూములు వెనక్కి తీసుకుంటాం

### ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:**



పారిశ్రామిక వ్యర్థాల వల్ల ఉత్పన్న మయ్యే కాలుష్య నియంత్రణకు కఠినంగా మా ప్రభుత్వం వ్యవహరిస్తుందని పోలేపల్లి సెజ్‌లోని అరోబిందో ఫార్మా కంపెనీ మరో మూడు కంపెనీల కారణంగా ముదిరెడ్డి పల్లి చెరువు కలుషితమవుతున్న ఫిర్యాదుపై మరోమారు కాలుష్య నియంత్రణ మండలితో విచారణ జరిపిస్తామని ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు హామి ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా అనిరుద్దరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక కాలుష్యంపై ఫిర్యాదు చేస్తే పిసిబి అధికారులు సకాలంలో స్పందించడం లేదని రైతులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తారని ఆయన ఆవేదనచెందారు. పరిశ్రమల వ్యర్థాలతో మత్స్య సంపదకు ప్రమాదంజరుగుతోందని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**పరిశ్రమలు ప్రారంభించని ల్యాండ్స్‌పై బిజెపి సభ్యుడు**

ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రశ్నకు సమాధానంఇస్తూ శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణలో 35 ప్రాంతాల్లో కొత్త పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తామని మంత్రి వివరించారు. పరిశ్రమలు స్థాపించకుండా ఇతర ఉత్పాదకయేతర ప్రయోజనాలకు ఉపయోగించే భూములు వెనక్కి తీసుకుంటామన్న మంత్రి దుద్దిళ్ల తెలిపారు. 13741 ఎకరాలు సెజ్‌ల కోసం సేకరించామని అందులో 2338 ఎకరాలు ప్రభుత్వభూములని 7638 అసైన్డ్‌భూములని, 3765ఎకరాలు పట్టాభూములని ఆయన సభకు వివరించారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ నేను సుమారు 8ప్రశ్నలు అడిగితే మీకు సౌకర్యంగా ఉండే మూడు ప్రశ్నలను పొందుపరిచారని అసలు ప్రశ్నలను స్కిప్ చేశారని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సుదీర్ఘ సమాధానం తరువాత విస్మయాన్ని వ్యక్తంచేశారు. స్పీకర్ అనుమతిస్తే నేను అడిగిన ప్రశ్నలను రిపీట్ చేస్తానని వాటిని వివరించారు. దీనితో మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం ఇస్తూ ఫిబ్రవరిలో సమాధానాలు ఇస్తామని దీని కోసం ఒక కమిటిని వేస్తామని తెలిపారు. తెలంగాణలో35 ప్రాంతాల్లో కొత్త పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# సంతోష్ ట్రోఫీ అప్ డేట్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు నగరంలో రెండు రోజులుగా జరుగుతున్నాయి. సోమవారం (3 రోజు) రాజస్థాన్ మణిపూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 21 స్కోర్‌తో మణిపూర్ జట్టు రాజస్థాన్ పై విజయం సాధించింది. సోమవారం ఉదయం జరిగిన సర్వీసెస్ వర్సెస్ జమ్మూకాశ్మీర్ మ్యాచ్‌లో 4 0 స్కోరుతో ..సర్వీసెస్ జట్టు జమ్మూకాశ్మీర్ పై విజయం సాధించగా మధ్యాన్నం జరిగిన మ్యాచ్‌లో తెలంగాణ పశ్చిమ బెంగాల్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో తెలంగాణ జట్టుపై పశ్చిమ బెంగాల్ 30 స్కోర్ తో విజయం సాధించింది

# భూమికి అతిసమీపం నుంచి రెండు గ్రహశకలాల పయనం



**న్యూయార్క్, డిసెంబరు 16:** భారీగ్రహశకలాలు రెండు భూమికి అతి సమీపంనుంచి ప్రయాణిస్తున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ప్రకటించింది. ఈ రెండు కూడా సోమవారం భూమివైపు నుంచి అత్యంత సమీపంలో దూసుకువెళ్లాయని వెల్ల డించింది. అయితే భూమికి ఎలాంటి ముప్పులేదని శాస్త్రవేత్తలు తెలిపారు.

గ్రహశకలాల ట్రాకింగ్, అప్రమత్తత విషయంలో అవగాహన పొందవచ్చని వివరించారు. భూమికి సమీపంగా వచ్చే రెండు గ్రహశకలాల్లో ఒకటి 2024 ఎక్స్‌వై5 పరిమాణం 71 అడుగులవెడల్పు ఉన్నట్లు తెలిపింది.

గంటకు 10,805 మైళ్ల వేగంతో వెళ్లే ఈగ్రహశకలం భూమికి దాదాపు 21,80,000 మైళ్ల దూరంనుంచి ప్రయాణిస్తుందని కూడా తెలిపింది. చంద్రుడి దూరంకంటే 16 రెట్లు ఎక్కువ దూరంనుంచే ఈ గ్రహశకలం వెళ్లినట్లు చెపుతున్నారు. ఇక 2024 ఎక్స్‌వై కంటే 2024 ఎక్స్‌బీ6 గ్రహశకం కొంత చిన్నదని, దీని వ్యాసం 56 అడుగులుగా ఉందని తెలిపింది. గంటకు 14,780 మైళ వేగంతో భూమికి సుమారు 41,50,000 మైళ్ల దూరంనుంచి వెళుతోందని వివరించింది.

ఇలాంటి గ్రహశకలాలు సౌర వ్యవస్థ ఆరంభానికి సంబంధించినవని సుమారు 4.6 బిలియన్ సంవత్సరాల క్రితమే ఏర్పడినట్లు నాసా వివరించింది. ఇలాంటి వాటిని అధ్యయ నం చేయడం వల్ల భూమి మూలాలు, విశ్వం, చరిత్రకు సంబంధించిన వివ రాలు తెలుస్తాయని నాసా శాస్త్ర వేత్తలు ధీమా వ్యక్తం చేసారు. కాగా భూమికి సమీపంలో ఉన్న వస్తువులను పర్య వేక్షించేందుకు అధునాతన వ్యవస్థలను నాసా వినియోగించుకుంటున్నది.

# సాలార్‌జంగ్ మ్యూజియంలో ఛాయాచిత్రాల ప్రదర్శన



గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సోమవారం సాలార్ంగ్ మ్యూజియంలో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న దృశ్యం

## స్మార్ట్ ఇ-టిక్కెట్ కియోస్కో, శూన్యత, ఏక్‌భారత్ శ్రేష్టభారత్‌లను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 16, ప్రభాతవార్త :** సాలార్‌జంగ్ మ్యూజియం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మ్యూజియం ఆవరణలో సందర్శకుల కోసం కొత్తగా ఏర్పాటు చేసిన స్మార్ట్ ఇ-టిక్కెట్ కియోస్కోతో పాటు శూన్యత, ఏక్ భారత్ శ్రేష్ట భారత్ ఛాయా చిత్రాల ప్రదర్శనలను గవర్నర్, సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు చైర్మన్ జిష్ణుదేవ్‌వర్మ ప్రారంభించారు. ప్రత్యేక ఛాయాచిత్రాల ప్రదర్శనలను ప్రారంభించిన అనంతరం గవర్నర్ ఎగ్జిబిషన్‌లోని కళా ఖండాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లలోని ఛాయా చిత్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. సాలార్‌జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన శూన్యత ప్రత్యేక ప్రదర్శన ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగుతుంది. బిహార్‌కు చెందిన చిత్ర కారులు అభయ్‌కుమార్ వేసిన దాదాపు అరవై ఛాయా చిత్రాలు శూన్యత ప్రదర్శనలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సాలార్ జంగ్ మ్యూజియం డైరె క్టర్ ఆశిష్‌గోయల్, సాలార్‌జంగ్ మ్యూజియం మాజీ డైరెక్టర్లు డాక్టర్ ఎకెవిఎస్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ ఘనశ్యామ్ కుసుం, హైదరాబాద్ ఇంటాక్ట్ అధ్యక్షురాలు అనురాధ రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పర్యటన సందర్భంగా మీర్‌చౌక్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సంప్రదింపులు జరిగేలా చూడటం,పరస్పర అవగాహన కలిగించడం తదితర లక్ష్యాల సాధనకు ఏక్ భారత్- శ్రేష్ట భారత్ కార్యక్రమాన్ని రూప కల్పన చేశారు. కాగా హర్యానా రాష్ట్రానికి తెలంగాణ రాష్ట్రాన్ని జోడించి ప్రదర్శన నెలకొల్పారు. ఈ ప్రదర్శనలో తెలంగాణ, హర్యానా రాష్ట్రాలకు సంబంధించిన చారిత్రక కట్టడాలు, కళలు హస్త కళ ఖండాలు, సంతలు ప్రదర్శనలు, ఆహారం. పిండివంటలు, హర్యానా లక్క గాజులు, హైదరాబాద్ లాడ్ బజార్, చుడీబజార్ గాజుల చిత్రాలు, తెలంగాణ, హర్యానా రాష్ట్రాల పండు గలు, హర్యానాలోని పండుగలకు సంబం ధించిన లోహ్రా, గణగౌర్, తెలంగాణ పండుగలకు చెందిన బతుకమ్మ, సంక్రాంతితోపాటు పలు రెండు రాష్ట్రాలకు సంబం ధించిన పలు అంశాలపై ఏక్ భారత్ శ్రేష్టభారత్ ఛాయాచిత్రాల ప్రదర్శనలో ఛాయా చిత్రాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక ప్రదర్శన ఈ నెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటలు వరకు సాలార్‌జంగ్ మ్యూజియంలో కొనసాగుతుంది.

# తెల్ల కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీ

## రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు

### శాసనమండలిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్రాంతి పండుగ తరువాత కొత్తగా తెల్ల రేషన్ కార్డుల జారీనప్రక్రియను ప్రారంభించ నున్నట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనమండలి సమావేశాల ప్రశ్నోత్తలరా సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రియాజుల్ హసన్ ఏఫెండి లతో పాటు కాంగ్రెస్ సభ్యులు జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానమిచ్చారు. సంక్రాంతి తరువాత కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీ ప్రక్రియను మొదలు పెట్టబోతునట్లు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల



శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ అంచనా ప్రకారం కొత్తగా 10 లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని సూచన ప్రాయంగా సభకు తెలిపారురు. కొత్తగా జారీ చేయబోయే కార్డుల ద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని మంత్రి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా రూ. 956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు జారీ చెయ్యబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు గాను మీ-సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ గుర్తు చేశారు. తనను చైర్మన్‌గా సహచర మంత్రులైన దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ్యులుగా ఉన్నారని.. ఉప సంఘం పలుమార్లు సమావేశమై సిఫారసులను క్యాబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు.

# తెలంగాణలో రియల్‌ఎస్టేట్ రంగానికి ఎలాంటి ఢోకా లేదు: మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** గత కొంత కాలంగా తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందన్న ప్రచారంలో వాస్తవం లేదని.. కావాలనే కొంత మంది ప్రచారం చేస్తున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. హైదరాబాద్ సహా ఇతర నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం చాలా బాగుందని, ఎలాంటి ఢోకా లేదని వెల్లడించారు.అసెంబ్లీ లాబీలోని తన చాంబర్‌లో సోమవారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన మంత్రి పొంగులేటి.. రియల్ ఎస్టేట్ రంగం, రాష్ట్ర అప్పులు సహా ప్రభుత్వంపై వ్యతిరేకత వంటి వివిధ అంశాలపై మాట్లాడారు. హైదరాబాద్ లోని చెరువులు, కుంటల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతల వల్ల పెట్టుబడి దారుల్లో ఎలాంటి భయాందోళనలు లేవని స్పష్టం చేశారు. కొన్ని రోజులుగా.. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైయ్యిందని, ప్రభుత్వ విధానాలతో ఇన్వెస్టర్లల్లో భయం నెలకొందన్న ప్రచారంలో వాస్తవం లేదన్న మంత్రి.. అవ్వన్నీ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేందుకేనని అన్నారు. హైదరాబాద్ నుంచి రియల్ ఎస్టేట్ మొత్తం ఆంధ్రా తరలిపోతుందని చాలా మంది వ్యాఖ్యానిస్తున్నారని, కానీ.. ఇటీవల ఏపీలో వచ్చిన వరదల్ని మర్చిపోవద్దని గుర్తుచేశారు. కొన్ని రోజుల క్రితం విజయవాడ బుడమేరుకు వచ్చిన వదరలతో విపరీతమైన నష్టం వాటిల్లింది. అక్కడి అనేక ప్రాంతాలు పూర్తిగా రోజుల తరబడి నీటిలో మునిగిపోగా.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నానా ఇబ్బందులు పడింది. ఆ విషయాన్ని గుర్తు చేసిన మంత్రి పొంగులేటి.. అలాంటి పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు కచ్చితంగా ఆలోచిస్తారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఐతే హైదరాబాద్ లేదా బెంగళూరు వైపు పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు రాగానే అంత అటు వైపు వెళతారనే వాదన సరైంది కాదని వ్యాఖ్యానించారు. అమరావతిలో వరద వల్ల ఇన్వెస్మెంట్ పెట్టే వాళ్లకు బయం పట్టుకుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైడ్రా భయం ప్రజల్లో లేదన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. హైడ్రా గురించి మొదట్లో తప్పుడు ప్రచారం జరిగినా ఇప్పుడు అందరికీ నిజం తెలిసిందఅన్నారు.

# ఆ పదిరోజులు సిఫార్సులు చెల్లవు!

## వైకుంఠ ఏకాదశిన 'మాజీ'లకు ద్వారదర్శనం 'నో'!

### రాజ్యాంగపరిధిలోని విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు

### జనవరి 10వతేదీ నుండి 19 వరకు వైకుంఠద్వార దర్శనం

**తిరుమల, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరిం చుకుని తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న జనవరిలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తోంది. వైష్ణవాలయాలలో ధనుర్మాసంలో ఏకాదశి ఘడియలు వైకుంఠ ఏకాదశిగా అత్యంత పవిత్రంగా భావిస్తారు. జనవరి 10వతేదీ శుక్రవారం నుండి 11న శనివారం వైకుంఠ ద్వాదశి ఘడియలతోబాటు 19వతేదీ ఆదివారం వరకు పవిత్రమైన మోక్షమార్గం 'వైకుంఠద్వారం' తెరచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఇందుకు జనవరి 10వతేదీ శుక్రవారం తెల్లవారుజామున శ్రీవారిఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగ పరిధిలోని ప్రము ఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 4.30 గంటల నుండి సామాన్యభక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠ ద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కార్యా చరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో శుభ్రం చేసి కొండ ముస్తాబు చేస్తున్నారు. వైకుంఠద్వార దర్శనాలను రానున్న ఏడాదిలో కూడా ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం అమలుచేసి తదనంతరం భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధంచేశారు. ఆన్‌లైన్‌లో పదిరోజుల వైకుంఠద్వార దర్శనా లకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కె ట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలటిక్కెట్లు విడుదల చేయనున్నారు. సామాన్య భక్తులకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు వీలుగా తిరు పతి, తిరుమలలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనం టోకెన్లు దాదాపు 4.50లక్షల వరకు జారీచేయడానికి కార్యాచరణ రూపొందించారు.

**జనవరి 10న స్వర్ణరథం, 11న చక్రస్నానం**

పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో జనవరి 10న ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మల యప్ప స్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 11వతేదీ శనివారం ద్వాదశిరోజు పవిత్ర పుష్కరి ణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

**ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్**

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు పాటు సిఫార్సులేఖలు స్వీకరించడం లేదని టిటిడి ఇప్పటికే ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు. అంతేగాక టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది.

# జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ

### నోటిఫికేషన్ వేయడమంటే ఉద్యోగం ఇవ్వడం కాదు

### శాసనమండలిలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకి అన్యాయం జరగకుండా జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికి శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. నోటిఫికేషన్ వేయడం అంటే ఉద్యోగం ఇవ్వడం కాదని.. అది గత పాలకుల విధానమని అన్నారు. సోమవారం జరిగిన శాసనమండలి సమావేశాల్లో ఉద్యోగాల భర్తీపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు 55,172 ఉద్యోగాలు భర్తీ చేశామని.. అందులో 54,573 మందికి ఇప్పటికే నియామక ఉత్తర్వులు కూడా జారీ చేశామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ని ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది సమయంలోనే 55 వేల నుంచి 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. గత పాలకులు పదేళ్ల కాలంలో గ్రూప్-1 పరీక్ష ఒక్కసారి కూడా నిర్వహించలేకపోయారని, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయలేదు అన్నారు. తాము అధికారంలోకి రాగానే పాత ఖాళీలతోపాటు.. కొత్తవి కలిపి గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ఈ పరీక్షలను ఆపాలని కావాలనే కొద్దిమంది కోర్టుకు వెళ్లారు కానీ మేము ఇచ్చిన మాట ప్రకారం 563 పోస్టులకు పరీక్ష నిర్వహించామని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 11062 ఉపాధ్యాయ పోస్టులకి డీఎస్సీ నిర్వహించి 10,600 మందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చామన్నారు.

# కౌశిక్‌రెడ్డి మొబైల్‌ను తిరిగి ఇచ్చేయండి: పోలీసులకు హైకోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** బంజారాహిల్స్ సిఐ విధులకు ఆటంకం కలిగించారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన మొబైల్‌ను తిరిగి ఇచ్చేయాలని పోలీసులను ఆదేశించింది. దర్యాప్తులో భాగంగా అతడి ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా మొబైల్‌ను లాక్కున్నారంటూ కౌశిక్‌రెడ్డి పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. మొబైల్‌ను ఎఫ్ఎస్ఎల్‌కు పంపాల్సి ఉంటుందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆయన కుట్రలు పన్నుతున్నారని వాదించారు. ఫోన్ సీజ్ చేయాల్సి వస్తే నిబంధనల ప్రకారం నోటీసులిచ్చి తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది.

# కామవాంఛ తీర్చడంలేదని దారుణహత్య

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), డిసెంబరు 16, ప్రభాతవార్త :** తనకళ్ల ముందే తిరుగుతూ తాను అడిగితే అంగీకరించని ఓ మహిళ తనను తీవ్ర నిరాశకు గురిచేస్తుందనే అక్కసుతో ఓ వ్యక్తి మహిళను బండరాయితో మోది హత్యచేసిన సంఘటనలో తప్పించుకుని తిరుగుతున్న నిందుడిని పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం కొ్టిక గ్రామం నుండి బతుకు దెరువుకోసం నగర శివారు చింతల్‌కు వచ్చి రోడ్డుపక్కన నివాసముంటూ పగలు కూలీపని చేసుకుంటూ ,అడుక్కుంటూ చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతూ గజ్జెల నరేశ్ జీవనం సాగిస్తున్నాడు. ఇదేసమయంలో బిక్షాటన చేస్తూ జీవించే పద్మ అనే మహిళ ఇతడికి పరిచయం అయ్యింది. ఈనెల 10న గుర్తుతెలియని వాహనదారునితో కలిసి హెచ్ఎంటి ఖాతలీస్థలంలో వ్యభిచారం నిర్వహించి హెచ్ఎంటి ఖాలీస్థలంలో పడుకునేందుకు సిద్దమైంది. తనకామవాంఛ తీర్చాల్సిందే నంటూ తీవ్రవత్తిడి తెచ్చిన నరేశ్ ఆదేరోజురాత్రి 12.30 సమయంలో గాఢనిద్రలో ఉన్న పద్మపై ఒకసిమెంట్ రాయితో తలపగలగొట్టి తన కామవాంఛ తీర్చుకోవాలని నిర్జీవ ప్రదేశానికి లాక్కెళ్లాడు. అయితే అప్పటికే తీవ్ర రక్తస్రావంతో పద్మ మృతిచెందటంతో పాటు వాహనాల శబ్దం ఎక్కువవడంతో అక్కడినుండి వెళ్లిపోయాడు. హత్యచేసిన తరువాత అదేరోజు 3.30 గంటల సమయలో తిరిగి పద్మ ఉన్నచోటికిచ్చి చనిపోయిందని నిర్థారించుకుని అక్కడినుండి పారిపోయాడు. తెల్లవారిన తరువాత స్థానికుల సమాచారం మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు వివిధ కోణాల్లో విచారణ ప్రారంభిచారు. జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు స్థానికంగా సి.సి. కెమెరాల తనిఖీతో పాటు స్థానికంగా మనుష్య సంచారంపై సెక్యూరిటీ సిబ్బందిని, వాహనదారులను విచారించి హత్యకు పాల్పడింది గజ్జెలనరేశ్ అయి వుండవచ్చునని అనుమానించారు. హత్యచేసిన తరువాత గజ్జెల నరేశ్ తిరిగి సోమవారం అదేప్రాంతంలో తిరుగుతుండగా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలువిషయం బయటపడింది. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేసినట్లు బాలానగర్ జోన్ డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు. హత్యకేసును త్వరితగతిన విచారణ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్న జీడమెట్ల పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆర్. ప్రేమ్‌సాగర్, కానిస్టేబుళ్లు నరేశ్, రవిలకు నగదు బహుమతిని అధికారుల సమక్షంలో డిసిపి సురేశ్‌కుమార్ అందజేశారు.

# బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్‌తో లండన్ కార్పొరేటర్ కార్తిక్ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్‌ను హైదరాబాద్ కార్యాలయంలో సోమవారం యునైటెడ్ కింగ్‌డమ్ లండన్ కార్పొరేటర్ కార్తిక్ బొంకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాయబార కార్యాలయ పనితీరు,దాని ప్రజాప్రయోజన కార్యక్రమాలు,వాణిజ్య సంబంధాలు, విద్యార్థుల అవకాశాల గురించి చర్చిం చారు. అంతేగాక రెండు దేశాల మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలకు నిరంతర సహకారం అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ హైకమిషనర్ గారెత్ సమయం ఇచ్చి చర్చలకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 'యుఐ' ప్రీ రిలీజ్

సూపర్ స్టార్ ఉపేంద్ర మచ్ ఎవైటెడ్ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌ట్రీమ్ గంజా యువ ది మూవీతో అలరించ దానికి సిద్ధంగా వున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్ వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 20న విడుదలకానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన, నిర్మాత




ఎస్ కే ఎన్ అతిధులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సూపర్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ముందుగా తెలుగు ఇండస్ట్రీకి కృతజ్ఞతలు. ఇండియానే కాదు.. వరల్డ్ నే షేక్ చేస్తుంది టాలీవుడ్. 1000 కోట్లు, 2000 కోట్లు సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ కొడుతున్నారు. అయునప్పటికీ ఒక చిన్న టాలెంట్ ని చూసి కూడా గొప్పగా ఆదరిస్తున్నారు. దానికి నేనే నిదర్శనం. మీ ప్రేమను చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. బుచ్చిబాబు ఉప్పెన సినిమా చూసి షాక్ అయ్యాను. ఆయన ఫస్ట్ సినిమాలా అనిపించలేదు. రామ్ చరణ్‌తో నెక్స్ట్ ఫిల్మ్ చేస్తున్నారు. ఐ విష్ హిం ఆల్ ద వెరీ బెస్ట్. బేబీ సినిమా నాకు చాలా నచ్చింది. అలాంటి ఆలోచన దర్శక నిర్మాతలకు ఎలా వచ్చిందో అని ఆశ్చర్యపోయాను. నిర్మాత ఎస్ కే ఎన్ కి ఆల్ ది వెరీ బెస్ట్. వారు ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. తెలుగుఆడియన్స్‌కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నేను 20 ఏళ్ల క్రితం చేసిన సినిమాల్ని ఇంకా గుర్తుపెట్టుకుని నన్ను ఇంత గొప్పగా ఆదరిస్తున్నారు. మీ అందరి ప్రేమ, ప్రోత్సాహందుస్తుంటే ఇంకా అద్భుతమైన సినిమాలు తీయాలని తపన కలుగుతుంది. ఈ గొప్పతనం అంతా ప్రేక్షకులదే. నిర్మాత కె.పి శ్రీకాంత్‌కి ఈసినిమా ఐడియా చెప్పాను. ఆయన లహరి లాంటి గొప్ప సంస్థని తీసుకొచ్చారు. ఇలా అందరూ కలిసి ఈ సినిమాని ఒక అద్భుతంగా మార్చారు. ఇది రెగ్యులర్ ఫిల్మ్ లాగా ఉండదు. ఒక కొత్త సినిమాని ఎక్స్పీరియన్స్ చేస్తారు. ఇది ఒక ఇమేజినరీ వరల్డ్ లా ఉంటుంది. మ్యూజిక్ డైరెక్టర్ అజినీస్, ఆర్ డైరెక్టర్ శివ కుమార్, కెమెరామెన్ వేణు, ప్రజ్వల్, ఫైట్ మాస్టర్స్ రవివర్మ థ్రిల్లర్‌మంజు ఇలా అందరూ వచ్చి నా విజన్ కి హెల్ప్ చేశారు. రేష్మ ఎక్స్ట్రార్డినరీగా పెర్ఫార్మ్ చేసింది. తనకి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది. రాంబాబు అన్ని సాంగ్స్ బ్రహ్మాండంగా రాశారు. పార్థసారథి ఈ సినిమాని ఒక తెలుగు సినిమాలాగే ప్రజెంట్ చేశారు. నేను చూసుకున్నప్పుడు కన్నడ ఒరిజినలా తెలుగు ఒరిజినలా అనే డౌట్ వచ్చింది. నాకు చిరంజీవి ఫ్యామిలీతో 30 ఏళ్లుగా అనుబంధం ఉంది. ఆయనతో ఒక సినిమా చేయాలని వన్ ఇయర్ ట్రావెల య్యాను. అప్పుడే తెలుగు ఇండస్ట్రీ స్పెషాలిటీ అర్థమైంది. ఇక్కడ చాలా కష్టపడి ఎన్నో వెర్షన్స్ రాసి ఒక సీను తీస్తారు. ఇక్కడ చాలా నేర్చుకున్నాను. అల్లు అరవింద్ ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. అది మాకు చాలా స్పెషల్. యు ఐ సినిమా ఒక మెటఫరికల్‌గా ఉంటుంది. ఇందులో సింబాలిజం ఉంటుంది. ఆడియన్స్ మీద కాన్ఫిడెన్స్‌తో ఈ సినిమాని చేశాను. ఈ సినిమాని మీరందరూ డీకోడ్ చేస్తారు. కల్ట్ అనేది ఆడియన్స్‌లోనే ఉంది.

# 'బచ్చల మల్లి' ట్రైలర్ లాంచ్

హీరో అల్లరి నరేష్ బచ్చల మల్లి మునుపెన్నడూ చూడని రగ్గడ్ అవతార్‌లో కనిపిస్తున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ రస్టిక్ యాక్షన్ డ్రామా ఈ నెల 20న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.




బచ్చల మల్లి (అల్లరి నరేష్) వర్షంలో అపస్మారక స్థితిలో పడివున్న సీన్ తో ట్రైలర్ ఆసక్తికరంగా ఓపెన్ అయ్యింది. రావు రమేష్ పోషించిన పోలీసు అధికారి పాత్ర బచ్చల మల్లి నిర్లక్ష్య ప్రవర్తనను హైలైట్ చేసే కీలకమైన సంఘటనలను వివరిస్తాడు ఒకటి సత్యవరం జాతరలో జనంతో అతని హింసాత్మక ఘర్షణ, మరొకటి అతను వేశ్య కోసం పోలీసులపై దాడి చేయడం. అతని ఫెరోషియస్ గతం ఉన్నప్పటికీ, ఒక అమ్మాయి అతని జీవితంలోకి ప్రవేశించడంతో మార్పుకు దారితీస్తుంది. అయితే వీరి బంధాన్ని ఆమె తండ్రి వ్యతిరేకిస్తున్నాడు. ఏదో ట్రైట్ చూడటంతో ట్రైలర్ ఎక్స్ యిటింగ్ ముగుస్తుంది. ఈ ట్రైలర్ ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది.

అల్లరి నరేష్ బోల్డ్, రగ్గడ్ మొండి పట్టుదల గల పాత్రలో అదరగొట్టారు. ఈ పాత్ర కోసం పూర్తి మేకోవర్‌అయ్యారు. పవర్ ఫుల్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. అమృత అయ్యర్ ప్రేమికురాలిగా అద్భుతంగా కనిపించింది. ఈ ట్రైలర్‌లో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్షతో సహా ఇతర ప్రముఖ నటీనటులు కూడా ఉన్నారు. సుబ్బు మంగాదేవి ఇంటెన్స్ కథను తీసుకుని, గొప్ప ఎంగేజ్‌మెంట్ తో ప్రజెంట్ చేశారు. కథనం ప్రారంభం నుండి ముగింపు వరకు కట్టిపడేస్తుంది. రిచర్డ్ ఎం నాథన్ సినిమాటోగ్రఫీ, విశాల్ చంద్రశేఖర్ బీజీఎం అద్భుతంగా వున్నాయి. హాస్య మూవీస్ హై ప్రొడక్షన్ వాల్యూస్ ట్రైలర్‌లో స్పష్టంగా కనిపిస్తాయి. చోటా కె. ప్రసాద్ ఎడిటింగ్ షార్ప్‌గా వుంది. సుబ్బు మంగదేవి కథ, సంభాషణలు రాశారు, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లేను నిర్వహించగా, అదనపు స్క్రీన్‌ప్లేకి విశ్వనేత్ర సహకారం అందించారు. టీజర్ భారీ అంచనాలను సృష్టించగా, ట్రైలర్ ఆ అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా టీజర్ చూసి నరేష్‌కి ఫోన్ చేశాను. ఈ సినిమా కోసం ఏదైనా చేయాలనే ఉందని చెప్పాను. సినిమా ఖచ్చితంగా హిట్ అయిపోయింది, అది బ్లాక్ బస్టరా, ఏ రేంజ్ అనేది టైం డిసైడ్ చేస్తుందని చెప్పాను. నాకు నేనుగా ఈవెంట్‌కి వచ్చాను. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. నరేష్ హిట్ కొడతాడనే నమ్మకం ఆడియన్స్‌లో కూడా వచ్చేసింది. సుబ్బు నాఫేవరెట్ అసిస్టెంట్ డైరెక్టర్. మజ్ను సినిమా చేస్తున్నప్పుడు తను నా వన్ మేన్ ఆర్మీ. ఏ అవసరం ఉన్నా తననే అడిగేవాణ్ణి. ఆ సినిమా సక్సెస్‌లో సగం క్రెడిట్ తనది కూడా. అప్పుడే తను డైరెక్ట్ అయిపోతాడని చెప్పాను. తన జర్నీ చూసినప్పుడు చాలా ఆనందంగా ఉంది. బచ్చలమల్లి చూసినప్పుడు సుబ్బుకి తన బలం దొరికిందని అనిపించింది.

# యువి క్రియేషన్స్‌లో 'ఘాటి'

క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ ఘాటీలోని గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇది పాన్‌ఇండియా సంచలనం బాహుబలి తర్వాత, అనుష్క నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మరో పాన్‌ఇండియా మూవీ. యువి క్రియేషన్స్ సమర్పణలో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మిస్తున్నారు. వేదం బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత అనుష్క-క్రిష్ కలయికలో వస్తున్న రెండవ చిత్రం ఘాటి, ఇది గ్రేట్ క్రియేషన్స్‌తో కలిసి అనుష్క నాల్గవ సినిమా. గ్లింప్స్‌తో క్యురియాసిటీని క్రియేట్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు విడుదల తేదీని అనౌన్స్ చేశారు ఏప్రిల్ 18న ఈ చిత్రం వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. సమ్మర్ రిలీజ్‌కి పర్ఫెక్ట్ టైం. ఈ అనౌన్స్మెంట్ క్రిష్, అనుష్క, ఫిల్మ్ మేకర్స్‌తో కూడిన ఫన్ వీడియో ద్వారా వచ్చింది. పాన్‌ఇండియా మూవీ కోసం సమ్మర్ రిలీజ్ సరైన సీజన్. విడుదల తేదీ పోస్టర్‌లో అనుష్క చీర కట్టుకుని టెర్రిఫిక్ లుక్‌లో కనిపించింది. చేతిలో తుపాకీతో కొండపై నిలబడి, ఆమె శరీరం అంతటా చెల్లాచెదురుగా ఉన్న రక్తపు గుర్తులతో, ఇంటెన్స్ లుక్‌ని ప్రజెంట్ చేస్తోంది. విక్టిమ్, క్రిమినల్, లెజెండ్ అనే ట్యాగ్‌లైన్‌త ఘాటీ అద్భుతమైన కథనాన్ని, మానవత్వం, మనుగడ , ముక్తికి హామీ ఇస్తుంది. క్రిష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం విసెరల్, యాక్షన్‌ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్‌టీమ్ పని చేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు ఎడిటర్. చింతకింది శ్రీనివాసరావు కథ అందించగా, సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. ఈ చిత్రం హై బడ్జెట్‌తో, అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది.



# 'ప్రణయ గోదారి' దర్శకుడు విఘ్నేశ్ సక్సెస్ మీట్

సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా తెరకెక్కిన ప్రణయ గోదారి చిత్రం డిసెంబర్ 13న రిలీజ్ అయింది. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందిన ప్రణయ గోదారి మూవీని పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మించారు. ఈ సినిమాకు ఆడియెన్స్ నుంచి మంచి ఆదరణ దక్కింది. చిత్రాన్ని ఇంతలా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు, మీడియాకు థాంక్స్ చెప్పేందుకు ప్రణయగోదారి టీం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దర్శకుడు విఘ్నేష్ మాట్లాడుతూ, చిన్న చిత్రమైనా పెద్ద హిట్ అందించిన ఆడియెన్స్, మీడియాకి థాంక్స్. సినిమా చూసిన ప్రతీ ఒక్కరూ టీంను అభినందించారు. విజువల్స్, పాటలు ఇలా ప్రతీదాని గురించి మాట్లాడారు. కొత్త టీం అయినా చాలా బాగా చేశారని మెచ్చుకున్నారు. ఆడియెన్స్ ఫీడ్ బ్యాక్ విని మాకు చాలా ఆనందమేసింది. ప్రేక్షకులు బాగానే ఉందని అన్నారు. కానీ మీడియా వారు ఎలాంటి రివ్యూలుఇస్తారో అని అనుకున్నాం. మీడియా కూడా మా మూవీని మెచ్చుకుంది. ఇంతపెద్ద విజయాన్ని అందించిన ప్రతీఒక్కరికీ థాంక్స్ అని అన్నారు. హీరోయిన్ ప్రియాంక ప్రసాద్ మాట్లాడుతూ, మా సినిమాను అందరూ మెచ్చుకుంటున్నారు. నా పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. నాకు ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. సదన్‌సెట్‌లో మా అందరినీ నవ్విస్తూ ఉంటారు. సాయి కుమార్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. మా సినిమాకు ఇంతప్రేమను ఇస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. సంగీత దర్శకుడు మార్కండేయ మాట్లాడుతూ, మా ఈ చిన్న ప్రయత్నాన్ని అందరూ ఆదరిస్తున్నారు. మా సినిమా జనాల్లోకి తీసుకెళ్లడంలో మీడియా ముఖ్య పాత్రను పోషించింది. నేను ఇచ్చిన పాటలను అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. మా సినిమాను ఇంత బాగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. నటుడు సునీల్ రావినూతల మాట్లాడుతూ, మా సినిమాకు అన్ని చోట్లా పాజిటివ్ టాక్‌వచ్చింది. చాలారోజుల తరువాత అందమైన ప్రేమ కథా చిత్రాన్ని చూశామని అంటున్నారు. కథకు తగ్గ విజువల్స్, పాటలు ఉన్నాయని అన్నారు. మార్కండేయ పాటల్ని అందరూ మెచ్చుకుంటున్నారు. మాచిత్రానికి ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ఆడియెన్స్‌కు థాంక్స్.








# డాన్ పిక్చర్స్‌లో శివకార్తికేయన్

ట్యాలెంటెడ్ హీరో శివకార్తికేయన్ తన మైల్ స్టోన్ 25వ మూవీ కోసం నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ సుధా కొంగరతో కొలాబరేట్ అవుతున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీలో జయం రవి, అథర్వ, శ్రీలీల కీ రోల్స్ పోషించనున్నారు. ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్ బ్యానర్ పై ఆకాష్ బాస్కరన్ గ్రాండ్‌గా నిర్మించనున్నారు. ఈ మచ్ అవైటెడ్ మూవీని మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ఆకాష్ బాస్కరన్ మాట్లాడుతూ, మా ప్రొడక్షన్ నం.2 చిత్రాన్ని తన అసాధారణ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రతిభావంతుడైన హీరో శివకార్తికేయన్‌తో గ్రాండ్‌గా నిర్మిస్తున్నందుకు ఆనందంగా వుంది. శివకార్తికేయన్ 25వ చిత్రాన్ని నిర్మించడం మాకు గొప్ప సంతోషాన్ని ఇస్తోంది. ఈ మైల్ స్టోన్ ప్రాజెక్ట్ జాతీయ అవార్డు విన్నర్ డైరెక్టర్ సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్నారు. ఇది అత్యంత భారీ అంచనాల చిత్రాలలో ఒకటిగా నిలుస్తోంది. అసాధారణమైన కథలను ఎంచుకునే నటులు జయం రవి, అథర్వ, శ్రీలీల ఈ ప్రాజెక్ట్‌లో చేతులు కలపడం మాకు సంతోషంగా ఉంది. ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరిస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చనున్నారు. ఇది బి.జు. ప్రకాష్‌కి 100వ సినిమా కావడం మరింత ప్రత్యేకం. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని మీకు హామీ ఇస్తున్నాము అన్నారు. నటీనటులు: శివకార్తికేయన్, జయం రవి, అథర్వ, శ్రీలీల, రచన, దర్శకత్వం: సుధా కొంగర, నిర్మాత: ఆకాష్ బాస్కరన్, బ్యానర్: డాన్ పిక్చర్స్, సంగీతం: జీవి ప్రకాష్ కుమార్, డీవోపీ: రవి కె. చంద్రన్ పీఆర్వో: వంశీ శేఖర్.



# అందరికి నచ్చే మూవీ 'విడుదల-2'

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన విడుదల 1 చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం విడుదల2. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాత, శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు కాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌ల్లో భాగంగా హీరో విజయ్ సేతుపతి, హీరోయిన్ మంజు వారియర్ ఆదివారం హైదరాబాద్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా చిత్రం యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ, విడుదల2 సినిమాలో నటించడం ఎంతో గర్వంగా ఉంది. తెలుగు ప్రేక్షకులకు ఇచ్చే సపోర్ట్ ఎంతో గొప్పగా ఉంటుంది. ఇటీవల నా మహారాజా చిత్రాన్ని సూపర్‌హిట్ చేశారు. ఆ కోవలోనే విడుదల2 కూడా మిమ్ములను ఎంతగానో అలరిస్తుందనే నమ్మకం వుంది. ఇళయరాజా సంగీతం ఈ చిత్రానికి బాగా ప్లస్ అవుతుంది. అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాలి. అందరిని ఎంతో సంతృప్తి పరిచే చిత్రమిది అన్నారు. నిర్మాత రామారావు మాట్లాడుతూ, విడుదల2 ప్రమోషన్స్ కోసం వచ్చిన నట దళపతి విజయ్‌సేతుపతి, సహజ నటి మంజు వారియర్‌కు నా ధన్యవాదాలు. భారతదేశంలోని హీరోలందరూ వెట్రీమారన్ దర్శకత్వంలో నటించాలని కోరుకుంటారు. అలాంటి దర్శకుడు, విజయ్ సేతుపతి కలయికలో రాబోతున్న ఈ సినిమా ఎలా ఉంటుందో.. మిమ్ములను ఎలాంటి ప్రపంచంలోకి తీసుకవెళుతుందో డిసెంబరు 20న థియేటర్స్‌లో చూడబోతున్నారు. అందరూ ఇది తమిళ సినిమా అనుకుంటున్నారు. కానీ ఇది తెలుగు నెటివిటికి దగ్గరగా వున్న సినిమా. మన తెలుగు నాట జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా, తెలుగు నాట ఉన్న సమస్యలను బేస్ చేసుకుని వెట్రీమారన్ తీసిన సినిమా ఇది. ఈ చిత్రానికి ఇళయారాజా గారు ఆయన సంగీతంతో ప్రాణం పోశారు. పీటర్ హెయిన్ ఫైట్స్ ఈ చిత్రానికి హైలైట్‌గా ఉంటాయి. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాట ఘట్టాలు ఈ చిత్రంలో ఉంటాయి. ఈ చిత్రం 257 రోజులు షూటింగ్ జరిగితే ఈ చిత్రం కోసం 127 రోజులు విజయ్ సేతుపతి షూట్ చేశారు. ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో సంచలన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందిఅన్నారు. మంజు వారియర్ మాట్లా డుతూ, ఈ చిత్రం ప్రమోషన్‌లో పాల్గొనటంహ్యాపీగా ఉంది. ఈ సినిమా నా కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైనది. గతంలో అసురన్ సినిమాకు వెట్రీమారన్ దర్శకత్వంలో పని చేశారు.



# బంగారు బాబు కొడుకు నిశ్చితార్థం

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎన్నెన్నో ప్రతిష్టాత్మక చిత్రాలకు ఫైనాన్స్ చేసిన ప్రముఖ ఫిలిం ఫైనాన్సర్, ఆర్ సెక్యూర్డ్ ఫైనాన్స్ అధినేత బంగారు బాబు (ఈ.వి. రాజారెడ్డి) చిన్న కుమారుడు క్రాంతి రెడ్డి నిశ్చితార్థం ప్రముఖ పారిశ్రామికవేత్త సీతా రామిరెడ్డి రామ సీత దంపతుల కుమార్తె శిరీషతో హోటల్ తాజ్ కృష్ణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ, సినీ, వ్యాపార, ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులకు అభినందనలు తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమలోని ప్రముఖ నిర్మాతలు, దర్శకులు అందరి తోటి విశేషమైన అనుబంధం కలిగిన బంగారు బాబు.. కుమారుని నిశ్చితార్థ మహోత్స వానికి చలనచిత్ర ప్రముఖు లందరూ తరలి రావడం విశేషం. ఈ కార్య క్రమానికి ప్రముఖ నిర్మాతలు కె. ఎస్.రామారావు, సి.కళ్యాణ్, శ్యాం ప్రసాద్ రెడ్డి, పోకూరి బాబురావు, సునీల్ నారంగ్, కె.అచ్చిరెడ్డి, జెమినీ కిరణ్, సాహు గార్లపాటి, డాక్టర్ కే. వెంకటేశ్వర రావు, మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు రవి, ఎర్నేని నవీన్, డి.వి.వి. దానయ్య, బెల్లంకొండ సురేష్, కె రాధా మోహన్, సితార ఎంటర్టైన్మెంట్స్ వంశీ, యు వి క్రియేషన్స్ విక్కీ, ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ పి.డి. ప్రసాద్, లగడపాటి శ్రీధర్, ఆంధ్రజ్యోతి ఎం.డి.రాధాకృష్ణ, గోపిఆచంట, ప్రముఖనటులు చక్రపాణి, వడ్డే నవీన్, కిరణ్ అబ్బవరం, నవభారత్ బాలాజీ , మాగంటి సుధాకర్, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, ఎస్వీ కృష్ణారెడ్డి, మెహర్ రమేష్, సంపత్ నంది తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అత్యంతవైభవంగా జరిగిన ఈ వేడుకకు ఇంతమంది సినీ ప్రముఖులు హాజరు కావటం చలనచిత్ర పరిశ్రమలో ఫైనాన్సర్‌గా బంగారు బాబుకు ఉన్న గుర్తింపు, గౌరవాలకు నిదర్శనం అని విచ్చేసిన ప్రముఖులందరూ అభినందించారు.



# 'ఫియర్' సక్సెస్ మీట్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటించిన సినిమా ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్స్ డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మించారు. సుజాత రెడ్డి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా.హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందించారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించారు. ఫియర్ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డ్సలను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన ఈ సినిమా రిలీజైన అన్ని సెంటర్స్‌లో సూపర్ హిట్ టాక్‌తో రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఫియర్ సినిమా సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ ఐ అంద్రూ మాట్లాడుతూ, హరిత స్క్రీన్‌ప్లే బేస్డ్‌గా ఫియర్ సినిమాను రూపొందించారు. ఆమె కథ నెరేట్ చేసి డిస్కషన్స్ చేసేప్పుడే ఈ చిత్రానికి అవార్డ్స్ వస్తాయని అంచనా వేశాను. ఫియర్‌లో మంచి స్క్రీన్ ప్లే ఉందని, ఇటీవల తెలుగు సినిమాల్లో ఇలాంటి స్క్రీన్ ప్లేతో సినిమా రాలేదని ప్రశంసలు రివ్యూస్‌లో కూడా వచ్చాయి. సస్పెన్స్ థ్రిల్లర్ కథలో ఓ మెసేజ్ కూడా చెప్పారు హరిత మా మూవీని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్ అన్నారు. నటుడు అప్పాజీ అంబరీష్ మాట్లాడుతూ, ఫియర్ సినిమా మంచి సైకలాజికల్ థ్రిల్లర్ అనే పేరొచ్చింది. ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ వస్తోంది. మీడియా మిత్రులు మా సినిమా ప్రమోషన్‌కు బాగా సపోర్ట్ చేశారు. ప్రేక్షకుల దగ్గరకు మా సినిమాను తీసుకెళ్లారు. హరిత, అభి మమ్మల్ని సొంత మనుషుల్లా చూసుకున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ వేదికకు తాత పాత్రలో నటించాను. అన్ని వర్గాల ప్రేక్షకులకు మా ఫియర్ సినిమా నచ్చడం సంతోషంగా ఉంది అన్నారు. నటుడు షానీ మాట్లాడుతూ, ఫియర్ సినిమాలో బూచోడు క్యారెక్టర్ చేశాను. ఆ క్యారెక్టర్‌కు నేను బాగా సెట్ అవుతానని హరిత నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. ఈ అవకాశం ఇచ్చిన హరిత, అభికి థ్యాంక్స్ అన్నారు. ప్రొడ్యూసర్ ఏఆర్ అభి మాట్లాడుతూ, ఫియర్ సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్. 14న కంఫర్ట్‌గా రిలీజ్ చేసేందుకు రెడీ అయ్యాం. అయితే 13వ తేదీన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి జరిగిన విషయంలో మేము ఆయన అభిమానులుగా, ఇండస్ట్రీకి చెందిన వారుగా చాలా బాధపడ్డాం. ఆయన విషయంలో ఏదైన దురదృష్టకరమైనది జరిగితే సినిమా రిలీజ్ కూడా పోస్ట్ పోన్ చేయాలని అనుకున్నాం. అయితే అదృష్ట వశాత్తూ అల్లు అర్జున్ బెయిల్‌పై బయటకు వచ్చారు. డిస్ట్రిబ్యూటర్స్ ఫోన్ చేసి మంచి ఫీడ్‌బ్యాక్ ఇస్తున్నారు. 150 థియేటర్స్‌లో సినిమాను రిలీజ్ చేశాం. మేము రిలీజ్ చేసిన ప్రతి సెంటర్‌లో సినిమా స్క్రీనింగ్ అవుతోంది. కలెక్షన్స్, ప్రేక్షకుల స్పందన బాగున్నాయి. ముఖ్యంగా మా డైరెక్టర్ హరిత గురించి చెప్పాలి. ఆమె ఈ సినిమాను ఎంతో క్రియేటివ్‌గా తెరకెక్కించిన విధానం చూసి ఆశ్చర్యపోయాను. నా వైఫ్ హరితలో ఇంత ప్రతిభ ఉందా అనిపించింది. డైరెక్టర్‌గా ఆమె నాకు హిట్ సినిమా ఇచ్చినందుకు థ్యాంక్స్ చెబుతున్నా.





# బరువు తగ్గి అందాల పోటీలో నెగ్గింది..

అధిక బరువు... ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. 40 ఏళ్ల చాందినీ సింగ్ విషయంలో కూడా అలాగే జరిగింది. ఒకానొక సమయంలో వంద కిలోలకు పైగా బరువు పెరిగిన ఆమెను.. వివిధ రకాల ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. అయినా వాటిని జయించి, బరువు తగ్గి నాజూగ్గా మారింది. ఈ ఆత్మవిశ్వాసమే.. ఆమె అందాల పోటీల వైపు అడుగులు వేసింది. ఇటీవలే 'మిసెస్ గ్రాండ్ యూఎస్ఏ 2024' కిరీటం నెగ్గిన ఆమె.. ప్రస్తుతం మిసెస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ యూఎస్ఏ 2024 పోటీలో నిలిచింది. సాధించాలన్న పట్టుదల ఉంటే ఏది మన విజయానికి అడ్డుకాదని నిరూపించిన చాందిని స్ఫూర్తి గాథ ఇది!

భారతీయ మూలాలున్న చాందిని సియాటెల్లో స్థిరపడింది. ఇల్లాలిగా, తల్లిగానే కాదు.. వ్యాపారవేత్తగానూ పేరు సంపాదించిందామె. ప్రస్తుతం తారే అనే పిల్లల ఫుట్వేర్ బ్రాండ్‌కు సహ వ్యవస్థాపకురాలిగా కొనసాగుతోంది. అయితే గర్భం ధరించక ముందు తన ఆరోగ్యంపై అంత శ్రద్ధ పెట్టేది కాదు చాందిని. ఈ నిర్లక్ష్యమే తన అధిక బరువుకు కారణమైందని చెబుతోందామె.


**118 కిలోల బరువుతో..!** కుటుంబ, బాధ్యతల్లో పడిపోయి నా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేశా. తీసుకునే ఆహారం విషయంలోనూ నిర్లక్ష్యంగా ఉండేదాన్ని ఇదే కొన్నాళ్లకు నేను విపరీతంగా బరువు పెరిగేందుకు కారణమైంది. ఒకానొక దశలో 118 కిలోలకు చేరుకున్నారు. నాకు సరిపోయే దుస్తులు దొరకడం కూడా కష్టమయ్యేది. దాంతో కొలతలిచ్చి మరీ కుట్టించుకునేదాన్ని. ఇక నాకున్న పీసీఓఎస్ సమస్య కారణంగా గర్భం ధరించడం కూడా కష్టమైంది. ప్రెగ్నెన్సీ వచ్చాక మధుమేహం, రక్తపోటు, ఊబకాయం.. తదితర సమస్యలు చుట్టుముట్టాయి. దీనితో డాక్టర్ సలహా ప్రకారం రెండు, మూడు త్రైమాసికాలు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. దీంతో శారీరక శ్రమ ఎక్కువ బరువు పెరిగిపోయా. ఇక పాపాయి పుట్టాక ఇంకా బరువు పెరిగా, ఇలా అధిక బరువు కారణంగా చుట్టుముట్టిన ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవాలంటే కచ్చితమైన ఆహార నియమాలు పాటించడం, వ్యాయామాలు చేయడం తప్పనిసరి అని వైద్యులు చెప్పారు. దాంతో నా లైఫ్ స్టైల్ మార్చుకోవాలన్న పట్టుదల పెరిగింది.. అంటూ చెప్పుకొచ్చింది.

**ఆహారం.. వ్యాయామం:** చాలామంది, నాజూగ్గా అందంగా కనిపించ డానికే బరువు తగ్గుతారు. కానీ తాను వీటితో పాటు తనకున్న ఆరోగ్య సమస్యల గురించి చెబుతోంది. బరువు తగ్గాలని నిర్ణయించుకున్న మరుక్షణం నుంచి దీని కోసం ఏమేం చేయాలో తెలుసుకోవడం మొదలు పెట్టిన నిపుణుల సలహా మేరకు తీసు కోవాల్సిన ఆహార నియమాలను ప్లాన్ చేసుకున్నా. త్వరగా బరువు తగ్గడం కంటే ఒక క్రమ పద్ధతిలో నిదానంగా తగ్గడమే ఆరోగ్యకరమని తెలుసు కొని.. అందుకు తగిన దీర్ఘకాలిక లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకున్నా. అన్నం, రోటీ, పన్నీర్, చికెన్.. రోజువారీ రోజువారీ మెనూలో చేర్చుకునేదాన్ని. అలాగని నాకు నచ్చిన పదార్థాలను పక్కన పెట్టలేదు. వాటినే ఆరోగ్యకరంగా తీసుకోవడం మొదలుపెట్టా. ఏది ఎంచుకోవాలో ప్రొటీన్లుఫైబర్ ఎక్కువగా, క్యాలరీలు తక్కువగా ఉండేలా జాగ్రత్తపడ్డా. ఇక బయట తినడం చాలావరకు తగ్గించేశా. జంక్ ఫుడ్ పూర్తిగా పక్కన పెట్టేశా. వీటన్నింటితో పాటు ఎక్కువసార్లు తక్కువ మోతాదులో ఆహారం తీసుకోవడం నాకు మేలు చేసింది.

**ఇక వ్యాయామాల విషయానికొస్తే..** వాకింగ్, జాగింగ్, కార్డియో, బరువులెత్తడం.. స్థిర సాధన చేశాను. అయితే ఒక్కోసారి వర్కవుట్ వల్ల గాయాలయ్యేవి.. అలసటగా అనిపించేది.. అప్పుడు కాస్త నిరాశ పడినా.. పాజిటివిటీతో ముందుకు సాగాను. వీటన్నింటి ఫలితంగానే కొన్నేళ్లలోనే 48 కిలోలు తగ్గాయి.. 70 కిలోలకు చేరుకున్నాయి. దీంతో రక్తపోటు, మధుమేహం, అధిక బరువు.. ఇలా అన్ని సమస్యలూ అదుపులోకొచ్చాయి.. అంటోంది చాందిని.



**అందాల రాణిగా!** అధిక బరువును తగ్గించుకొని.. ఆరోగ్యాన్ని పెంచుకున్న చాందిని.. తనలో వచ్చిన శారీరక మార్పులను చూసి మురిసిపోయింది. అప్పటిదాకా ఒక రకమైన ఆత్మన్యూనతతో, అభద్రతా భావంతో నలిగిపోయిన ఆమెలో ఈ మార్పులు ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. కంఫర్ట్ జోన్ నుంచి బయటికొచ్చి ఏదైనా సాధించ గలననే నమ్మకాన్ని పెంచుతుంది. ఈ పాజిటి విటీనే తనను అందాల పోటీల వైపు అడుగు లేయించిందని చెబుతోంది బ్యూటిఫుల్ మామ్.( ప్రస్తుతం నాకు 30 ఏళ్లు. ఈ వయసులో కొంత మంది మహిళలు ఏది సాధించ లేమనుకుంటారు. కానీ మన తపనను నెరవేర్చుకోవడానికి వయసు అడ్డు కాదని నిరూపించాలను కున్నా. ఈ విధంగానే 'మిసెస్ గ్రాండ్ యూఎస్ఏ' పోటీల గురించి తెలిసింది. వెంటనే దీనికి దరఖాస్తు చేసుకున్నా. అయితే కిరీటం గెలుస్తానని ఊహించలేదు. నా ఆత్మవిశ్వాసం, కుటుంబ ప్రోత్సాహమే నాకు ఈ విజయాన్ని అందించాయి..' అంటూ ఈ బ్యూటీ క్వీన్.. ఇటీవలే ముగిసిన ఈ పోటీల్లో కిరీటం.. వేదికపై మరోసారి తన ఆత్మవిశ్వాసాన్ని చాటు కుంది. ప్రస్తుత 'మిసెస్' గ్రాండ్ ఇంటర్నేషనల్ యూఎస్ఏ 2024' అందాలపోటీల్లో టాప్8లో పోటీ పడుతోంది అందాలరాశి. ◻



## తిరుప్పావై

## 2వ పాశురము

వైయత్తు వాల్వీర్గాళ్! నాముమ్
సమ్ పావైక్కు
షెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో,
పాఱ్కడలుళ్
పైయత్తుయిన్ఱ పరమ పడిసాడి,
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్
నాట్కాలే నీరాడి
మైయిట్టెళుతోమ్ మలరిట్టు
నాముడియోమ్
శెయ్యాదన శయ్యోమ్ తీక్కుఱళై
చ్చెన్ఱోదోమ్,
ఐయుముమ్ పిచ్చైయు
మాన్దనైయమ్ కైకాట్టి,
ఉయ్యుమాఱెణ్ణి యుకన్దేలో
రెమ్బావాయ్

ఈ లోకములో ఆనందం అనుభవింపదలచిన గోపికలారా! ఈ వ్రతమునకు చేయవలసిన కార్యక్రమములను వివరంగా వినండి. పాలసముద్రములో నిదురించుచున్న పరాత్పరుని యొక్క పాదముల గురించి మెల్లగా పాడుదాం. తెల్లవారు ఝూముననే స్నానము చేసి, కన్నులను కాటుకతో అలంక రెంచక పూలను తలలోముడవక, ఇతరులకు, బాధలు కలిగించు. మాటలు అనక జ్ఞానులు తృప్తి పొందువరకు భిక్షను ఇచ్చి జీవించు విధానమును అలవాటు చేసుకొను కొందము. ఇదంతా విని మీరు ఆనందించాలని నా కోరిక అని గోపిక ఇతర గోపికలను ఆహ్వానిస్తున్నది.

ఫలం: "మంచి చెడుల విషయం తెలుసుకొనే జ్ఞానం"

# ఈ మాసంలో ముగ్గేద్దాం!

**ధనుర్మాసం వచ్చిందంటే చాలు తెలుగునాట నెలపట్టడం మొదలవుతుంది. రోజుకో ముగ్గు.. ఎవరిది బాగుంది? నీదా..నాదా? పెద్ద ముగ్గు ఎవరిది అంటూ ఎన్ని పోలికలో ఊరంతా సందడిగా మారిపోతుంది. ఇంతకీ ఎప్పటిదీ ముగ్గు? ఈ సంప్రదాయానికి ఆధునిక యుగంలో చోటుందా? తెలుసుకుందాం..**

తెల్లవారుజామున ఇంకా సూర్యుని జాడైనా కనిపించదు. ఆ సమయంలో వాకిలిని శుభ్రం చేసి, చక్కగా కళ్లాపి జల్లి.. అందమైన ముగ్గును వేస్తుంది ఇల్లాలు. ఏ పనైనా దాని తరవాతే. తెల్లారకముందే వేసే ముగ్గు. చీకటి నుంచి వెలుగులోకి ప్రయాణానికి సూచికగా భావిస్తారు. దైవమంటే నమ్మకం ఉన్నా లేకపోయినా.. ఈ సృష్టిని నడిపే ఓ శక్తి మాత్రం ఉందని అనాదిగా నమ్ముతున్న మాటే! ఆ శక్తినీ.. భూమాతనీ ఆరాధించే మార్గంగానూ 'ముగ్గు'నునమ్ముతారు. ఇప్పటికీ వేడుకలు, పండుగలు, పూజలు.. ఏవైనా రంగవల్లిక వేయడం పరిపాటి.. వీటి ఉనికి రాతియుగం నుంచే ప్రారంభమైంది. పైగా భారతీయ సంప్రదాయంలో ఎదుటివారి కడుపు నింపడం.. దేవుడి సేవ ఒకటేనని భావిస్తారు.కలిగినవారు ఎంతమందికైనా భోజనం పెట్టగలరు. మరి లేనివాళ్లు? ఏ జీవికి తిండి పెట్టినా అదే పుణ్యం. పైగా సృష్టిలో ఒక జీవి మరో జీవిమీద ఆధారపడి జీవిస్తుంది. అలా మనకు పరోక్షంగా సాయపడే సూక్ష్మజీవులు, పక్షుల కడుపు నింపొచ్చని బియ్యప్పిండినే అందమైన ముగ్గుగా తీర్చిదిద్దుతాం. అంటే వాటి కడుపు నింపడం ద్వారా మనకు మనం సాయం చేసుకున్నట్టు కూడా సైన్స్ చెప్పే 'ఆ హారగొలుసు'కి సూచికే ఇది.

**రెండు విధాలా ఆరోగ్యం!** ఎన్నైనా చెప్పండి... ఇది పాతకాలం ఆచారం. మావి జీవితాలు, కాలు బయట పెడితే వాహనంలోకే అలాంటి ఫాస్ట్ జీవితాలకు ముగ్గులు, రంగులద్దడం కుదరదంటారా? మోడరన్ సైన్స్ని అబ్బురపరిచే శక్తి ముగ్గుది. కోపంలో ఉన్నవారిని ఓసారి ముగ్గు చూసి రమ్మనండి. ఆ గీతల్లోని మాయ మెదడుని శాంతపరుస్తుంది. అంటే నెగెటివ్ ఎనర్జీని ఆపగలదని, సరి, బేసి, మధ్యచుక్క అంటూ ఎన్నెన్ని రకాలుగా చుక్కలు పెడతాం ఒక చుక్కని మరోచుంచడి జాగ్రత్తగా కలుపుతాం. లెక్కలంటే కొరుకుడుపడని వారికి చక్కని మార్గం. తదేకంగా చేస్తాం కాబట్టి. ఏకాగ్రత కుదురుతుంది. మెదడుకీ వ్యాయామం వంగి లేదా కూర్చొని చేస్తూ వేస్తుంటాం కాబట్టి, శరీరానికి కసరత్తులు చేసిన ప్రయోజనం. ఆఫ్రికాలో ఒక జాతి... ఇంటిగోడలు, తమవాళ్లు ఎక్కువగా తిరిగే చోట్ల ముగ్గును తలపించేలా గీస్తారు. వాటిని చూశాక వారిపై దాడిచేసే క్రూరమృగాలు దారి మళ్లించుకుని వెళ్లిపోతాయట. మనదేశంలోనూ కొన్ని ఇంట్లో తలుపులు, గోడలపై ముగ్గులతో అలంకరించడం చూస్తుంటాం. వీటి పరమార్థం మనసుని తేలికపరచడమే బిహేవియర్, మెమరీ సంబంధిత చెరపీల్లోనూ ముగ్గును భాగం చేస్తున్నారంటే దీని ప్రాధాన్యమెంతో అర్థం చేసుకోండి. సైన్స్ నే అబ్బురపరిచే కళ ఇది. మన పూర్వీకులు మనకు అందించిన సంపద. అందుకే.... చిన్నదో పెద్దదో ముంగిట ఓ ముగ్గేద్దాం ఇంటికి అందం... మనసుకి స్థాయి! ◻


## రంగవల్లీ



17 చుక్కలు
3 వరుసలు
3 వచ్చే వరకు
సరి చుక్క



సి.రాజ్యలక్ష్మీ
ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్
పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com


# బ్రెడ్ రోల్స్



**కావలసిన పదార్థాలు:** బ్రెడ్ స్లయిసెస్: 8, ఆలుగడ్డలు: 2 (మధ్య రకానివి), ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, కొత్తిమీర తురుము: ఒక టేబుల్ స్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, ధనియాల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించ డానికి సరిపడా.

బ్రెడ్ రోల్స్ **తయారీ విధానం:** ముందుగా ఆలుగడ్డలను ఉడకబెట్టి పొట్టు తీసుకోవాలి. ఒక గిన్నెలో ఉడికించిన ఆలు గడ్డలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, ఉల్లి పాయ ముక్కలు, కారం, ఉప్పు, ధనియాల పొడి, కొత్తిమీర తురుము వేసి బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. బ్రెడ్ స్లయిసుల అంచులు తీసేసి నీటిలో ముంచి అరచేతిలో వేసుకుని నీరు పోయేలా ఒత్తి, మధ్యలో ఆలుగడ్డ మిశ్రమం ముద్దపెట్టి అంచులు మూసి బుల్లెట్లలా చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడ య్యాక చేసి పెట్టుకున్న రోల్స్ వేసి దోరగా వేయించుకుంటే బ్రెడ్ రోల్స్ రెడీ. టమాట సాస్, గ్రీన్ చట్నీ వీటికి చక్కని జోడీ. ◻

# అమ్మాయిలకు డబ్బు విలువ తెలిసేలా!



**ఈ రోజుల్లో మది తల్లిదండ్రులు పిల్లల ఆనందం కోసం విచ్చల విడిగా డబ్బు ఖర్చు చేయడం,** వారు అడిగినంత కొనివ్వడం. ఫలితంగా వారికి డబ్బు విలువ తెలియకుండా పోయే. అవకాశ ఉంటుంది. ఇది వారి భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదు. కాబట్టి, పిల్లలకు చిన్నప్పటి నుంచే డబ్బు తెలిసేలా ఉండాలని నిపుణులు దీనికోసం వాడు చేయగలిగే కొన్ని పనులను అప్పగించండి. సరిగా ఇస్తే బహుమతిగా కొంత నగదు ఇవ్వండి. ఒకవేళ పనిలో నాణ్యత లేకపోతే తక్కువ డబ్బు ఇవ్వండి. దీనివల్ల డబ్బులు సులభంగా రావనే విషయం వారికి అర్థమవుతుంది. ఫలితంగా వారు డబ్బుకు విలువివ్వడం మొదలు పెడతారు.ఆ వ్యత్యాసాన్ని తెలియజేయండి.. ఆశక్తి, అవసరానికి మధ్య ఎంతో వ్యత్యాసం ఉంటుంది. అది తెలిస్తే ఎవరైనా తమ ఖర్చులను అదుపులో పెట్టుకోవచ్చంటున్నారు నిపుణులు, తల్లిదండ్రులుగా మీ పిల్లలకు ఇదే విషయాన్ని చెప్పండి. ఇలా చేయడం వల్ల వారు చేసే ఖర్చును వారే అదుపులో పెట్టుకునే అవకాశం ఉంటుంది. దీనికోసం మీ అమ్మాయి ఏదైనా వస్తువు కొనమని అడిగితే అది తప్పనిసరిగా కావాలా? లేకపోయినా పర్లేదా? అని అడిగిన నిర్ణయం తీసుకోండి. ఇదే పద్ధతిని మీ అమ్మాయికి క్రమంగా అలవాటు చేయండి. ఈ విధంగా ఆలోచించడం వల్ల వారు భవిష్యత్తులో బలమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోగలుగుతారు.

**చిన్నప్పటి నుంచే...** కొంతమంది అమ్మాయిలు సంపాదించిన తర్వాత షాపింగ్ పేరుతో ఉద్యోగం విపరీతంగా డబ్బులు ఖర్చు చేస్తారు. ఇంకొంతమంది అమ్మాయిలు క్రెడిట్ కార్డులను ఇష్టం వచ్చినట్లు వాడేస్తుంటారు. ఇలాంటి అలవాట్లు అప్పుల ఊబిలోకి దించుతాయి. ఆర్థిక అస్థిరత్వానికి చారితీస్తాయి. కాబట్టి, పొదుపు చేయడం వల్ల కలిగే లాభాలను అమ్మాయిలకు చిన్నప్పటి నుంచే వివరించాలి. పిల్లలకు చిన్నప్పటి నుంచే పొదుపును అలవాటు చేసే కొన్ని రకాల యాప్‌లు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. అలాంటి వాటి గురించి కూడా వారికి తెలియచేయాలి. అలాగే కాస్త పెద్ద వయసు పిల్లల్ని చిన్న

# మెనోపాజ్‌లో శాకాహారం ?



మెనోపాలిలో ఆహారంలో మార్పు చేయాలంటే.... ఈ జాగ్రత్తలు తీసుకోవాలి


✦ మాసాహారంలో ప్రొటీన్ పుష్కలం. అది మానేసేపట్పుడు- శాకాహారంలో ప్రొటీన్ వనరులైన సోయామిల్క్ టోఫు.. వంటివి తప్పక చేర్చాలి. అయితే శరీర బరువును బట్టి ప్రొటీన్ అవసరమవు తుంది. మెనోపాజ్ లో ప్రతి కిలోకి దాదాపు ఒక గ్రా. ప్రొటీన్ తీసు కోవాల న్నది మర్చి పోకూ డదు.

✦ ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు ఉండే గింజల్నీ, నట్స్‌నీ ఆహారంలో చేర్చాలి. అవిసెలు, చియా, బాదం, వాల్‌నట్స్.. వంటి వాటివల్ల గుండె పనితీరు బాగుంటుంది. ఇవీ మోతాదులో అంటే 35గ్రా. మించకూడదు. ✦ ఐరన్, కాల్షియంకోసం పాలకూర, బచ్చలి, ఫోర్టిఫైడ్ సెరియల్స్, పప్పుధాన్యాలు తినాలి. విటమినన-సి ఎక్కువగా ఉన్న పండ్లు తింటే పోషకాల శోషణ మెరుగవుతుంది.

✦. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రాకలీలు ఈస్ట్రోజన్ స్థాయుల్ని పడిపోకుండా చేస్తాయి. ఓట్స్, ముడిధాన్యాలు, చిరు ధాన్యాలు, ఆకుకూరల్లోని విటమిన్-బి6, మెగ్నీషియం కూడా ఈ హార్మోన్ శాతాన్ని తగ్గనివ్వవు. ✦ విటమిన్-బి12 శాకాహారంలో దొరదు. అలాగే కాల్షియం, విటమిన్-డి.. వంటివి కూడా ఆహారం ద్వారా పూర్తిస్థాయిలో అందక పోవచ్చు. కాబట్టి ఇవన్నీ ఫోర్టిఫైడ్ ఫుడ్స్ లేదా సప్లిమెంట్స్ రూపంలో తీసుకో వచ్చు. లేదా కాల్షియం కోసం తక్కువ కొవ్వు ఉన్న డెయిరీ ఉత్పత్తుల్ని తీసుకున్నా మంచిదే. ఆరోగ్యకర మైన ఆహారంతో పాటు వ్యాయమం తప్పని సరి. అప్పుడే కొవ్వు కణాలు ఈస్ట్రోన్ అనే ప్రత్యేక హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తాయి. కాబట్టి ఈ జాగ్రత్తలు తీసే కుంటే మెనోపాజ్ సమస్యల్ని అధిగమించ వచ్చు. ◻

# నవ యవ్వనంగా ..

**వయసు పైబడు తున్న కొద్దీ ముఖంపై ముడతలు ఏర్పడటం సహజం.** దీనిని తరచుగా తరచుగా బ్యూటీపార్లర్కి వెళతారు. యాంటీ ఏజింగ్ క్రీములు రాయడం, ట్రీట్మెంట్ తీసుకుంటారు. అయితే వీటితో పాటు ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా మరింత యవ్వనంగా కనిపించవచ్చు. మరి ' మెరిసి పోవడానికి ఆహారంలో తప్పనిసరిగా భాగం చేసు కోవాల్సిన కొన్ని పదార్థాల గురించి తెలుసుకుందామా..



**ఉసిరి..** ఉసిరిలో విటమిన్ 'సి' అధికంగా లభిస్తుంది. అలాగే చర్మపోషణకు అవసరమైన ఖనిజ పదార్థాలు కూడా ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఇందులోని పోషకాలు రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తాయి. దీనివల్ల చర్మానికి సరైన పోషణ అందుతుంది. ఫలితంగా చర్మం ముడతలు పడటం తగ్గి యవ్వనంగా కనిపిస్తుంది. ఉసిరిని తినడం వల్ల జుట్టు రాలే సమస్య కూడా తగ్గు ముఖం పడు తుంది.

**సాల్మన్ చేపలు...** సాల్మన్ చేపలో ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఈ ఫ్యాటీ ఆమ్లాలు చర్మంపై పొరలా ఏర్పడి అవి పొడవకుండా చేస్తాయి. అందుకే వారానికోసారి ఈ చేపను ఆహారంగా తీసుకోవాలి. ఫలితంగా చర్మం ఆరోగ్యంగా తయారవు తుంది.



**డ్రైఫ్రూట్స్:** జీడిపప్పు, పిస్తాలాంటులను తినడం ద్వారా ఆన్‌తరేనిక్ కప్పులు నీటమిల్ మిల్స్ ఆంటిమెట్లు ఆధునిక పుష్కలంగా అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంగానే కాదు. అందుగానూ తయారవ్వవచ్చు అయితే వీటిని మరి ఎక్కువగా తినడం వల్ల చాపయ్యే కేరోటెంది. అందువల్ల మోశాను మించకనంతా జాగ్రత పడాలి



**వెల్లుల్లి:** వెల్లుల్లిలో ఉండే మందుల గుజులు రక్తాన్ని శుద్ధి చేసి చెడు కొలాలిని బయటకు పంపుతాయి. ఫలితంగా ముఖం మీద వచ్చే ముడతలు తగ్గుముఖం పడతాయి. కొందరిలో బరువు తగ్గడం చర్మం సాగినట్లుగా అవుతుంది. తిరిగి దాన్ని బిగుతుగా మార్చ డంలో వెల్లుల్లిపాత్ర కీలక పాత్ర పోషిస్తుంది. జాతి పండ్లలో నీటి శాతం ఎక్కువ ఉంటుంది అలాగే విటమిన్‌ఖి కూడా పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మ ఆరోగ్యానికి ఏంటో తోడ్పడుతుంది. కాబట్టి వీటిని రోజూ తింటూ ఉండాలి. రోజూ సరైన మోతాదులో నీళ్ల తాగడం వల్ల చర్మానికి కావాల్సిన తేమ అందుతుంది. ◻

# వణుకుడు వ్యాధికి ముద్ర

**వణుకుడు వ్యాధి...** దీన్నే పార్కిన్సన్స్ వ్యాధిగానూ పిలుస్తారు. దీన్ని వాయు ముద్రతో తగ్గించుకోవచ్చు. సుఖాసనం లేదా పద్మాసనంలో కూర్చొని వెన్నెముకను నిటారుగా ఉంచాలి. ఆపై చేతుల్ని మోకాళ్లపైన ఉంచి మెల్లగా అరచేతుల్ని పైకి పెట్టి ఉంచండి. ఇప్పుడు చిత్రంలో చూపినట్లుగా చూపుడు వేలిని మడవండి. ఆపై బొటనవేలి సాయంతో చూపుడు వేలిని అదిమి పెట్టండి. ఆపై మిగిలిన మూడు వేళ్లను నిటారుగా ఉంచాలి. ఈ స్థితిలో కళ్ళు గ్రూసుకుని ఊపిరి తీసుకుని ప్రశాంతంగా శ్వాసమీద దృష్టి పెట్టండి. ఇలా 1015 నిమిషాలపాటు సాధన చేయాలి. ఈ ముద్ర కీళ్ల నొప్పుల్నీ, గ్యాస్ట్రిక్ సమస్యల్నీ, పార్కిన్సన్స్ వ్యాధి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నరాలను ఉత్తేజితం చేస్తుంది. చర్మం, గోళ్లు, జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వాత దోషాలను నివారిస్తుంది. ఇది నాడీ వ్యవస్థకూ మంచిది. మెరుగైన ఫలితాల కోసం ఈ ముద్ర వేస్తూనే... యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. పండ్లూ, కూరగాయల్లో ఇవి ఎక్కువ, కాబట్టి వీటిని రోజూ తీసుకోండి నీరు ఎక్కువగా తాగాలి. శరీరానికి ప్రొటీన్లు అందేలా చూసుకోండి. గుడ్లు, డ్రైఫ్రూట్స్, బీన్స్ ఆహారంలో భాగమవ్వాలి. నిద్రలేమి, జలుబు, జ్వరం, గుండె సమస్యలున్న వారు డాక్టర్ సలహా మేరకే ఈ ముద్రను వేయండి. ◻





# గోడపై పెన్సిల్ గీతలా?

**పిల్లలు ఇంటిని తేలికగా గుర్తించొచ్చు. అదెలాగంటే... గది గోడల నిండా ఉంటే రంగురంగుల పెన్సిళ్ల గీతలే, ఆ ఇంట్లో చిన్నారులు చెబుతుంటారు. వాళ్లలోని సృజనాత్మకతకు ప్రతీకలుగా కనిపించే ఆ గీతాలు చూడముచ్చటగానూ ఉంటాయి. అయితే ఇల్లంతటినీ శుభ్రపరిచేటప్పుడు ఆ గోడలు కూడా మెరిస్తే బాగుండును అనిపిస్తుంది కదూ..**

✦. రెండు చెంచాల బేకింగ్‌సోడాకు తగినంత నీటిని కలిపి పేస్టులా కలపాలి. దీన్ని రంగు పెన్సిళ గీతలున్న చోట రుద్ది, ఆపై కాటన్ వస్త్రంతో తుడిస్తే చాలు.

✦. రెండు చెంచాల బేకింగ్‌సోడాకు తగినంత నీటిని కలిపి పేస్టులా కలపాలి. దీన్ని రంగు పెన్సిల్ గీతలున్న చోట రుద్ది, ఆపై కాటన్ వస్త్రంతో తుడిస్తే చాలు.

✦ తెల్లని రంగు టూత్పేస్టును పెన్సిల్ గీతలున్నచోట రాయాలి.తర్వాత బ్రష్‌తో శుభ్రపరిస్తే చాలు

✦ గ్లాస్ క్లీనర్, శానిటైజర్ లేదా వెనిగర్లో ముంచిన కాటన్ ప్యాడ్ను గీతాలపై రుద్దినా చాలు. ఆ ప్రాంతమంతా శుభ్రపడుతుంది. ✦. మయోనైజ్‌ను ఉపయోగించి కూడా పెన్సిల్ గీతాలను దూరం చేయొచ్చు. చిన్న చెంచాతో మయోనీజ్ను తీసుకుని గీతలున్నచోట రాసి గుండ్రంగా రుద్దాలి. ఆ తర్వాత డిష్వాషింగ్ సోప్పు కరిగించిన నీటిలో ముంచిన వస్త్రంతో తుడిస్తే గీతలు మటుమాయం అవుతాయి.

✦ కీరదోస ముక్కతో పెన్సిల్ గీతలున్న చోట రుద్ది, ఆ తర్వాత పొడి వస్త్రంతో తుడిస్తే చాలు. గోడ శుభ్రపడుతుంది. అలాగే క్రేయాన్స్ మరకలున్నచోట రబ్బరుతో మృదువుగా రుద్దినా ఫలితం ఉంటుంది. ◻




### మహిళల తొలి టి20లో.. విండీస్‌పై

# భారత్ గ్రాండ్ విక్టరీ

## 49 పరుగుల తేడాతో శుభారంభం





**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న మహిళల టీ20 సిరీస్‌లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ముంబయి వేదికగా జరిగిన తొలి టీ20లో టీమ్‌ఇండియా 49 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. భారత్ నిర్దేశించిన 196 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో విండీస్ ఓవర్లన్నీ ఆడి 7వికెట్లు నష్టానికి 146 పరుగుల స్కోర్‌కే పరిమితమైంది. డియాండ్రా డాటిన్ 28 బంతుల్లో 52 పరుగులు,4 ఫోర్లు, 3 సిక్సలతో దూకుడుగా ఆడింది. క్వీనా జోసెఫ్ 33 బంతు ల్లో 49 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో కూడా రాణించినా, మిగతా ప్లేయర్ల నుంచి సహకారం లభించలేదు. టీమ్‌ఇండియా బౌలర్లలో టిటాస్ సాధు 3 వికెట్లు, దీప్తి శర్మ 2 వికెట్లు, రాధా యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. సూపర్ హాఫ్ సెంచరీ 73 పరుగులు తో అదరగొట్టిన జెమీమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన 33 బంతుల్లో 54 పరుగులు, 7 ఫోర్లు, 2 సిక్సులతో అర్థ సెంచరీ చేసి సూపర్ ఫామ్‌ని కొనసాగిస్తూ హాఫ్ సెంచరీ సాధించింది. వన్‌డౌన్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 35 బంతుల్లో73 పరుగులు, 9ఫోర్లు, 2సిక్స్‌లుచేసి అర్థసెంచరీతో రప్పాడించింది. ఉమా ఛెత్రి 24, రిచా ఘోష్ 20, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 13 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో కరిష్మా 2, డియాండ్రా డాటిన్ ఒక వికెట్ పడగొట్టారు. తాజా విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇరుజట్ల మధ్య 17న రెండో టీ20 జరగనుంది. ఈ మ్యాచ్‌కు కూడా నవీ ముంబయి డీవై పాటిల్ స్టేడియం వేదిక కానుంది.

## ప్రొ కబడ్డీ లీగ్‌లో.. తమిళ్ తలైవాస్ ప్లే ఆఫ్స్ నుండి ఔట్

### జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో పరాజయం

**ఢిల్లీ:** ప్రొకబడ్డీలీగ్ (పీకేఎల్)-2024 సీజను 11లో తమిళ్ తలైవాస్ జట్టు ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలగింది. ఈ సీజన్లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న తలైవాస్, పూణేలో జరిగిన మరో మ్యాచ్లో 27-34 పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో ఓటమిపాలైంది. తమిళ్ తలైవాస్ తరఫున హిమాన్షు, నితీశ్ కుమార్ చెరో 7 పాయింట్లతో రాణించగా, పింక్ పాంథర్స్ తరఫున అర్జున్ దేశ్వాల్, నీరజ్ నర్వాల్ చెరో



6 పాయింట్లు సాధించారు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో పింక్ పాంథర్స్ 13 రెయిడ్ పాయింట్లు సాధించగా, తలైవాస్ 7 రెయిడ్ పాయింట్లకే పరిమితమై పరాజయాన్ని మూటగట్టుకుంది. తాజా సీజన్లో 19 మ్యాచ్‌లు ఆడిన తలైవాస్ 6 విజయాలు, 12 పరాజయాలు, ఒక టైతో 40 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. కాగా ప్రొ కబడ్డీ లీగ్ ముగింపు దశకు చేరుకుంటుండగా, మిగిలిన అన్నీ మ్యాచ్‌ల్లో గెలిచినా తలైవాస్ ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం లేదు.

ఇక జైపూర్ పింక్ పాంథర్స్ 19 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 10 విజయాలు, 7 పరాజయాలు, 2 టైలతో 59 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక ఆరో స్థానంలో కొనసాగుతోంది. కాగా మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 30-27 పాయింట్ల తేడాతో యూ ముంబాపై విజయం సాధించింది. ఈ సీజన్లో 19 మ్యాచ్‌లు ఆడినయూపీ యోధాస్ 10విజయాలు, 6పరాజయాలు, 3 టైలతో 64 పాయింట్లు ఖాతాలో వేసుకుని పట్టికలో 3వ స్థానానికి ఎగబాకింది.






# కష్టాల్లో టీమిండియా

### చెత్త షాట్లతో వికెట్లు ఔట్.. సత్తా చూపిన ఆస్ట్రేలియా

### తొలి ఇన్నింగ్స్ 445 పరుగులకు ఆలౌట్

**ఢిల్లీ:** బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. పలు మార్లు వర్షం అంతరాయం కలిగించడంతో మూడో రోజు సోమవారం కేవలం 33 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఇందులో మెజార్టీ ఓవర్లు ఆస్ట్రేలియానే ఎదుర్కొంది. టీమిండియా కేవలం 17 ఓవర్లు మాత్రమే ఆడింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ 4 వికెట్లు నష్టానికి 51 పరుగులుగా ఉంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు టీమిండియా ఇంకా 394 పరుగులు వెనుకపడి ఉంది. రోహిత్ శర్మ (0), కేఎల్ రాహుల్ 33 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. భారత ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 4 పరుగులు, శుభ్మన్ గిల్ ఒక పరుగు, విరాట్ కోహ్లి 3 పరుగులు, రిషబ్ పంత్ 9 పరుగలుతో పేలవ ప్రదర్శన చేసి దారుణంగా విఫలమయ్యారు. భారత బ్యాటర్లం తా చెత్త షాట్లు ఆడి వికెట్లు పారేసుకున్నారు. స్టార్క్ (2/25), హాజిల్వుడ్ (1/17), కమిన్స్ (1/7) అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఇక గబ్బా టెస్టులో భారత్‌తో జరుగుతున్న తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టు భారీ స్కోర్ చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసి పెవిలియన్ చేరాడు. భారత బౌలర్లలో బుమ్రా 6 వికెట్లు, సిరాజ్ 2, ఆకాష్ దీప్, నితీష్ కుమార్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు, ఆస్ట్రేలియా జట్టు నిన్నటి స్కోరు 405/7తో మూడో రోజును మొదలుపెట్టింది. 423 పరుగుల స్కోరు వద్ద మిచెల్ స్టార్క్ రూపంలో జట్టుకు ఎనిమిదో దెబ్బ తగిలింది. స్టార్క్ 30 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ సాయంతో 18 పరుగులు చేశాడు. అద్భుతమైన బంతితో జస్ప్రీత్ బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత నాథన్ లియోన్, అలెక్స్ కారీ మధ్య మరో కీలక భాగస్వామ్యం ఏర్పడింది. ఈ సమయంలో నాథన్ లియాన్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేశాడు. అయితే అలెక్స్ కారీ చాలా దూకుడుగా కనిపించాడు. అలెక్స్ కారీ 88 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 70 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని బలమైన ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా జట్టు 450 పరుగులకు చేరువైంది. శుభ్‌మన్ గిల్‌కి క్యాచ్‌ని అందుకోవడం ద్వారా ఆకాశ్ దీప్ తన తొలి వికెట్‌ను తీసుకున్నాడు. 445 పరుగుల స్కోరు వద్ద నాథన్ లియాన్, అలెక్స్ కారీల వికెట్లు కూలడంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ముగిసింది.

### మహిళల టి20లో.. భారత్ చేతిలో

# పాక్ ఓటమి

### తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తు

**ఢిల్లీ:** మహిళల టీ20లో భారత్ చేతిలో పాకిస్థాన్ పరాభం చవిచూసింది. జూనియర్ ఆసియా కప్ అండర్-19 మహిళల టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. గ్రూప్ ఎలో భాగంగా కౌలాలాంపూర్ వేదికగా భారత జట్టు పాకిస్థాన్‌తో తలపడింది. అద్భుత ఆట తీరుతో చిరకాల ప్రత్యర్థిని ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. కోమల్ ఖాన్ 4 ఫోర్లతో 24 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలువగా, యువ భారత్ బౌలర్లలో సోనమ్ యాదవ్ తన కోటా 4 ఓవర్లలో 6 పరుగులే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం భారత జట్టు 7.5 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 68 పరుగులు చేసింది.

తెలంగాణ అమ్మాయి గొంగడిత్రిష ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ కాగా, వికెట్ కీపర్ కమలిని మెరుపు ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లపై విరుచుకుపడింది. 29 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 44 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. మరో ఎండ్ నుంచి సనికా చాల్కే 3 ఫోర్లుతో 19 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి కమిలినికి సహకారం అందించింది. వీరిద్దరు ఆఖరి వరకు అజేయంగా ఉండి జట్టును విజయ తీరాలకు చేర్చారు. కమలిని భారీ షాట్లతో విరుచుకుపడటంతో మరో 73 బంతులు మిగిలుండగానే గెలిచింది.ఇక పాక్‌పై భారత్ ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కమలినికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక తదుపరి మ్యాచ్‌లో భారత జట్టు ఈ పుల 17న నేపాల్‌తో తలపడనుంది.






## వాణిజ్యం

# పసిడి ధరలు మరింత పైపైకి..

**ముంబై, డిసెంబరు 16:** భారతదేశంలో పసిడి ప్రియులు ఎప్పుడెప్పుడు ధరలు తగ్గుతాయా అని ఎదురుచూస్తున్నారు. 2024 లో నవంబర్ వరకు దాదాపు 28శాతం రాబడిని పసిడి పెట్టుబడులు అందించాయి. గడచిన దశాబ్దకాలంలో ఇదే గోల్డ్ ఇచ్చిన అత్యుత్తమ రాబడిగా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తన తాజా నివేదికలో వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రాజకీయ పరిణామాలు, యుద్ధ వాతావరణం, ద్రవ్యోల్బణం వంటి కారకాలు పసిడి ధరలు ఎన్నడూ చూడని శిఖరాల వరకు తీసుకెళ్లాయి. అలాగే 2024 లో అనేక దేశాలకు చెందిన సెంట్రల్ బ్యాంకులు అధిక స్థాయిలో గోల్డ్ కొనుగోళ్లు నిర్వహించటం కూడా రిటైల్ గోల్డ్‌ధరలు పెరగటానికి దారితీసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గ్లోబల్ అనిశ్చితులు బంగారంపై ప్రజలు పెట్టుబడి పెట్టేలా ప్రేరేపించాయి. అయితే అమెరికా



అధ్యక్షుడిగా ట్రంప్ గెలుపు తర్వాత గోల్డ్ ధరలు అనూహ్యంగా యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అందరి చూపు 2025లో బంగారం ధరలు ఎలా ఉండబోతున్నాయనే అంచనాలపై దృష్టి సారించేలా చేస్తున్నాయి. ఈ క్రమంలో రానున్న యేడాదిలో పసిడి ధరలు మోస్తరు వృద్ధిని చూస్తాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తన తాజా అంచనాలను ప్రకటించింది. గ్లోబల్ డీజీపీ, ద్రవ్యోల్బణంతో పాటు బాండ్ ఈల్డ్స్ వంటి పరిణామాలు బంగారం ధరలలో స్వల్ప వృద్ధిని సూచిస్తున్నాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. గడచిన 45 ఏళ్ల పసిడి, వెండి ధరల చరిత్రను పరిశీలిస్తే.. 2024లో ఈ రెండు లోహాలు అత్యధిక వృద్ధిని సాధించాయి. ఇది పెట్టుబడిదారులకు సానుకూలమైన అంశంగా ఉన్నప్పటికీ, రిటైల్ కొనుగోలుదారులకు పెద్ద షాకింగ్ నిర్ణయంగా చెప్పుకోవచ్చు. 1979లో అత్యంత వేగంగా 133 శాతం వృద్ధి నమోదైంది. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లు, బాండ్ ఈల్డ్స్ లేదా ఇతర ఆర్థిక సాధనాల కంటే అత్యుత్తమ రాబడిని అందించింది. ఈ కాలంలో వెండి 36శాతానికి పైగా లాభాన్ని ఇచ్చింది. అమెరికాతో సహా ఇతర పెద్ద కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడం కొనసాగిస్తే, బంగారం వైపు పెట్టుబడిదారుల మొగ్గు మరింత వేగంగా పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ సెంట్రల్ బ్యాంక్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీగా బంగారం కొనుగోళ్లను నిర్వహించిన సంగతి తెలిసిందే. గడచిన దశాబ్ధకాలంగా గోల్డ్‌రేట్లు రెండింతలకు పైగా పెరిగాయి.

## 'ఇవి'ల ఛార్జింగ్‌కు రూ.16వేల కోట్లు: ఫిక్కీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత్ తన ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) ఛార్జింగ్ అవసరాలను తీర్చడానికి ఇప్పుడిప్పుడే సిద్ధమవుతోందని, 2030 నాటికి 30 విద్యుదీకరణ సాధించడానికి రూ.16,000 కోట్ల మూలధన ధ్యేయం అవసరమని సోమవారం తన నివేదికలో అందించింది. అధిక ఇవి డిమాండ్ ఉన్న టాప్ 10 నగరాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా కీలకమని ఫిక్కీ గుర్తించింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా ఇవిల వృద్ధికి తోడ్పడుతున్నాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు మూడు చక్రాల వాహనాలు, బస్సులకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించే పీఎం బిడ్రైవ్ పథకంతో సహా ఇవి వృద్ధిని పెంచడానికి భారత్ అనేక ప్రోత్సాహకాలను ప్రవేశపెట్టింది. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రజలకు డిస్కౌంట్లు, ఆర్థిక సహాయం వంటి ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఫేమ్ 2 పథకం 202324లో ముగిసిన తర్వాత, పీఎం ఈడ్రైవ్ 202528 వరకు కొనసాగుతుంది. శిక్షణ సామర్థ్యం ఆధారంగా ప్రోత్సాహకాలు లభిస్తాయి. అదనంగా, ఇవిలు, సంప్రదాయ వాహ నాలకు 28 50తో పోలిస్తే తక్కువ రేటు నుంచి ప్రయోజనం పొందొచ్చు. స్థానిక ఉత్పత్తిని ప్రొత్సహించడానికి, దిగుమతి చేసుకున్న ఇవి భాగాలు, వాహనాలపై ప్రభుత్వం అధిక పన్నులు చెల్లిస్తోంది.






## పిఎస్బీల లాభం రూ.1.40 లక్షల కోట్లు

**ముంబై, డిసెంబరు 16:** దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బి) 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు అత్యధికంగా రూ. 1.41 లక్షల కోట్ల నికర లాభాలను నమోదు చేశాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో విడుదల చేసింది. సమీక్షించిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్పీఏ) నిష్పత్తి గురించి పడిపోయిందని మంత్రిత్వ శాఖ. 2024, సెప్టెంబర్ నాటికి నిరర్థక ఆస్తులు 3.12 శాతం క్షీణించాయి. పీఎస్‌బిల పనితీరు కారణంగా గడిచిన మూడేళ్లలో రూ.61,964 కోట్ల డివిడెండ్‌ను చెల్లించి, షేర్ హోల్డింగ్ రిటర్న్‌కు అవకాశం దోహదపడింది. ప్రాథమిక కార్యకలాపాల సామర్థ్యం, మెరుగైన ఆస్తుల నాణ్యత, బలమైన మూలధన నిల్వల దారానే బ్యాంకుల లాభాలు పెరిగాయి. ఇది మొత్తం దేశ ఆర్థిక వృద్ధికి మద్దతిస్తుందని, దేశ ఆర్థిక వృద్ధి పెరగడంలో కీలక పాత్ర పోషించిందని మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది. బ్యాంకులు అందించిన మెరుగైన డివిడెండ్ ద్వారా కేంద్రం అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన వంటి కీలక పథకాలను తీసుకొచ్చింది. వీటి ప్రయోజనాలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు చేరేలాచేశాయి. సంస్కరణలు, సంక్షేమ చర్యలు, బలమైన విధానాలతో భారత ప్రభుత్వం ఈ రంగానికి చురుగ్గా మద్దతునిస్తోందని మంత్రిత్వ శాఖ.

## క్షీణించిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 16:** దేశీయమార్కెట్లు సోమవారం నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలకు తోడు దేశీయంగా వెలువడుతున్న ద్రవ్యోల్బణంపై దృష్టిసారించిన మదుపర్లు అప్రమత్తత పాటించారు. మరోవైపు, లోహ రంగ షేర్లలో అమ్మకాలు సూచీల ఒత్తిడిలో పడేశాయి. దీంతో ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 380 పాయింట్లకు పైగా కుంగింది. నిఫ్టీ 100 పాయింట్ల నష్టంతో 24,700 మార్క్ దిగువకు పడిపోయింది. క్రితం సెషన్ ముగింపు (82,133)తో ఈ రోజు ఉదయం 82,000 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా అదే ఒరవడి కొనసాగించింది. ఏ దశలోనూ కోలుకోని సూచీ చివరకు 384.55 పాయింట్లు దిగజారి 81.748.57 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 100.05 పాయింట్లు కుంగి 24,868.25 వద్ద స్థిరపడింది. డాలర్ రూపాయి మారకం విలువ 8 పైసలు క్షీణించి 84.88 వద్ద జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. రంగాలవారీగా ఐటీ, లోహ, చమురు, గ్యాస్‌రంగ సూచీలు 0.51.0శాతం మేర కుంగాయి. అటు రియల్టీ సూచి 3శాతం పెరిగింది.



నిఫ్టీలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌ఎఫ్‌సి లైఫ్ షేర్లు లాభపడగా, టైటాన్ కంపెనీ, టీసీఎస్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, భారత్ పెట్రోలియం షేర్లు నష్టపోయాయి.

## ధనలక్ష్మీ క్రాప్ సైన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 16:** ధనలక్ష్మీ క్రాప్ సైన్స్ కంపెనీ ఐపీవో ఎస్‌ఎమ్‌ఈ కేటగిరీలో లిస్ట్ అయిన స్టాక్ సోమవారం 90 శాతం ప్రీమియం ధర రూ.104.50 వద్ద గ్రాండ్ ఎంట్రీని నమోదు చేసింది. దీంతో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో విజయవంతంగా జాబితా అయ్యాయి. తాజా ఐపీవో నుంచి కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.23.80 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం 43.28 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. కంపెనీ తన ఐపీవోను సాధారణ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 11 వరకు అందుబాటులో ఉంచింది. కంపెనీ ఈ క్రమంలో తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.5255గా నిర్ణయించింది. ఇదే క్రమంలో లాట్ పరిమాణాన్ని 2,000 షేర్లుగా ప్రకటించటంతో రిటైల్ ఇన్వెస్టర్లు ఐపీవోలో దరఖాస్తు చేయటం కోసం కనీసం రూ.1,10,000 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.6.37 కోట్లు విజయవంతంగా సమీకరించింది. కమలేష్‌కుమార్ జయంతిలాల్ పటేల్, అల్పేష్‌భాయ్ జయంతిభాయ్ పటేల్, మీట్ కమలేష్‌కుమార్ పటేల్ కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. తాజా ఐపీవోకి ముందు కంపెనీలో వీరికి ఉన్న వాటా 76.70 నుంచి ప్రస్తుతం 56.37 శాతానికి తగ్గింది.

ఐపీవో బిడ్డింగ్ సమయంలో కంపెనీ దాదాపు రూ.164.08 కోట్ల విలువైన షేర్ల కోసం ఇన్వెస్టర్ల నుంచి దరఖాస్తులు అందుకుంది. అలాగే 555.83 రెట్లు దరఖాస్తులను అందుకుంది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 441.18 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 1241.27 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బయ్యర్స్ పోర్షన్ 197.65 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయ బడింది. తాజా ఐపీవో నుంచి సమీకరించిన మొత్తాన్ని కంపెనీ ప్రధానంగా వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, ఇష్యూకి అయిన ఖర్చులు, ఇతర సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ వ్యాపారం.. 2005లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా టెక్నాలజీ ఆధారిత విత్తన తయారీ సంస్థగా కొనసాగుతోంది. వివిధ క్షేత్ర పంటలు, కూరగాయల కోసం విత్తనాల అభివృద్ధి, ఉత్పత్తి, ప్రాసెసింగ్ చేసి విక్రయించటంలో ప్రసిద్ధి చెందింది. కంపెనీ సాంప్రదాయ బ్రీడింగ్ పద్ధతులను బయోటెక్నాలజికల్ టూల్స్‌తో అనుసంధానిస్తుంది.




## క్యూఐపి పెట్టుబడులు రూ.1.21 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రస్తుత ఏడాది దేశీయ కంపెనీలు క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్స్ (క్యూఐపీ)ద్వారా రికార్డు స్థాయిలో సేకరించారు. ప్రైమ్బేస్ ప్రకారం, స్టాక్ మార్కెట్ డేటా అత్యంత సానుకూలంగా ఉండటం, అధిక వాల్యూయేషన్ కారణంగా 2024 సంవత్సరానికి కంపెనీలు రూ.1,21,321 కోట్ల వరకు సమీకరించాయి. గత కేలండర్ సంవత్సరంలో సమీకరించిన రూ.52,350 కోట్లతో ఇది రెండు రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈక్విటీ




మార్కెట్ల పరిస్థితులు స్థిరంగా ర్యాలీ చేస్తే క్యూఐపీ ద్వారా కంపెనీలు మూలధన నిధులను సేకరించేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్న విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రకారం, ఈ సంవత్సరం నవంబర్ వరకు 82 కంపెనీలు క్యూఐపీ ఇష్యూలతో కేపిటల్ మార్కెట్ల నుంచి నిధులు సమీకరించాయి. ఇదే కాలంలో కేవలం 35కంపెనీలు మాత్రమే. 38,20 కోట్లు సమీకరించాయి. క్యూఐపీ ద్వారా నిధుల సేకరణ అనేది మ్యూచువల్ ఫండ్, బీమా వంటి క్వాలిఫైడ్ కంపెనీల నుంచి పెట్టుబడి సేకరణ. ఈ పద్ధతి మార్కెట్ నియంత్రణ సంస్థల నుంచి ఎలాంటి ముందస్తు ఫైలింగ్ సమర్పించకుండా సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి తక్కువ సమయంలో నిధుల సమీకరణకు వీలు కల్పిస్తుంది. ఈ యేడాది క్యూఐపీల నుంచి అత్యధికంగా రూ.8,500 కోట్ల నిధుల వరకు సమీకరించిన కంపెనీల్లో వేదాంత గ్రూప్, జొమాటో ఉన్నాయి. వాటి తర్వాత అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (రూ.8,373 కోట్లు), వరుణ్ బెవరేజెస్ (రూ.7,500 కోట్లు) సమీకరించాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.